సంపుటి 6, సంచిక 12

# న్యూ ఇండియా సమాచార్

డిసెంబరు 16 - 31, 2025
ఉచిత పంపిణీ కోసం

## Ram se Rashtra

### భారత వృద్ధికి ఎలుగెత్తి పిలుపు

శ్రీ రాముని జన్మభూమిలో నూతనంగా నిర్మించిన దివ్యమైన, భారీ ఆలయ శిఖరంపై ధర్మధ్వజారోహణం భారతీయతకు ఒక శుభ సూచిక. భారతదేశ ఐక్యత, అభివృద్ధి, వారసత్వ వైభవాన్ని చాటి చెప్పే ఒక సందేశం.




ఇ-కాపీ కోసం



మన్ కీ బాత్

# సంఘటిత చర్యలను ప్రజల ముందు ఆవిష్కరించే శక్తిమంతమైన మాధ్యమం

*"మన్ కీ బాత్" కార్యక్రమం దేశ విదేశాల్లో నివశిస్తున్న భారతీయ సంతతి ప్రజలతో ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ నేరుగా అనుసంధానం కావడానికి ఉపయోగపడుతున్న చక్కని వేదిక. ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై తన ఆలోచనలు పంచుకోవడంతో పాటు సమాజంలో సానుకూల మార్పు తెచ్చిన వారికి సంబంధించిన కథనాలు ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఉంటారు. అలాగే అభివృద్ధి, సామాజిక కార్యకలాపాల్లో ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఉంటారు. ప్రజలు సాధించిన విజయాలు, సంఘటిత చర్యలను వెలుగులోకి తెచ్చే అద్భుతమైన వేదిక "మన్ కీ బాత్". నవంబర్ 30వ తేదీన ప్రసారమైన "మన్ కీ బాత్" కార్యక్రమంలోని సంకలనపరిచిన ముఖ్యాంశాలు...*

- **స్ఫూర్తిదాయకమైన క్షణాలు:** "రాజ్యాంగ దినోత్సవం" సందర్భంగా నవంబర్ 26వ తేదీన పార్లమెంట్ సెంట్రల్ హాలులో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాం. వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని  జాతీయ స్థాయిలో భారీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. అయోధ్యలోని రామమందిరంలో పవిత్ర ధర్మధ్వజారోహణం మరో చారిత్రక ఘట్టం. కురుక్షేత్రలోని జ్యోతిసర్‌లో పాంచజన్య మెమోరియల్ ప్రారంభించాం. ఆ రకంగా నవంబర్ నెల విశ్వాసం, సంస్కృతి, రాజ్యాంగం, జాతి ఆత్మగౌరవాల కీలక సంగమంగా నిలిచింది.
- **భారతదేశ సరికొత్త ఆలోచనలు:** హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతి పెద్దదైన లీప్ ఇంజన్ ఎంఆర్ఓ కేంద్రం ప్రారంభం విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ రంగంలో అతి పెద్ద అడుగు. భారత నౌకాదళంలో "మహీ" ప్రవేశించింది. భారతదేశ సరికొత్త ఆలోచనా ధోరణి, ఇన్నోవేషన్, యువశక్తికి ఇది ప్రతిబింబం.
- **చారిత్రక రికార్డులు:** వ్యవసాయ రంగంలో దేశం అద్భుత విజయాలు సాధించింది. 35.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో భారతదేశం ఒక చారిత్రక రికార్డు నమోదు చేసింది. గత పదేళ్ల కాలంలో భారతదేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి 10 కోట్ల టన్నుల మేరకు పెరిగింది.
- **విశ్వాసానికి విజయం:** చంద్రయాన్-2 వైఫల్యం మన శాస్త్రవేత్తల కృషికి చరమగీతం కాలేదు. అదేరోజున వారు చంద్రయాన్-3 విజయానికి యత్నాలు ప్రారంభించారు. చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రమండలంపై అడుగు పెట్టడం ఆ సంకల్ప ఫలితమే. అది కేవలం ఒక కార్యక్రమం విజయం కాదు...వైఫల్యం అనంతరం విశ్వాసానికి లభించిన విజయం.
- **కొత్త రికార్డులు:** నేడు భారతదేశం తేనె ఉత్పత్తిలో కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. 11 సంవత్సరాల దేశంలో తేనె ఉత్పత్తి 76,000 మెట్రిక్ టన్నులుండేది. ఇప్పుడది 1.5 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. గత కొద్ది సంవత్సరాల కాలంలో తేనె ఎగుమతులు మూడు రెట్లు పెరిగాయి.
- **నవనగర్ జామ్ సాహెబ్:** గుజరాత్‌కు చెందిన జామ్ సాహెబ్ విగ్రహం దక్షిణ ఇజ్రాయెల్‌లోని మోషమ్ నెవాటిమ్‌లో ఇటీవల ఆవిష్కరించారు. ఇది మనకి అత్యంత ప్రత్యేక గౌరవం. గత ఏడాది పోలెండ్‌లోని వార్సాలో జామ్ సాహెబ్‌కి నివాళి అర్పించే గౌరవం నాకు దక్కింది.
- **ప్రకృతి వ్యవసాయం:** యువ విద్యావంతులు ఇప్పుడు ప్రకృతి వ్యవసాయం బాట పడుతున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం మన పురాతన సాంప్రదాయాల్లో ఒకటి. భూమాతను నిరంతరం రక్షించుకోవడం మనందరి విధి.
- **కాశీ తమిళ సంగమం:** తమిళ భాషపై అభిమానం ఉన్న వారందరికీ ప్రధాన వేదిక కాశీ తమిళ సంగమం. కాశీ తమిళ సంగమంలో భాగం కావడం పట్ల కాశీ ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆనందాన్ని ప్రకటిస్తూ ఉంటారు. ఈ ఏడాది కాశీ తమిళ సంగమం 4.0 థీమ్ తమిళం నేర్చుకుందాం-తమిళ కర్కలం.
- **స్వయం-సమృద్ధి:** భారతీయ భద్రతా వ్యవస్థ పటిష్ఠం అయితే భారతీయుల్లో ప్రతి ఒక్కరూ గర్వపడతారు. మన నౌకాదళం స్వయం-సమృద్ధి దిశగా అడుగేయడం మనందరికీ గర్వకారణం.
- **స్థానికం కోసం నినాదం:** దేశంలో కోట్లాది మంది ప్రజలు "స్థానికం కోసం నినాదం" స్ఫూర్తిని తమ జీవితాల్లో భాగం చేసుకోవడం నాకు ఆనందంగా ఉంది. "స్థానికం కోసం నినాదం" మంత్రాన్ని ముందుకు నడిపించాలని నేను ఎల్లప్పుడూ మీ అందరినీ కోరుతూ ఉంటాను.

మన్ కీ బాత్ కోసం
ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 12 | డిసెంబరు 16-31, 2025

సంపాదకులు
ధీరేంద్ర ఓఝూ
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

కన్సల్టింగ్ ఎడిటర్
విభోర్ శర్మ

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

చీఫ్ డిజైనర్
శ్యామ్ తివారీ

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




2024 సంవత్సరం నిరంతర సాధనలో నూతన శకానికి పునాది అయింది. ఆరు దశాబ్దాల అనంతరం ప్రజల అచంచల విశ్వాసం ఫలితంగా వరుసగా మూడో సారి ఒక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2025లో ఆధ్యాత్మిక సంగమం మహాకుంభ్ ప్రారంభంతో ఈ విశ్వాసంలో కాలాతీతమైన అధ్యాయం చోటు చేసుకుంది. గత 11 సంవత్సరాల కాలంలో సర్వతోముఖాభివృద్ధికి చోదకంగా సాంస్కృతిక వారసత్వ పునరుజ్జీవం నిలిచింది. 140 కోట్ల మంది భారతీయులు ఈ పరివర్తనను వీక్షించారు. |10-33


రాజ్యాంగ దినోత్సవం
భారత రాజ్యాంగం: వర్తమానానికి, భవిష్యత్తుకు మార్గదర్శకం



నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ సభ సెంట్రల్ హాలులో వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. |7-9




సంఘీభావం, సమానత్వం, సుస్థిరతల శిఖరాగ్రం
జి-20 శిఖరాగ్రంలో అనేక కార్యక్రమాల్లో ప్రసంగించిన పిఎం మోదీ |52-55

సంక్షిప్త సమాచారం |4-5

వ్యక్తిత్వం: రామానంద్ సాగర్
సీరియల్స్ ద్వారా ప్రతి ఇంటికీ రామాయణ కథ |6

జాతీయ స్వభావం, సంస్కృతి, మౌలిక స్ఫూర్తికి పునాది
తొమ్మిదవ సిక్కు గురువు శ్రీ గురు తేజ్ బహదూర్ సింగ్‌జీ 350వ ఆత్మార్పణ వార్షికోత్సవం సందర్భంగా నివాళి |34-35

భారత వర్ధమాన అభివృద్ధి నమూనా ఒక కొత్త స్ఫూర్తి
రామ్‌నాథ్ గోయెంకా ఆరవ ఉపన్యాస కార్యక్రమంలో పిఎం ప్రసంగం |36-37

కార్మిక చట్టాల సంస్కరణలు: అందరికీ గౌరవం, అందరికీ భద్రత
నాలుగు కార్మిక చట్టాల అమలు |38-41

భారతదేశానికి ఇప్పుడు దేశీయ పరిజ్ఞానంతో కూడిన ఆర్ఇపిఎం ఫ్యాక్టరీ
2 రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం | 42-43

దేశంలో కొత్త తరం భద్రతా వ్యవస్థలు
టెక్ సంసిద్ధ పోలీసింగ్‌కు డిజిపిల సదస్సు శ్రీకారం |44-45

వైమానిక, నౌకా రంగాలకు కొత్త ఉత్తేజం
సఫ్రాన్ విమాన ఇంజన్ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించిన పిఎం మోదీ |46

ప్రకృతి వ్యవసాయం, ప్రపంచ కేంద్రంగా మారే క్రమంలో భారత్
పిఎం మోదీ ఒక ఎకరం-ఒక సీజన్ మంత్రోపదేశం |47-49

అణు ఇంధనం: వికసిత్ భారత్‌కు కొత్త శక్తి
ప్రపంచ అణు ఇంధన ఉన్నత వర్గంలో భారత్ ప్రవేశం | 50-51

ఎల్లప్పుడూ సినిమా మాయాజాలం వెలుగులు
56వ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించిన భారత్ | 56-57

భారత నవతరం...ప్రతీ రంగానికి కొత్త పరిష్కారాలు
స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించిన పిఎం మోదీ | 58

క్రీడారంగంలో భారత్‌కు పురస్కారాలు
విజయంతో దేశానికి చేరిన భారత మహిళా క్రికెట్ టీమ్‌తో పిఎం ముఖాముఖి | 59

నివాళి: భారత సినిమాలో ఒక శకానికి తెర
నటుడు ధర్మేంద్ర మృతికి గౌరవ నివాళి | 60



**Published & Printed By:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. Plot No. 78-79 Ecotech-III, Toy City, Udyog Kendra, Greater Noida-201306 (U.P.)
**Communication Address:** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi-110003.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

# సంపాదకీయం...

## 2025 సంవత్సరం - సాంస్కృతిక వారసత్వ భావనకు గర్వకారణమైన మలుపు

**నమస్కారం,**

నూతన సంవత్సరం రాక జీవితాల్లో కొత్త సంకల్పాలు చేసుకునేందుకు చక్కని అవకాశం. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో ఈ ఏడాది ప్రారంభంలో చేసుకున్న సంకల్పాల గురించి సమీక్షించుకోవడం కీలకం. ఆ సంకల్పాలు సాకారం కావడం వల్ల మనకి మరింత ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి ప్రవేశించే శక్తి లభిస్తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద అధ్యాత్మిక సంగమం మహాకుంభ్‌తో 2025 సంవత్సరం ప్రారంభమయింది. సంవత్సరం ముగుస్తున్న సమయానికి అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి దేవాలయ నిర్మాణం పూర్తయింది. పట్టుదల, అవిశ్రాంతంగా జరిగిన ప్రయత్నాలు సత్ఫలితాలనిచ్చాయి. ఈ సహస్రాబ్దిలో సముజ్వలమైన భారత సాంస్కృతిక వారసత్వాన్ని పునరుజ్జీవింపచేసిన సంవత్సరంగా ఇది చరిత్రలో చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. అలాగే నవంబర్ 25వ తేదీన శ్రీ రామ జన్మభూమి ఆలయం శిఖరంపై ధర్మధ్వజావిష్కరణ భారతదేశ ఐక్యతా సంకేతం ఇవ్వడమే కాకుండా వికాస్ భీ ఔర్ విరాసత్ భీ శకాన్ని శక్తిమంతం చేస్తుంది. అంతే కాదు..భారత నాగరికత పునరుజ్జీవానికి, రామరాజ్య నైతిక విలువలతో నవభారతాన్ని నిర్మించేందుకు 140 కోట్ల మంది భారత పౌరుల సంసిద్ధతకు ఈ ధ్వజం ప్రతీక.

ఈ ఆజాదీ కా అమృత్ కాలంలో భగవాన్ శ్రీ రాముడు ప్రదర్శించిన సంకల్పాన్ని స్వీకరించడం దేశాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చుతుంది. భగవాన్ శ్రీ రాముని పలుకులు, ఆలోచనలే "సబ్ కా సాత్, సబ్ కా వికాస్"కు స్ఫూర్తి, "సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్"కు బలమైన పునాది. వాస్తవానికి అదే సంకల్పం గత కొద్ది సంవత్సరాలుగా వికసిత్ భారత్ సంకల్పానికి మూలస్తంభంగా నిలుస్తోంది.

జాతీయ ఐక్యత లేదా పౌర విధుల పట్ల అంకిత భావం, సాంస్కృతిక వారసత్వమే ఒక జాతిని ప్రపంచంతో అనుసంధానం చేస్తుందనేది నిస్సందేహం. సాంస్కృతిక వారసత్వాన్ని గర్వకారణంగా భావించే భారత్ ఇదే విజన్‌తో తన అద్భుతమైన చరిత్రను పునాదిగా చేసుకుని వర్తమానానికి కొత్త కోణం ఆవిష్కరిస్తోంది. వికాస్, విరాసత్ రెండింటినీ సమీకృతం చేస్తూ సముజ్వలమైన భవిష్యత్తుకు స్క్రిప్ట్ రచించుకుంటోంది. సాంస్కృతిక పునరుజ్జీవంలో నూతన శకానికి బాటలు వేస్తున్న ఈ అజరామరమైన స్ఫూర్తి సాధించిన విజయాన్ని ఈ 2025 సంవత్సరపు మా తుది సంచిక పునరుద్ఘాటిస్తుంది.

వ్యక్తిత్వ విభాగంలో రామాయణ టివి సీరియల్‌కుగాను సర్వత్రా ప్రశంసలందుకున్న రామానంద్ సాగర్ గురించి చదవండి. ఇక రాజ్యాంగ దినోత్సవం, నాలుగు కార్మిక చట్టాల అమలు, జి-20, ఇఫీ, అణు ఇంధనంపై ప్రత్యేక వ్యాసం, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, గత 15 రోజుల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు ఈ సంచికలోని ఇతర ప్రధానాంశాలు.

కవర్ పేజీ లోపలి భాగంలో మన్ కీ బాత్, వెనుక కవర్ పేజీపై సత్పరిపాలన దినోత్సవం వివరాలు ప్రచురించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***



(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### కొత్త పథకాలను పరిచయం చేస్తోంది

నేను సుమారు ఏడాది కాలంగా న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదువుతున్నాను. నేను మా కాలేజీలో ఈ పత్రిక చూశాను. అప్పటి నుంచి క్రమం తప్పకుండా చదువుతున్నాను. కొత్త పథకాలు, సంబంధిత సమాచారం తెలుసుకోవడానికి ఇది చక్కని ఆధారంగా ఉన్నదని నేను చెప్పగలుగుతున్నాను. ఇందులోని భాష సైతం సరళంగా ఉంటోంది. గణాంకాల విశ్లేషణ కచ్చితంగా ఉంటోంది. ప్రభుత్వ ఆమోదంతో వస్తున్న ఈ పత్రికలో చక్కని సమాచారంతో కూడిన వ్యాసాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు.

**bidyanand1101@gmail.com**

### జాతీయాభివృద్ధి, వర్థమాన సంఘటనల సమాచారం తెలుసుకునేందుకు విశ్వసనీయమైన మాధ్యమం

నా పేరు శక్తిదాసన్ ఎం. తమిళనాడులోని నిడమంగళం నివాసిని. ఈ పత్రికను నేనెంతో ఇష్టపడుతున్నాను. దేశంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు, వర్తమాన సంఘటనలకు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు ఇది చక్కని పత్రిక. ఉద్యోగార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఈ పత్రిక దిక్సూచి వంటిది.

**sakthidasan87@gmail.com**

### దేశవ్యాప్త సమాచారంతో సుసంపన్నం

న్యూ ఇండియా సమాచార్ పత్రిక దేశంలోని భిన్న ప్రాంతాలకు చెందిన అభివృద్ధి కథనాలను అందిస్తూ మా జ్ఞానాన్ని పెంచుతోంది. తెలుగు కాపీ బాగుంది. సామాజిక భద్రత, సామాజిక న్యాయం ప్రవేశపెట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వారి స్థితిగతులు మెరుగుపరిచేందుకు చేపట్టిన విధానాలు, పథకాలు అద్భుతం. దేశ పురోగతికి సంబంధించిన సవివరమైన చిత్రాన్ని ఈ పత్రిక అందిస్తోంది.

**eswarao.rayavarapu@gmail.com**

### కథనాలు ఆకర్షణీయం...

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. ఇందులోని కథనాలు మంచి సమాచారం అందించేవిగానే కాకుండా వాటిని అందించే తీరు కూడా పొందికగా ఉంటోంది. ప్రస్తుతం కమ్యూనిటీ రేడియో వర్థమాన, ప్రభావవంతమైన రంగం కావడం వల్ల దాని గురించి ఒక కథనం అందిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. అది దేశవ్యాప్తంగా స్థానిక కమ్యూనికేషన్ను శక్తిమంతం చేస్తోంది. సమాజంలో క్షేత్ర స్థాయి మీడియా పాత్ర, సామాజికాభివృద్ధికి అది అందిస్తున్న వాటా గురించి తెలియచేసే వ్యాసం ఎంతో సహాయకారిగా ఉంటుంది.

**ఎన్.ఏ.షా అన్సారీ**
**ansari.youngindia@gmail.com**

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నెం-1077, సూచన భవన్, CGO కాంప్లెక్స్, న్యూఢిల్లీ -110003**
**e-Mail: response-nis@pib.gov.in**

आकाशवाणी समाचार
Akashvani

*ప్రతి శనివారం-ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

"అందరికీ యువ ఏఐ"ని ఆవిష్కరించిన భారత ప్రభుత్వం

# ప్రతీ ఒక్క పౌరునికీ ఏఐ చేరువ చేసేందుకు భారత్ ప్రయత్నం

కృత్రిమ మేధను భారతీయులందరికీ ప్రత్యేకించి యువతకు చేరువ చేసేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ "యువ ఏఐ ఫర్ ఆల్"ను ఆవిష్కరించింది. ఇండియా ఏఐ మిషన్ కింద ప్రారంభించిన తొలి కోర్సు ఇది. ఎక్కడ నుంచైనా, ఏ సమయంలో అయినా నేర్చుకునే వీలున్న 4.5 గంటల బోధనా కార్యక్రమ వేదిక ఇది. దేశంలోని కోటి మంది పౌరులకు మౌలిక ఏఐ నైపుణ్యాలు అలవరచడం దీని లక్ష్యం. ఈ కోర్సు ప్రపంచ పరిజ్ఞానాన్ని భారతీయ కాలమాన పరిస్థితులకు అనువుగా సమీకృతం చేస్తుంది. ఏఐ వినియోగంలో నైతికత, బాధ్యతాయుత ధోరణి, సమ్మిళితత్వంపై దృష్టి సారిస్తుంది.






## వ్యవసాయం: కిరీటంలో మరో కలికితురాయి

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మనం మరో కొత్త మైలురాయి సాధించాం. 2023-24 పంట సంవత్సరంతో (జులై-జూన్) పోల్చితే 2024-25 పంట సంవత్సరంలో దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 8% పెరిగి 33.23 కోట్ల టన్నుల నుంచి 35.77 కోట్ల టన్నులకు చేరింది. ఇది ఒక కొత్త రికార్డు. రైతుల కృషి, కనీస మద్దతు ధరల (ఎంఎస్పి) పెంపు, ప్రభుత్వ విధానాలే ఆహార ధాన్యాల దిగుబడిలో ఈ రికార్డు నమోదు చేయడానికి దోహదపడ్డాయని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 10.6 కోట్ల టన్నులు పెరిగి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 35.773 కోట్ల టన్నులకు చేరింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 25.154 కోట్ల టన్నులుంది. ప్రభుత్వ నిర్వహణలోని నూనె గింజల మిషన్ కూడా ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. 2023-24 పంట సంవత్సరంలో నమోదైన 3.967 కోట్ల టన్నులతో పోల్చితే దిగుబడి 8% పైగా పెరిగింది.



## వినియోగదారులను సాధికారం చేస్తున్న ఇ-జాగృతి త్వరితగతిన 1.27 లక్షల కేసుల పరిష్కారం

డిజిటల్ మాధ్యమంలో వినియోగదారుల ఫిర్యాదులు పరిష్కరించడం ద్వారా వినియోగదారుల హక్కులను పటిష్ఠం చేయగల సమర్థవంతమైన వ్యవస్థగా ఇ-జాగృతి శరవేగంగా వృద్ధి చెందుతోంది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందించిన సమాచారం ప్రకారం 2025 జనవరి 1వ తేదీన ప్రారంభించిన నాటి నుంచి 1,388 మంది ఎన్ఆర్ఐలతో సహా 2.75 లక్షల మంది పైగా వినియోగదారులు ఈ వేదికపై నమోదయ్యారు. నవంబర్ 13వ తేదీ నాటికి దీనిపై 1.30 లక్షల ఫిర్యాదులు నమోదు కాగా 1.27 లక్షల కేసులు పరిష్కరించారు. విదేశాల నుంచి కూడా ఫిర్యాదుల నమోదు, వర్చువల్ విచారణ, రియల్ టైమ్ ట్రాకింగ్ వంటి సదుపాయాలు అందిస్తూ అందరికీ న్యాయానికి ఇది హామీ ఇస్తోంది. ఏఐ ఆధారంగా పని చేసే ఈ బహుళ భాషా వేదిక వినియోగదారులు తమ కేసులను రియల్ టైమ్లో ట్రాక్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తోంది.



## జాతీయ గుర్తింపు డేటాబేస్ భారీ ప్రక్షాళన

## మరణించిన 2 కోట్ల మందికి పైగా పౌరుల ఆధార్ ఐడిల డీ యాక్టివేషన్

కచ్చితమైన, నమ్మదగిన గణాంకాలు మెరుగైన విధాన నిర్ణయాలకు, సమర్థత పెంపునకు, సమస్యల పరిష్కారానికి దోహదపడతాయి. ఇందులో భాగంగానే జాతీయ డేటాబేస్ భారీ ప్రక్షాళన కార్యక్రమాన్ని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా




(యుఐడిఏఐ) చేపట్టింది. మరణించిన 2 కోట్ల మంది పైగా పౌరుల ఆధార్ నంబర్లను డీ యాక్టివేట్ చేసింది. ప్రజలకు గుర్తింపు భద్రత కల్పించడం; మోసాలు, సబ్సిడీల దుర్వినియోగాన్ని అరికట్టడం దీని లక్ష్యాలు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల నుంచి అందిన డేటా ఆధారంగా యుఐడిఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఏ ఒక్క వ్యక్తి ఆధార్ నంబర్కు డూప్లికేట్లు లేవని యుఐడిఏఐ నిర్ధారించింది. అంతే కాదు...మై ఆధార్ పోర్టల్పై మరణించిన వారి వివరాలు తెలియచేసేందుకు ఒక ప్రత్యేక విభాగం కూడా యుఐడిఏఐ ఏర్పాటు చేసింది. కుటుంబంలో మరణించిన వ్యక్తి ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, ఇతర వివరాలు అందించి; తగు ఆధారాలు చూపడం ద్వారా కుటుంబ సభ్యులెవరైనా సంబంధిత వ్యక్తి ఆధార్ రద్దు చేయాలని కోరవచ్చు.

*మై ఆధార్ పోర్టల్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి*




## భారత నౌకాదళ యుద్ధనౌక మహీ జలప్రవేశం, లోగో ఆవిష్కారం

దేశీయంగా నౌకా నిర్మాణంలో మరో మైలురాయి నమోదయింది. భారత నౌకాదళం మహీ శ్రేణికి చెందిన తొలి జలాంతర్గామి నిరోధక షాలో వాటర్ యుద్ధ నౌకను (ఏఎస్డబ్ల్యు-ఎస్డబ్ల్యుసి) ముంబై నావల్ డాక్యార్డులో జలప్రవేశం చేయించింది. అంతకన్నా ముందు దాని లోగోను కూడా ఆవిష్కరించారు. ఆ నౌక శిఖరంపై కలరియపట్టు యుద్ధ విద్యకు చిహ్నం అయిన కత్తి "ఉరుమి"ని ఏర్పాటు చేశారు. వేగం, కచ్చితత్వం, ప్రాణాంతకం లక్షణాలకు చిహ్నం ఇది. కోచిలోని కొచ్చిన్ షిప్యార్డులో (సిఎస్ఎల్) మహీని నిర్మించారు. ఇది ఆత్మనిర్భర్ భారత్కు చక్కని ఉదాహరణ. "సైలెంట్ హంటర్స్" అనే ఈ నౌక శీర్షిక దాని శక్తి, గస్తీ సామర్థ్యం, చెక్కు చెదరని సంకల్పాలకు చిహ్నం. ఈ నౌక చిన్నదే అయినా శక్తిమంతమైనది. జలాంతర్గాములను గుర్తించేందుకు, కోస్తా ప్రాంత గస్తీకి, దేశానికి చెందిన కీలకమైన సాగర హద్దుల పరిరక్షణకు అనుగుణంగా దీన్ని డిజైన్ చేశారు. 80% దేశీయ పరికరాలే దీని నిర్మాణంలో ఉపయోగించారు.



## ''నయీ చేతన-మార్పునకు చొరవ'' 4వ ప్రచారోద్యమం ప్రారంభం

లింగ సమానత్వం, మహిళా సాధికారతలను ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం "నయీ చేతన-మార్పునకు చొరవ" నాలుగో ప్రచారోద్యమం ప్రారంభించింది. ఈ జాతీయ స్థాయి ప్రచారోద్యమం గ్రామీణ ప్రాంత మహిళల భద్రత, ఆత్మగౌరవం, ఆర్థిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రజా ఉద్యమంగా మారింది. ఈ సరికొత్త చైతన్య కార్యక్రమం మహిళల ఆత్మగౌరవాన్ని, భద్రతను, స్వయం-సమృద్ధిని ప్రోత్సహిస్తుంది. మహిళలకు ఆస్తులు, రుణాలు, నైపుణ్యాలు, మార్కెట్లు అందుబాటులోకి తేవడం... తద్వారా ఔత్సాహిక పారిశ్రామిక/ వ్యాపార ధోరణులు, జీవనోపాధి అవకాశాలు పెంచడం దీని ప్రధాన లక్ష్యం. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని దీన్దయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం ఈ జాతీయ స్థాయి ప్రచారోద్యమం నిర్వహిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 23 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.



# ప్రతీ ఒక్కరి ముంగిటికీ రామాయణం



**రామాయణం దేశానికి, హిందూ మతానికి, సంస్కృతికి విశేష ప్రాధాన్యం గల ఇతిహాసం, పవిత్ర గ్రంథం. రామాయణం పేరు ఇదే స్ఫూర్తితో ఎప్పుడు తలుచుకున్నా రామానంద్ సాగర్ పేరు గుర్తుకు రావడం ఖాయం. 1980 దశాబ్దిలో దూరదర్శన్‌లో తొలి సారి రామాయణం సీరియల్ ప్రసారం చేయడం ద్వారా ఆయన అందరి ప్రశంసలు అందుకున్నారు. అందులోని పాత్రధారులందరూ తెరపై మన కళ్ల ముందే సాక్షాత్కరిస్తున్నారా అన్న శాశ్వత కీర్తిని గడించారు.**

జననం: డిసెంబర్ 29, 1917 | మరణం: డిసెంబర్ 12, 2005

1987 సంవత్సరంలో తొలి ఎపిసోడ్ ప్రసారం అయిన నాటి నుంచి అది ప్రజల భావోద్వేగాలను ప్రేరేపించింది. ప్రతీ ఆదివారం ఉదయం రామాయణం ధారావాహిక చూసేందుకు ప్రజలు టెలివిజన్ సెట్ల ముందు కదలకుండా కూచుండిపోవడంతో వీధులన్నీ నిర్మానుష్యంగా కనిపించేవి. రాముడు, సీత టెలివిజన్ తెరలపై కనిపించగానే ప్రజలు గౌరవంతో చేతులు జోడించే వారు. ఆ పాత్రలు అంత ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఈ సీరియల్ వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి రామానంద్ సాగర్. తన ప్రొడక్షన్ కంపెనీ సాగర్ ఆర్ట్స్ కింద ఈ సీరియల్‌ను ఆయన నిర్మించి, దర్శకత్వం వహించారు. రామాయణం 78 ఎపిసోడ్‌లు ప్రసారం పూర్తయిన తర్వాత వీక్షకులు లవ కుశుల గాథను నిర్మించి, ప్రసారం చేయాలని కోరడాన్ని బట్టి ఆ సీరియల్ ప్రాచుర్యాన్ని అంచనా వేయవచ్చు.
1917 డిసెంబర్ 29వ తేదీన జన్మించిన ఆయనకు చంద్రమౌళి అని తల్లి నామకరణం చేసింది. బాల్యంలోనే ఆయన తల్లిని పోగొట్టుకున్నారు. తల్లి మరణం అనంతరం నాన్నమ్మ ఆయనను దత్తత తీసుకుని పేరు రామానంద్‌గా మార్చింది. ఆ రకంగా చంద్రమౌళి చోప్రాకు రామానంద్ సాగర్ అనే పేరు వచ్చింది. ఆయన బాల్యంలో ఎన్నో కష్టాలు అధిగమించారు. చదువుపై ఎంతో శ్రద్ధ ఉన్నప్పటికీ అక్కడ కూడా ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఆయన చలనచిత్ర రంగంలోకి ప్రవేశించి ఎన్నో విజయ శిఖరాలు అధిరోహించారు. ఆ తర్వాత బుల్లితెరపై రామాయణాన్ని ప్రసారం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా శ్రీరాముని ఆత్మగౌరవం, ఆదర్శాలు, బోధనలు ప్రాచుర్యంలోకి తెచ్చారు. చరస్, జల్తే బదన్ సహా ప్రజాబాహుళ్యం ఎంతగానో మెచ్చుకున్న పలు రొమాంటిక్ చిత్రాలు నిర్మించారు. ఆ తర్వాత సీరియల్స్ నిర్మాణంలోకి ప్రవేశించారు. ఆయన నిర్మించిన ప్రముఖ టివి సీరియల్స్‌లో విక్రమ్ ఔర్ భేతాళ్, దాదా-దాదీకి కన్నయ్య, రామాయణ్, కృష్ణ, అలిఫ్ లైలా, జై గంగా మయ్యా ఉన్నాయి.
2020 సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి దేశంలో ప్రవేశించి, 21 రోజుల లాక్‌డౌన్ విధించినప్పుడు ప్రజల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని 2020 మార్చి 28వ తేదీ నుంచి దూరదర్శన్‌లో రామానంద్ సాగర్ రామాయణం సీరియల్ పునః ప్రసారం చేయాలని కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ, ప్రసార భారతి నిర్ణయించాయి. రామాయణం తిరిగి ప్రసారం చేయాలంటూ ప్రజలు ముక్తకంఠంతో కోరిన మీదటనే ఈ నిర్ణయం తీసుకున్నారు. బుల్లితెరపై తిరిగి ప్రసారం అయిన వెంటనే అన్ని టిఆర్‌పిలను బ్రేక్ చేయడం ద్వారా ఈ పునః ప్రసార సమయంలో సైతం రామాయణ్ దాని ప్రాచుర్యాన్ని మరోసారి నిరూపించుకుంది.
కళా రంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా 2000 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రామానంద్ సాగర్‌ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. భారతీయ సంస్కృతి, మత విలువ పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రతీకగా నిలిచిన రామానంద్ సాగర్ 2005 డిసెంబర్ 12వ తేదీన కన్ను మూశారు.

# భారత రాజ్యాంగం: జాతి వర్తమానం, భవిష్యత్తుకు మార్గదర్శకం

***భారత రాజ్యాంగం దేశ వర్తమానానికి, భవిష్యత్తుకు మార్గదర్శి. గత 76 సంవత్సరాలుగా దేశంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటున్నా, వాటిలో ప్రతీ ఒక్క దానికీ రాజ్యాంగం సరైన బాట చూపించింది. నేడు భారతదేశం భారీ పరివర్తన దశలో ఉంది. స్వయం-సమృద్ధ, అభివృద్ధి చెందిన దేశంగా మారే బాటలో ముందుకు సాగుతోంది. ఇలాంటి కీలక దశలో సైతం భారత రాజ్యాంగమే మనకి మార్గదర్శిగా ఉంది. నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జరిగిన పలు కార్యక్రమాలతో పాటుగా రాజ్యాంగ సభ సెంట్రల్ హాలులో ఒక భారీ కార్యక్రమం కూడా నిర్వహించారు.***

దేశ స్వాతంత్ర్యం కోసం జీవించిన, మరణించిన వారందరికీ ఎన్నో కలలుండేవి. ఆ కలలకు, వేలాది సంవత్సరాల చరిత్ర గల అద్భుతమైన భారత సాంప్రదాయిక విలువలకు పెద్ద పీట వేస్తూ రాజ్యాంగ నిర్మాతలు మనకి రాజ్యాంగం అందచేశారు. భారతదేశాన్ని ''ప్రజాస్వామ్య మాతృక''గా వ్యవహరిస్తారు. ''ప్రజాస్వామ్య మాతృక''గా భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించింది.

నేడు మనందరం గర్వకారణంగా భావిస్తున్న ఈ రాజ్యాంగంపై బాబా సాహెబ్ అంబేద్కర్ సమర్థ నాయకత్వానికి సంబంధించిన శాశ్వత ముద్ర ఉంది. సమాజంలోని ప్రతీ వర్గ సంక్షేమానికి ఆయన హామీ ఇచ్చారు. అందరికీ సమానత్వం, అందరి విషయంలో సునిశిత ధోరణి మన రాజ్యాంగం ప్రధాన లక్షణాలు. సమాజంలోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, నిరాదరణకు గురవుతున్న వర్గాలు, గిరిజనులు, మహిళలు ప్రతీ ఒక్కరి ప్రాథమిక హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. అందరి ప్రయోజనాలు సంరక్షిస్తుంది. రాజ్యాంగ ప్రాధాన్యతను గుర్తించిన శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో 2010 సంవత్సరంలో ''సంవిధాన్ గౌరవ్ యాత్ర'' నిర్వహించారు. ప్రధానమంత్రి అయిన సందర్భంగా 2015 సంవత్సరంలో నవంబర్ 26వ తేదీని  రాజ్యాంగ దినోత్సవంగా వేడుకలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ''సంవిధాన్ దివస్'' నిర్వహించడం ద్వారా దేశ వాసులకు రాజ్యాంగ విలువల పట్ల చైతన్యం కలిగించేందుకు ఆయన కృషి చేశారు.





**రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి మోదీ దేశ పౌరులకు ఒక లేఖ రాశారు. అది ఇక్కడ చదవండి.**

**నా ప్రియ దేశవాసులారా,**
**నమస్తే!**

నవంబర్ 26వ తేదీ భారతీయుల్లో ప్రతీ ఒక్కరికీ అత్యంత గర్వకారణమైన రోజు. అత్యంత స్పష్టత, కట్టుబాటుతో దేశ పురోగతికి మార్గదర్శకంగా కొనసాగుతున్న భారత రాజ్యాంగాన్ని1949 సంవత్సరంలో ఇదే రోజున రాజ్యాంగ సభ ఆమోదించింది. అందుకే సరిగ్గా దశాబ్ది క్రితం అంటే 2015 సంవత్సరంలో ఎన్‌డిఏ ప్రభుత్వం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది.

అత్యంత సాధారణమైన, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నేను 24 సంవత్సరాలు పైగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతున్నానంటే ఆ రాజ్యాంగ శక్తే కారణం. 2014 సంవత్సరంలో తొలిసారిగా పార్లమెంటుకు వచ్చిన సమయంలో నేను ప్రజాస్వామ్య సమున్నత పీఠం అయిన ఈ భవంతి మెట్లను తాకి, శిరసు వంచి అభివాదం చేయడం నాకింకా గుర్తుంది. అలాగే 2019 సంవత్సరంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం నేను సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో ప్రవేశించి రాజ్యాంగం పట్ల గౌరవ సూచకంగా ఆ పవిత్ర గ్రంధానికి శిరసు తాటించి నమస్కరించాను. ఈ రాజ్యాంగమే నాతో సహా పలువురికి కలలు గనే శక్తిని, వాటి సాకారం కోసం పని చేయగల బలాన్ని అందించింది.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించిన...రాజ్యాంగ సభలో స్ఫూర్తిమంతులైన, రాజ్యాంగ నిర్మాణంలో పాలు పంచుకున్న సభ్యులందరినీ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మనం గుర్తు చేసుకుందాం. ఎంతో ముందు చూపుతో రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని కూడా మనం గుర్తు చేసుకుందాం. అలాగే రాజ్యాంగ సభలోని ఎందరో మహిళా సభ్యులు తమ ఆలోచనాపూర్వకమైన జోక్యంతోను, దార్శనిక భావాలతోను రాజ్యాంగాన్ని సుసంపన్నం చేశారు.

నా ఆలోచనలు 2010 సంవత్సరంలోకి వెళ్తున్నాయి. భారత రాజ్యాంగం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సమయం అది. కాని నాడు ఆ కీలక ఘట్టానికి జాతీయ స్థాయిలో రావలసిన గుర్తింపు రాకపోవడం అత్యంత విచారకరం. అయినప్పటికీ రాజ్యాంగం పట్ల ఉమ్మడి కృతజ్ఞతను, కట్టుబాటును ఉద్ఘాటించేందుకు గుజరాత్‌లో మేం “సంవిధాన్ గౌరవ్ యాత్ర” నిర్వహించాం. భిన్న రంగాలకు చెందిన పలువురు పాల్గొనగా మన రాజ్యాంగాన్ని ఒక గజరాజుపై ఉంచి ఊరేగించే అదృష్టం నాకు కలిగింది.

రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం భారతదేశ ప్రజలకు ఆనందం కలిగించే ఒక విశిష్టమైన మైలురాయిగా మేం భావించాం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు ఈ చారిత్రక సందర్భానికి గుర్తుగా జాతీయ స్థాయిలో కార్యక్రమాలు కూడా నిర్వహించాం. ఈ కార్యక్రమాలన్నింటికీ రికార్డు స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. పలు కారణాలుగా ఈ ఏడాది రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకమైనది. ఇద్దరు అసాధారణ వ్యక్తుల 150 జయంతి సంవత్సరం కావడం వాటిలో ఒకటి. వారే సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముందా. ఆ ఇద్దరూ కూడా మన జాతికి అద్భుతమైన సేవలందించారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం మన దేశ రాజకీయ ఐక్యతకు దోహదకారి అయింది. ఆ స్ఫూర్తి, సాహసోపేతమైన కట్టుబాటే మేం 370, 35 (A) అధికరణాల రద్దుకు చర్యలు తీసుకోవడానికి మార్గదర్శి అయింది. నేడు జమ్ము, కశ్మీర్‌లో భారత రాజ్యాంగం పూర్తిగా అమలులో ఉంది. ప్రజలకు ప్రత్యేకించి మహిళలు, అణగారిన వర్గాలకు రాజ్యాంగ హక్కులు కల్పించింది. గిరిజన వర్గాలకు న్యాయం, ఆత్మగౌరవం, సాధికారత కల్పించే విషయంలో భగవాన్ బిర్సా ముందా జీవితం ఎన్నటికీ మార్గదర్శకంగా ఉంటుంది.

అలాగే ఈ సంవత్సరం మనం వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం కూడా నిర్వహించుకుంటున్నాం. కొన్ని తరాలుగా భారతీయుల ఉమ్మడి సంకల్పాన్ని ఈ గీతంలోని పదాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అలాగే శ్రీ గురు తేజ్ బహదూర్ 350వ ప్రాణత్యాగ దినోత్సవం కూడా మనం నిర్వహించుకుంటున్నాం. ఆయన జీవితం, త్యాగం ఎల్లప్పుడూ మన జీవితాల్లో సాహసం, కరుణ, శక్తి వెలుగులు నింపుతూనే ఉంటాయి.

ఈ మహోన్నత వ్యక్తులందరూ వారు జీవితాల్లో సాధించిన విజయాలు మన మౌలిక బాధ్యతలను ఎల్లప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి. 51(A) అధికరణం పేరిట ప్రత్యేకంగా పొందుపరిచిన అధ్యాయంలో ఈ ప్రాథమిక విధులున్నాయి. మనం ఉమ్మడిగా సామాజిక, ఆర్థిక పురోగతిని సాధించేందుకు ఈ ప్రాథమిక హక్కులు మార్గదర్శకంగా ఉంటాయి. మహాత్మా గాంధీ ఎల్లప్పుడూ పౌరుల ప్రాథమిక విధులను గుర్తు చేస్తూనే ఉంటారు. చక్కగా నిర్వర్తించిన విధి అందుకు సంబంధించిన హక్కును మనకి కల్పిస్తుంది. చక్కని విధినిర్వహణతోనే అసలు హక్కులు సంప్రాప్తమవుతాయి.

ఈ శతాబ్ది ప్రారంభమై 25 సంవత్సరాలు అప్పుడే గడిచిపోయాయి. ఇప్పటి నుంచి మరో రెండు దశాబ్దాల్లో మనం వలస పాలన నుంచి విముక్తి పొంది

11వ రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని జాతి యావత్తు ఆనందోత్సాహాలతో వేడుకలు చేసుకుంది. రాజ్యాంగ దినోత్సవం రోజున పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్‌తో పాటు ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, ఉభయ సభల ప్రతిపక్ష నాయకులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని చారిత్రక పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో

100 సంవత్సరాలు పూర్తవుతుంది. 2049 సంవత్సరం నాటికి రాజ్యాంగం అమలులోకి వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుంది. మేం రూపొందించే విధానాలు, నేడు మేం తీసుకుంటున్న నిర్ణయాలు, మా ఉమ్మడి కార్యాచరణలు రాబోయే తరాల జీవితాలను తీర్చి దిద్దనున్నాయి. దీని ద్వారా లభించిన స్ఫూర్తితో వికసిత్ భారత్ కల సాకారం చేసుకునే దిశగా మేం ముందడుగేస్తాం. మనం ఎల్లప్పుడూ జాతి పట్ల మనకి గల బాధ్యతలకు మనసుల్లో అగ్రస్థానం కల్పించాలి.

మన దేశం మనకి ఎంతో ఇచ్చింది. ఇది మనలో లోతైన కృతజ్ఞతా భావాన్ని తెస్తుంది. మనం ఈ భావంతో జీవించినప్పుడు సక్రమంగా విధులు నిర్వర్తించడం మన స్వభావంలో అంతర్గత లక్షణంగా మారుతుంది. సక్రమంగా మన విధులు నిర్వర్తించాలంటే ప్రతీ పనిలోనూ పూర్తి సామర్థ్యాలు వినియోగించడం, అంకిత భావం ప్రదర్శించడం తప్పనిసరి. మన కార్యాచరణలు రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలి. మన జాతీయ లక్ష్యాలు, ప్రయోజనాల సాధనకు మరింతగా దోహదపడాలి. రాజ్యాంగ నిర్మాతలు కన్న కలలు సాకారం చేయడం మనందరి బాధ్యత. మనందరం విధి నిర్వహణ లక్ష్యంతో పని చేసినట్టయితే మన జాతి సామాజిక, ఆర్థిక పురోగతి ఎన్నో రెట్లు పెరుగుతుంది.

రాజ్యాంగం మనకి ఓటు హక్కు కల్పించింది. అందుకే జాతీయ స్థాయి లేదా రాష్ట్ర స్థాయిలో అయినా, స్థానికంగా అయినా ఎన్నికలు వచ్చినప్పుడు ఓటు వేసే అవకాశాన్ని వదులుకోకుండా ఉండడం మనందరి విధి. అందరిలోనూ స్ఫూర్తిని నింపడానికి ప్రత్యేకంగా 18 సంవత్సరాలు నిండుతున్న వారిని చైతన్యవంతం చేసేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రతీ ఏడాది నవంబర్ 26వ తేదీన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే విషయం మనం ఆలోచించాలి. ఆ రకంగా తొలి సారి ఓటర్లవుతున్న వారికి తాము విద్యార్థులే కాదు...జాతి నిర్మాణంలో క్రియాశీల భాగస్వాములం అన్న భావం ఏర్పడుతుంది.

బాధ్యత, ఆత్మగౌరవ భావంతో స్ఫూర్తిని నింపినట్టయితే వారు జీవిత కాలం ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి ఉంటారు. ఈ కట్టుబాటే బలమైన జాతికి పునాది.

ఈ గొప్ప జాతి పౌరులుగా మనపై గల విధులు నిర్వర్తించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడతామన్న ప్రతిజ్ఞను రాజ్యాంగ దినోత్సవం రోజున మనందరం పునరుద్ఘాటించాలి. అలా చేయడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్‌కు అంటే అభివృద్ధి చెందిన, సాధికార జాతి నిర్మాణానికి మనందరం అర్థవంతమైన వాటా అందించిన వారవుతాం.

**మీ,**

**నరేంద్ర మోదీ**

## పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ విగ్రహావిష్కరణ గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ రాజ్యాంగ దినోత్సవానికే ఒక గొప్ప గౌరవమని అభివర్ణించారు. డాక్టర్ అంబేద్కర్‌కు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రకు ఇది అసలైన నివాళి అన్నారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు అసంఖ్యాకమైన ప్రజలకు, ఆశలకు బలం అని చెప్పారు.

## పిఎంఓ వద్ద రాజ్యాంగ పీఠిక పఠనం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ పీఠికను చదివారు. రాజ్యాంగ పీఠిక పఠనం కార్యక్రమంలో సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వారిలో ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ పి.కె.మిశ్రా, ప్రధానమంత్రి రెండో ప్రధాన కార్యదర్శి శ్రీ శక్తికాంత దాస్, ప్రధానమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ తరుణ్ కపూర్, అతిశ్ చంద్ర, ప్రధానమంత్రి కార్యాలయంలోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల విజన్‌ను గుర్తు చేశారు. రాజ్యాంగ ఆదర్శాలను పటిష్ఠం చేయాల్సిన ఉమ్మడి బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. మానవాళి ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛకు రాజ్యాంగం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని ప్రధానమంత్రి మోదీ నొక్కి చెప్పారు. రాజ్యాంగం పౌరులను సాధికారం చేస్తూనే మనపై గల విలువలను కూడా గుర్తు చేసిందన్నారు. ఆ విలువలను మనందరం సంపూర్ణ నిజాయతీ, కట్టుబాటుతో పాటించాలని సూచించారు. శక్తిమంతం, పటిష్ఠం అయిన ప్రజాస్వామ్యానికి ఈ విధులే పునాది అని ఆయన నొక్కి చెప్పారు. జాతి సంకల్పాన్ని ప్రధానమంత్రి మోదీ గుర్తు చేస్తూ పౌరులు తమ చర్యల ద్వారా రాజ్యాంగ విలువలను పటిష్ఠం చేయాలని; తద్వారా దేశ పురోగతికి, ఐక్యతకు తమ వంతు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, తెలుగు, ఒరియా, అస్సామీ వంటి 9 భాషల్లో అనువాదం చేసిన రాజ్యాంగ ప్రతులను విడుదల చేశారు. అలాగే పవిత్రమైన రాజ్యాంగ సూత్రాల పట్ల ప్రగాఢ నమ్మకాన్ని, ప్రజాస్వామిక విలువల పరిరక్షణ పట్ల కట్టుబాటును ప్రకటిస్తూ ఆ సమావేశంలో పాల్గొన్న వారందరితోనూ రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించారు. ●



*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

ముఖపత్ర కథనం

సాంస్కృతిక పునరుజ్జీవనం

ధర్మ ధ్వజారోహణంతో శ్రీరాముని ఆలయ నిర్మాణం సంపూర్ణం

## శతాబ్దాల నాటి

# విశ్వాస స్వప్నం సాకారం





*దేశ చరిత్రలో సుస్థిర సాఫల్య శకానికి నాంది పలికిన సంవత్సరంగా 2024 నిలుస్తుంది. దేశ చరిత్రలో ఆరు దశాబ్దాల అనంతరం దృఢమైన ప్రజా విశ్వాసంతో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడమే ఇందుకు కారణం. ఈ నమ్మకానికి అనంత అధ్యాయంగా మహాకుంభ మేళా వంటి ఆధ్యాత్మిక సమ్మేళనంతో 2025 మొదలైంది. అనేక రికార్డులు సృష్టిస్తూ అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ పావన ధర్మధ్వజ ప్రతిష్ఠతో ఈ అద్భుత సాంస్కృతిక సంవత్సరం ముగిసింది. శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆలయ నిర్మాణ సంపూర్తికి ఈ కార్యక్రమం ఒక ప్రతీక. గడచిన 11 ఏళ్లుగా దేశ సమగ్రాభివృద్ధిలో సాంస్కృతిక వారసత్వ పునరుజ్జీవనం ఉత్ప్రేరక పాత్ర పోషించిందనడానికి 140 కోట్ల మంది ప్రజలే ప్రత్యక్ష సాక్షులు.*

**అమృత కాలంలో వికసిత భారత్ స్వప్న సాకారానికి కృషి చేస్తున్న దేశం- తన ప్రతిష్ఠకు, సాంస్కృతిక వారసత్వానికి సరికొత్త వైభవం తెస్తున్న తీరును ఈ సంవత్సరాంతపు సంచికలో తెలుసుకుందాం....**



ఈ పతాకం ఓ పోరాట గాథకు సజీవ రూపం.. ఈ పతాకం మూర్తీభవించిన శతాబ్దాల ప్రతిష్టాత్మక కలలకు ప్రతిబింబం.. ఈ పతాకం సాధు పుంగవుల ఆధ్యాత్మిక సాధన, సార్థక సామాజిక భాగస్వామ్యానికి అత్యున్నత రూపం. ఇది మన గత వైభవ పునరుద్ధరణ.. మన ప్రతిష్ఠకు పునరుజ్జీవనం.. సగర్వ నాగరికతా పునరుజ్జీవనం. ఈ ధ్వజారోహణం మానవాళి ఆత్మ సాక్షాత్కారం.. అపరాజిత సత్యం... విశ్వాస అమరత్వం.. సాంస్కృతిక పునరుజ్జీవన పునరుద్ఘాటన. అంతిమంగా... కొన్నేళ్ల అవిశ్రాంత కృషితో శతాబ్దాల నిరీక్షణ ఫలించి, భారత అమర తరం ధన్యమైందనడం వాస్తవం. అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమిలో మహత్తర రామాలయ నిర్మాణం పూర్తి కావడాన్ని దేశంలోని 140 కోట్లమంది ప్రజలు చూశారు. సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు లేదా ప్రాచీన స్మారక చిహ్నాలలో ప్రతి ఒక్కటీ సాంస్కృతిక పునరుజ్జీవన నవ పోకడకు సాక్షులుగా మారాయి. మన సాంస్కృతిక వారసత్వంతో ముడిపడిన ఆధ్యాత్మిక ప్రదేశాలను విదేశీ దురాక్రమణదారులు నాశనం చేయడాన్ని దేశంలోని ఒక తరం యావత్తూ ప్రత్యక్షంగా చూసింది. స్వాతంత్ర్యం తర్వాత వాటిపై అంతులేని నిర్లక్ష్యానికి కూడా ఆ తరం సాక్షిగా నిలిచింది. ఏ దేశం విజయాన్నైనా దాని సాంస్కృతిక వైభవం నిర్ణయిస్తుందని విశ్వసించిన రోజులలోనే నెలకొన్న దుస్థితి ఇది. ఏమైతేనేం... 2024 జనవరి 22న అయోధ్యలో శ్రీరామ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రతి ఒక్కరి మదిలో గర్వం నింపింది. అటుపైన కేవలం 22 నెలల్లోనే... అంటే– 2025 నవంబరు 25న ధర్మ ధ్వజారోహణం (పతాకావిష్కరణ) శ్రీరాముని జన్మస్థలంలో ఆలయ నిర్మాణ పూర్తికి ప్రతీకగా నిలిచింది. శతాబ్దాల తర్వాత కాల చక్ర భ్రమణం మళ్లీ మొదలైంది. వికసిత భారత్ సంకల్ప సాకార సందేశాన్ని అయోధ్యలో శ్రీరాముని ఆలయ నిర్మాణం ఈ విధంగా ప్రస్ఫుటం చేసింది. “రాముడంటే– వ్యక్తి కాదు.. మూర్తిమత్వం.. క్రమశిక్షణ.. దిశ.”

***“భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలంటే, సమాజ సాధికారత సిద్ధించాలంటే- ప్రతి ఒక్కరిలో రామ చైతన్యం మూర్తిమంతమై మనందరి హృదయాల్లో ప్రతిష్ఠితం కావాలి.”***

అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలనే భారత్ సంకల్పంలో సాంస్కృతిక వారసత్వం ఓ కీలక అధ్యాయమన్నది



**పవిత్ర పతాకం 161 అడుగుల ఎత్తున శిఖర స్థానాన ప్రతిష్ఠితం**

| | |
|---|---|
| పరిమాణం | 22 x 11 అడుగులు |
| వస్త్రం | పూర్తి స్వదేశీ, పారాచూట్ శ్రేణి |
| పతాక చిహ్నం | శ్రీరాముని సూర్యవంశ ముద్ర- సూర్యుడు, ఓం, దేవకాంచన వృక్షం |
| పతాక వర్ణం | ప్రాథమికంగా కాషాయం |

# శ్రీ రామ జన్మభూమి ఆలయ శిఖరంపై
# 2025 నవంబరు 25న ధర్మ ధ్వజరోహణంతో నిర్మాణం సంపూర్ణం

## శ్రీ రామ జన్మభూమి ఆలయానికి 392 స్తంభాలు... 44 ప్రవేశ ద్వారాలు



**57,400**
చదరపు అడుగులలో శ్రీ రామ జన్మభూమి ఆలయ నిర్మాణం.. మొత్తం విస్తీర్ణం రెండెకరాలు.

- ఇనుము లేదా ఉక్కు వినియోగించకుండా ఆలయ నిర్మాణం. భూమిలోని తేమ నుంచి కట్టడానికి రక్షణ కోసం గ్రానైట్‌తో 21 అడుగుల ఎత్తయిన వేదిక.
- మొత్తం 392 స్తంభాలతో నిర్మితమైన ఈ ఆలయానికి 44 ప్రవేశ ద్వారాలున్నాయి. స్తంభాలు, గోడలపై హిందూ దేవతల శిల్పాలను అద్భుతంగా చెక్కారు.
- అహ్మదాబాద్ వాసి చంద్రకాంత్ సోంపురా సంప్రదాయ నగర నిర్మాణ శైలితో రూపొందించిన ప్రణాళిక ప్రకారం శ్రీ రామ జన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి.
- ఆలయం ఎత్తు 161 అడుగులు... దీనికి 12 తలుపులున్నాయి.
- ఆలయ దిగువ భాగంలోని ప్రధాన గర్భగుడిలో రామ్ లల్లా విగ్రహం ప్రతిష్ఠితమైంది. ఆలయంలోకి సింహద్వారం నుంచి 32 మెట్ల ద్వారా ప్రవేశ మార్గం ఉంటుంది.
- ఈ సముదాయంలో- నృత్య మంటపం, రంగ మంటపం, సభా మంటపం, ప్రార్థన మంటపం, కీర్తన మంటపం సహా పాత శివాలయం, కుబేర శిలపై సీతమ్మ బావి ఉన్నాయి.

## అయోధ్యలోని శ్రీరామ ఆలయం ఒకే భారత్ - శ్రేష్ఠ భారత్‌కు ప్రతీక

*వనరుల కోసం ఇతరత్రా మూలాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధ రీతిలో రామాలయం నిర్మితమైంది. ఇందుకోసం ఉపయోగించిన రాయి, కలప, ఇత్తడి సహా అన్ని రకాల సామగ్రిని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించారు. కాబట్టే, శ్రీరామ జన్మభూమి ఆలయం 'ఒకే భారత్ – శ్రేష్ఠ భారత్'కు ప్రతీకగా రూపొందింది.*

- రాజస్థాన్ నుంచి గులాబీ రంగు ఇసుకరాయి.. తెలంగాణ, కర్ణాటకల నుంచి గ్రానైట్ రాళ్లను తెచ్చారు.
- దేశవ్యాప్తంగాగల ఆరితేరిన కళాకారులు శిల్పాలు చెక్కారు.
- మహారాష్ట్ర నుంచి అత్యుత్తమ నాణ్యతగల టేకు కలపను, హైదరాబాద్ నుంచి అత్యంత సుందరంగా చేతితో చెక్కిన కలప తలుపులను తెచ్చారు.
- ఇత్తడి సామగ్రిని ఉత్తర ప్రదేశ్ నుంచి, 42 ఘంటలను తమిళనాడు నుంచి తెచ్చారు.

## పూర్తి భారతీయ సంప్రదాయం... స్వదేశీ సాంకేతికతతో ఆలయ నిర్మాణం

భారతీయ సంస్కృతీ వారసత్వ ప్రతీకగా నిర్మించిన శ్రీ రామాలయంతోపాటు అయోధ్య నగరాభివృద్ధి ప్రణాళికలు ఆరోగ్యకర ప్రజా భాగస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేస్తాయి. శతాబ్దాల నిరీక్షణ తర్వాత రామ జన్మభూమిలో నిర్మితమైన ఈ ఆలయం మానవాళికి వర్తమానంలోనేగాక భవిష్యత్తులోనూ మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సందేశం సుస్పష్టం: రామాలయ నిర్మాణం పూర్తయింది.. దేశ ప్రజలు సహా భారత్‌లో పర్యటించే విదేశీయులందరూ కచ్చితంగా అయోధ్య సందర్శనాసక్తి చూపుతారు.

## దాదాపు 500 సంవత్సరాల సంఘర్షణ: స్వతంత్ర భారత్‌లో అత్యంత భారీ ఉద్యమం

- రామ జన్మభూమి తొలి వ్యాజ్యం 1853 నాటిది.
- స్వాతంత్ర్యానంతరం 1949 డిసెంబరు 22-23న రాత్రి వివాదాస్పద కట్టడంలో రామ్ లల్లా విగ్రహాన్ని కనుగొన్నారు.
- అటుపైన 1950లో ఫైజాబాద్ సివిల్ కోర్టులో 2 పిటిషన్లు దాఖలయ్యాయి..
- కోర్టు ఆదేశాల మేరకు 1986 ఫిబ్రవరి 1న వివాదాస్పద కట్టడం తాళాలు తెరిచారు.
- వివాదాస్పద కట్టడాన్ని 1992 డిసెంబరు 6న కరసేవకులు కూల్చివేశారు.
- అలహాబాద్ హైకోర్టు 2010 సెప్టెంబరు 30న వివాదాస్పద భూమిని సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖాడా, 'రామ్ లల్లా విరాజ్‌మాన్' ప్రాతినిధ్యం వహిస్తున్న కక్షిదారుల మధ్య 3 భాగాలుగా విభజించాలని ఆదేశించింది. దీనిపై వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
- సుప్రీంకోర్టు 2019 నవంబరు 9న ఈ వివాదాస్పద భూమిని హిందువుల పరం చేస్తూ, మసీదు కోసం 5 ఎకరాల భూమి కేటాయించింది.
- అనంతరం 2020 ఫిబ్రవరి 5న శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ధర్మకర్తల మండలి ఏర్పాటైంది.
- శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ 2020 ఆగస్టు 5న శంకుస్థాపన చేశారు.
- ఆలయ నిర్మాణం పూర్తయ్యాక 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరామ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు.
- ఆధ్యాత్మిక ప్రాధాన్యంగల పతాకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 నవంబరు 25న ఆవిష్కరించడంతో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం సంపూర్ణమైంది.



వాస్తవం. జాతీయ ఐక్యత, పౌర కర్తవ్యాల మధ్య పటిష్ఠ అనుసంధాన శక్తి ఈ వారసత్వమే. ఇది దేశాన్నేగాక యావత్ ప్రపంచాన్ని ఏకం చేస్తుంది. సాంస్కృతిక వారసత్వంపై గర్వించే ఈ దృక్కోణంతోనే భారత్ 11 ఏళ్లుగా తన ఉజ్వల, అద్భుత చరిత్రలో వినూత్న కోణాలను ఆవిష్కరిస్తోంది. అభివృద్ధి–వారసత్వ సమ్మేళనంతో ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆ మేరకు సాంస్కృతిక వారసత్వ అభివృద్ధి లక్ష్యంగా ఓ సమగ్ర దార్శనికతను సాకారం చేసింది. ఈ కృషిలో అయోధ్య శ్రీ రామాలయ నిర్మాణం సహా ధ్వజారోహణ వేడుక ఒక ముఖ్యమైన అధ్యాయం. కాశీ విశ్వనాథ క్షేత్రం నుంచి శ్రీ కేదార్‌నాథ్ క్షేత్రం దాకా.. మహాకాల్ నుంచి మహాలోక్ వరకూ.. ఒకనాడు ఉదాసీనతకు గురైన భక్తివిశ్వాస క్షేత్రాల వైభవ పునరుద్ధరణ సాధ్యమైంది. సమగ్ర కృషితో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్న తీరును దేశం నేడు ప్రత్యక్షంగా చూస్తోంది.

### ధ్వజారోహణం: నవ శకారంభ సూచిక

శ్రీ రామ జన్మభూమి ఆలయ శిఖరాగ్రాన ధ్వజారోహణంతో 2025 నవంబరు 25వ తేదీ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖితమైంది. ధర్మధ్వజ పునఃస్థాపన అయోధ్యను పూర్తిస్థాయిలో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దింది. శ్రీరామ దివ్యాలయ నిర్మాణానికి 2024 జనవరి 22న శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 2025 నవంబరు 25న నిర్వహించిన ఈ క్రతువుతో ఒక యజ్ఞం పూర్తి కావడమేగాక ఓ నవ శకానికి పునాది పడింది. ఒక సాంస్కృతిక వేడుక అయిన ఆలయ నిర్మాణ పూర్తికి, జాతీయ ఐక్యతలో కొత్త అధ్యాయానికి ఈ ధ్వజారోహణం నాంది పలికింది. ఇది కేలెండరులో ఒక తేదీ

## రాముడంటే ఆదర్శం.. రాముడంటే గౌరవం.. రాముడంటే అత్యున్నత వ్యక్తిత్వం

*ఈ రోజున యావద్భారతంలో... ఆ మాటకొస్తే ప్రపంచమంతటా రామ నామం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి రామ భక్తుడి హృదయం ఈ క్షణాన అనంత సంతృప్తి, అపార కృతజ్ఞత, అసమాన అతీంద్రియానందంతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో నవంబరు 25న అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ధ్వజారోహణ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం ముఖ్యాంశాలను చదువుదాం....*





- **శతాబ్దాల నాటి సంకల్ప సాకారం:** భారత సాంస్కృతిక చైతన్యంలో మరో కీలక మలుపును అయోధ్య నగరం ఇవాళ చూస్తోంది. శతాబ్దాల నాటి గాయాలు నయమవుతూ... ఆవేదన అంతమవుతుండగా, ఉక్కు సంకల్పం నేడు సంపూర్ణంగా సాకారమైంది. అర్ధ శతాబ్దంపాటు రగిలిన యజ్ఞ జ్వాలలో పూర్ణాహుతి సమర్పణను ఈ రోజు సూచిస్తోంది. విశ్వాసం పరంగా అచంచల స్ఫూర్తిని క్షణమైనా చెక్కుచెదరకుండా నిలిపిన యజ్ఞమిది.
- **ఈ ఆలయం పోరాట స్మారక చిహ్నం:** శ్రీరాముని అత్యంత దివ్య-భవ్య ఆలయంలో గర్భాలయ అనంత శక్తి, శ్రీరామ వంశ దివ్య వైభవం ఈ ధర్మధ్వజం రూపంలో ఆవిష్కృతమైంది. ఈ పతాకం ఒక సంకల్పం.. ఈ పతాకం ఒక విజయం.. ఈ పతాకం ఓ పోరాట గాథకు సజీవ రూపం.. ఈ పతాకం మూర్తీభవించిన శతాబ్దాల ప్రతిష్టాత్మక కలలకు ప్రతిబింబం.. ఈ పతాకం సాధు పుంగవుల ఆధ్యాత్మిక సాధనకు, సార్థక సామాజిక భాగస్వామ్యానికి అత్యున్నత రూపం.
- **ఆదర్శాలు సత్ప్రవర్తనగా మారే పవిత్ర భూమి:** ఉత్తమాదర్శాలు సత్ప్రవర్తనగా రూపాంతరం చెందే పవిత్ర భూమి అయోధ్య. శ్రీరాముడు తన జీవన ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన నగరమిది. సామాజిక శక్తి-విలువలతో ఒక వ్యక్తి ఉత్తమ పురుషుడు కాగలడని ప్రపంచానికి చాటిన నగరమిది. శ్రీరాముడు అయోధ్య నుంచి వనవాసానికి వెడలిన సమయాన ఆయన యువరాజు. కానీ, మర్యాద పురుషోత్తముడై మరలి వచ్చాడు. వశిష్ఠ మహర్షి జ్ఞానం, విశ్వామిత్ర మహర్షి దీక్ష, అగస్త్య మహర్షి మార్గనిర్దేశం, నిషాదరాజుతో మైత్రి, శబరి మాత ప్రేమ, భక్త హనుమాన్ అంకితభావం సహా అసంఖ్యాక జన సమూహంతో మెలగడం వంటివి ఆయనలో రూపాంతరీకరణకు దోహదం చేసిన అంశాలు.
- **శ్రీరామ భగవానుడితో దేశ సంకల్ప అనుసంధానం:** రామ్ లల్లా చారిత్రక ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా దేశ సంకల్పం గురించి నేను రాముడితో చర్చించాను. రాబోయే వెయ్యేళ్లపాటు నిలిచే భారతదేశానికి పునాదిని బలోపేతం చేయాలని ఆయనకు విన్నవించాను. వర్తమానం గురించి మాత్రమే ఆలోచించడం భవిష్యత్తరాలకు అన్యాయం చేయడమేనని మనం గుర్తుంచుకోవాలి. కాబట్టి, నేటి తరంతోపాటు భావితరంపైనా దృష్టి సారించాలి. ఎందుకంటే- మన మనుగడతో నిమిత్తం లేకుండా దేశం సాగిపోతూనే ఉంటుంది. మరణం మానవులకేగానీ, ఈ పవిత్ర భూమాతకు కాదు.
- **శ్రీరాముడి వ్యక్తిత్వ అనుసరణ అవశ్యం:** మనదో శక్తిమంతమైన సమాజం గనుక రాబోయే దశాబ్దాలు, శతాబ్దాలను గమనంలో ఉంచుకుంటూ దార్శనికతతో వ్యవహరించాలి. రాముడి నుంచి మనం గ్రహించాల్సిన అంశాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. తొలుత ఆయన వ్యక్తిత్వాన్ని అవగతం చేసుకుని, ఆ సత్ప్రవర్తనను అనుసరించాలి. రాముడంటే ఆదర్శం.. రాముడంటే గౌరవం.. రాముడంటే అత్యున్నత వ్యక్తిత్వం అని మనం సదా గుర్తుంచుకోవాలి.
- **బానిస మనస్తత్వం నుంచి విముక్తి:** మన వారసత్వంపై గర్వించడమే కాకుండా మనమంతా బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా విముక్తులం కావడం మరొక కీలకాంశం. ఎన్నడో 190 ఏళ్ల కిందట... 1835లో మెకాలే అనే ఆంగ్లేయుడు భారత మూలాలను పెకలించేందుకు బీజం వేశాడు. అంటే మన దేశంలో... మనందరి మానసిక బానిసత్వానికి పునాది వేశాడు. ఇప్పుడు మరో పదేళ్లు గడిస్తే... అంటే- 2035 నాటికి సదరు అపవిత్ర సంఘటనకు 200 ఏళ్లు పూర్తవుతాయి. అయితే, కొన్ని రోజుల కిందట నేనొక కార్యక్రమంలో మాట్లాడిన సందర్భంగా- రాబోయే పదేళ్లలో దేశాన్ని బానిస మనస్తత్వం నుంచి విముక్తం చేసే లక్ష్యంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చాను.
- **వికసిత భారత్ స్వప్నం:** మానసిక బానిసత్వం నుంచి మరో పదేళ్లలో సంపూర్ణ స్వేచ్ఛ సాధించాలని మనం సంకల్పిస్తే, ఆ జ్వాల రగుల్కొని... విశ్వాసం ఇనుమడిస్తుంది. తద్వారా 2047 నాటికి వికసిత భారత్ స్వప్న సాకారాన్ని ఏ శక్తీ అడ్డుకోజాలదు. కాబట్టి, జాతిని పీకల్లోతు బానిసత్వంలో ముంచిన మెకాలే ఆనవాళ్లను మట్టిలో కలిపితేనే మరో వెయ్యేళ్ల దాకా భారత్ పునాది పటిష్ఠంగా ఉంటుంది.

**జై సియారామ్!**



“

**ఇది రాముడి రూపంలోగల జాతీయ చైతన్య నిలయం. రాముడు భారత దేశ విశ్వాసం.. పునాది.. దృక్పథం.. చట్టం.. చైతన్యం.. ప్రతిష్ఠ.. గర్వం.**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

*(అయోధ్యలో 2024 జనవరి 22న రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా)*

కాదు.. నవ శకానికి శ్రీకారం. ఈ ధర్మధ్వజం ప్రాచీన సంప్రదాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సమ్మేళనం. దీనిపై శ్రీరాముని తేజస్సును, శౌర్యాన్ని సూచిస్తూ సూర్యుడు ప్రకాశిస్తుంటాడు. దేవకాంచన (కోవిదార్) వృక్ష చిత్రంతోపాటు ఓంకారం లిఖితమైంది. గౌరవం, ఐక్యత, సాంస్కృతిక వారసత్వం కొనసాగింపు సందేశాన్ని ఈ పవిత్ర కాషాయ వర్ణ పతాకం వెల్లడిస్తుంది. ఇది రామరాజ్య ఆదర్శాలను ప్రతిబింబిస్తుంది. దేవకాంచన వృక్షం శ్రీరాముని వంశ చిహ్నం. ఈ పతాకం పూర్తి స్వదేశీ సరంజామాతో తయారైంది... మూడు పొరలుగల పతాక వస్త్రం తీక్షణ సూర్యకాంతి, జడివాన, బలమైన గాలుల సమయంలోనూ స్థిరంగా నిలుస్తుంది. దీని అంచులకు స్వర్ణ వస్త్రం కుట్టారు. పతాకంపైగల ప్రతి రేఖను, వర్ణాన్ని సంప్రదాయ పద్ధతిలో ప్రస్ఫుటంగా కనిపించేలా రూపుదిద్దారు. ప్రత్యేక బాల్‌బేరింగ్ బంతిని మోసే అరతో ధ్వజస్తంభం పీఠాన్ని రూపొందించారు. ఇది 360 డిగ్రీల కోణంలో తిరుగుతూ, బలమైన గాలులు వీచినా పతాకం రెపరెపలాడుతూ కనువిందు చేస్తుంది. పతాకం నాణ్యతపై అంచనా కోసం సైన్యం సహాయం కూడా తీసుకున్నారు. సైన్యంలో జెండాకు సదా ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. అదొక గుర్తింపు మాత్రమేగాక స్ఫూర్తి, ధైర్యం, అంకితభావాలకు చిహ్నమని చరిత్ర చెబుతుంది. ఇది కేవలం సంప్రదాయానికి పరిమితం కాదు... 500 ఏళ్ల కిందటి శ్రీరామ ఆలయ నిర్మాణ ప్రస్థాన గమ్యం. సనాతన సంప్రదాయంలో ఆలయ శిఖరాగ్రాన పతాకం ఎగురవేసినపుడే నిర్మాణం సంపూర్ణ స్వరూపం సంతరించుకున్నట్లు పరిగణిస్తారు. అందుకే, శ్రీరామ జన్మభూమి ఆలయం





## శ్రీ కేదార్‌నాథ్ క్షేత్రం పునరాభివృద్ధి

*ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ జిల్లాలో 11,968 అడుగుల ఎత్తునగల 12 పవిత్ర జ్యోతిర్లింగాలలో శ్రీ కేదారనాథ్ ఒకటి. ఈ ఆలయం ఏటా దాదాపు 6 నుంచి 7 నెలలపాటు... అక్షయ తృతీయ (ఏప్రిల్–మే) నుంచి దీపావళి (అక్టోబరు–నవంబరు) వరకు తెరచి ఉంటుంది.*

- ఈ క్షేత్రం 2013 విపత్తు సమయంలో తీవ్రంగా ధ్వంసమైంది. ఆలయ సముదాయంలో గల అనేక భవనాలు దెబ్బతిన్నాయి.

**₹1,300 కోట్లతో చతుఃక్షేత్ర దివ్య తీర్థయాత్ర కోసం కేదార్‌నాథ్-బద్రీనాథ్ పునర్నిర్మాణం పూర్తి చేశారు.**

- కేదారనాథ్ క్షేత్ర ఆధ్యాత్మిక వైభవం, దివ్య స్వరూప పునరుద్ధరణ దిశగా 2017లో ‘శ్రీ కేదార్‌నాథ్ క్షేత్ర పునర్నిర్మాణ ప్రణాళిక’ను ప్రధానమంత్రి మోదీ రూపుదిద్దారు.
- ఇందులో భాగంగా సుమారు 30,000 టన్నుల శిథిలాలను తొలగించడంతోపాటు 840 అడుగుల పొడవున మెట్లతో ఆలయ కారిడార్‌ను నిర్మించారు.
- క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం రెండు నదుల సంగమం వద్ద స్థానికంగా లభించే రాతితో మంటపం నిర్మించారు.
- దెబ్బతిన్న శ్రీ ఆదిగురు శంకరాచార్య సమాధి పునర్నిర్మాణం సహా 12 అడుగుల విగ్రహాన్ని ప్రధానమంత్రి మోదీ ఆవిష్కరించారు.
- కేదారనాథ్ క్షేత్రంలోగల ధ్యాన గుహలో 2021 నవంబరులో



ప్రధానమంత్రి మోదీ 17 గంటలు ధ్యానంలో గడిపిన నేపథ్యంలో ఇప్పుడది భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

- భక్తుల స్నానాదికాలు, ఆధ్యాత్మిక క్రతువుల నిర్వహణ సౌలభ్యం కోసం మందాకిని, సరస్వతి నదుల తీరాన ఒక పెద్ద సంగమ స్నానఘట్టం నిర్మించారు.
- ప్రత్యేకించి చార్‌ధామ్ ఫైబర్ అనుసంధానం కోసం భారత 2,00,000వ 5జి కేంద్రాన్ని గంగోత్రిలో ప్రారంభించారు.
- కేదారనాథ్-మానస్‌ఖండ్ సంధానం దిశగానూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేదారనాథ్, బద్రీనాథ్ వచ్చే సందర్శకులు జగేశ్వర్ ధామ్, ఆది కైలాస్, ఓం పర్వతాలను సులభంగా చేరుకోగలిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
- గౌరీకుండ్-కేదారనాథ్, గోవింద్ ఘాట్-హేమకుండ్ సాహిబ్ రోప్‌వేలకు శంకుస్థాపన చేయడంతో ఉత్తరాఖండ్ ప్రగతికి ఈ ప్రాజెక్టులు నవ్యోత్తేజమిస్తున్నాయి.
- రుద్రప్రయాగ నుంచి గౌరీకుండ్ మధ్య జాతీయ రహదారి-107 పరిధిలో తరచూ కొండచరియలు విరిగిపడటం, ప్రవాహంలో మునిగిపోవడం వంటి సంఘటనల నుంచి రక్షణ కోసం 17 ప్రదేశాల్లో ₹357 కోట్లతో పనులు చేపట్టారు.
- రిషీకేశ్-కర్ణప్రయాగ మధ్య 125 కిలోమీటర్ల కొత్త రైలు మార్గం దేశ రాజధానితో దేవప్రయాగ, కర్ణప్రయాగ వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం కల్పిస్తుంది.
- శ్రీ కేదారనాథుని దర్శనం కోసం 2025లో దాదాపు 17 లక్షల మంది భక్తులు వచ్చారు.
- చార్‌ధామ్ యాత్రికుల రికార్డు 2014కు ముందు 24 లక్షలు కాగా, 2024-25లో రమారమి 55 లక్షలకు పెరిగింది.



## సుసంపన్న సిక్కు మత సంస్కృతిని గౌరవించే కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్

*మన వారసత్వం, సంస్కృతి ప్రతిష్ఠను ఇనుమడింపజేయడం సహా వాటినుంచి జ్ఞానార్జన దిశగా గత 11 ఏళ్లుగా అనేక కీలక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ గురు తేగ్ బహాదూర్ 400వ జయంతి (ప్రకాష్ పర్వ్), శ్రీ గురు నానక్ దేవ్ 550వ జయంతి, శ్రీ గురు గోవింద్ సింగ్ 350వ జయంతి వంటి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. అలాగే లంగర్ (సామూహిక వంట-భోజనశాల)పై వస్తుసేవల పన్ను తొలగింపు, కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్ నిర్మాణం, సుల్తాన్‌పూర్ లోధీని వారసత్వ నగరంగా ప్రకటించడం, బ్రిటిష్ విశ్వవిద్యాలయంలో శ్రీ గురు నానక్ పీఠం ఏర్పాటు, గురు గ్రంథ్ సాహిబ్ నకళ్లను ఆఫ్ఘనిస్తాన్ నుంచి భారత్‌కు తిరిగి తేవడం, సిక్కు యాత్రికులకు పాక్ ప్రయాణ సౌలభ్యం కల్పన సహా సాహిబ్‌జాదాల త్యాగ సంస్మరణలో భాగంగా ఏటా డిసెంబరు 26న వీర బాలల దినోత్సవ నిర్వహణను కూడా ప్రారంభించారు.*

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబరు 9న గురుదాస్‌పూర్‌లోని డేరా బాబా నానక్ వద్ద కర్తార్‌పూర్ కారిడార్ తనిఖీ కేంద్రం నుంచి తొలి యాత్రిక బృందాన్ని సాగనంపారు.
- అంతకుముందు కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్ ద్వారా పాకిస్థాన్‌లోని నరోవాల్‌లోగల కర్తార్‌పూర్ గురుద్వారా దర్బార్ సాహిబ్‌కు యాత్రికుల రాకపోకల ఒప్పందంపై భారత్-పాక్ 2019 అక్టోబరు 24న సంతకం చేశాయి.
- ఈ కారిడార్ ప్రారంభమైన నాటినుంచి 2023 డిసెంబరు దాకా 2,30,000 మంది గురుద్వారా శ్రీ దర్బార్ సాహిబ్‌ను సందర్శించారు.

**₹120** **కోట్లతో డేరా బాబా నానక్‌ను అమృత్‌సర్-గురుదాస్‌పూర్ హైవేతో అనుసంధానించే నాలుగు వరుసలతో 4.2 కిలోమీటర్ల పొడవైన రహదారి నిర్మించారు.**





**“**

**ఓర్చా రాజారాముడి నుంచి రామేశ్వరంలో భక్త రాముడి దాకా... శబరి అతిథి రాముడి నుంచి మిథిలకు అల్లుడైన రాముడి వరకూ... దేశంలో ప్రతి ఇంటా, ప్రతి భారతీయుడి హృదయంలో... భారతదేశం అణువణువునా శ్రీరామ భగవానుడు నిండి ఉన్నాడు.**

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

శిఖరంపై రెపరెపలాడే కాషాయ పతాకం నేడు శతాబ్దాలుగా అశేష ప్రజానీకం ఎదురుచూస్తున్న విప్లవాత్మక మార్పు సందేశాన్నిస్తోంది. అంతేకాదు... రాబోయే అనేక శతాబ్దాలపాటు భారతీయత ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తుంది.

### పునరుద్ధరణ అనంతరం అయోధ్యకు దివ్య-భవ్య రూపం

భారత్‌ను 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడంలో మన వారసత్వ ప్రతిష్ఠపై గర్వం, ప్రగతి ప్రస్థానంలో అవిరళ కృషి రెండు మూలస్తంభాలు. ఈ దృక్కోణంతోనే అయోధ్య నగర రూపాంతరీకరణ కోసం ₹వేల కోట్లతో చేపట్టిన అనేక కొత్త ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రహదారులన్నీ మెరుగుపడగా- కూడళ్లను, స్నానఘట్టాలను అందంగా తీర్చిదిద్దారు. వీటితోపాటు మరిన్ని ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కొనసాగుతోంది. మొత్తంమీద- అయోధ్య నగరాభివృద్ధి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తోంది.

ప్రధాన ఆలయం, మహాశివునికి ప్రత్యేకించిన 6 ఆలయాలు సహా గణేశ, హనుమంత, సూర్య, భగవతి, అన్నపూర్ణ, శేషావతార ఆలయాల నిర్మాణం కూడా పూర్తయింది.

ఈ ఆలయ శిఖరాలపై ధ్వజస్తంభాలు, పవిత్ర కలశాలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే సందర్శకుల సౌకర్యాలు, ఇతర సదుపాయాల కల్పన పనులన్నీ పూర్తయ్యాయి. అయోధ్యలో అభివృద్ధి-వారసత్వ సంబంధిత ప్రతి పనికీ శ్రీరాముని జీవన విలువలే స్ఫూర్తి. ఈ నగర వైభవ

### సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై పెరిగిన వ్యయం

- కళా సంస్కృతీ వికాస్ యోజన, మ్యూజియంల అభివృద్ధి, గ్రంథాలయాలు-భాండాగారాల అభివృద్ధి, ప్రపంచ దేశాలతో చర్చలు, అంతర్జాతీయ సహకారం, కళా-సంస్కృతులకు ప్రోత్సాహంతో పాటు విస్తరణ దిశగా జాతీయ రాతప్రతుల కార్యక్రమం వంటి కార్యకలాపాల శతాబ్ది, వార్షికోత్సవ పథకాలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది.
- సాంస్కృతిక మంత్రిత్వ శాఖ బడ్జెట్ 2013-14లో ₹2,164 కోట్ల నుంచి 2025-26లో దాదాపు ₹3,361 కోట్లకు పెరిగింది.
- స్మారక చిహ్నాలు, ప్రాచీనవస్తు జాతీయ కార్యక్రమ ఆరంభం నుంచి 2025 జూలై వరకూ 12,41,349 పురాతన వస్తువులు, 11,406 నిర్మిత వారసత్వ ప్రదేశాలను నమోదు చేసి, ప్రచురించారు.



**655**

**ప్రాచీన వస్తువులను 1976 నుంచి 2025 జూలై వరకు వివిధ దేశాల నుంచి తీసుకురాగా, ఇలా తెచ్చిన వస్తువుల సంఖ్య 2013లో కేవలం 13 మాత్రమే.**

**3,697**

**పురాతన స్మారక చిహ్నాలు, పురావస్తు ప్రదేశాలు సహా అవశేషాలను జాతీయ ప్రాధాన్యం గలవిగా ప్రకటించారు.**

### శ్రీ ఉజ్జయిని మహాకాల్ ఆలయ కారిడార్ పునరుద్ధరణ

- ప్రపంచంలో దక్షిణ దిశన శివలింగం ఉన్నది ఉజ్జయినిలోని మహాకాల్ ఆలయంలో మాత్రమే. అందుకే, భారత్‌లోని 12 జ్యోతిర్లింగాలలో మహాకాలేశ్వర లింగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.
- ఈ కారిడార్ ప్రాజెక్టుతో ఆలయ సముదాయం దాదాపు 7 రెట్లు అదనంగా విస్తరించింది.





- ప్రస్తుత వార్షిక పర్యాటకుల సంఖ్య 1.5 కోట్లు కాగా, దీన్ని రెట్టింపు చేయాలని లక్ష్యనిర్దేశం చేసుకున్నారు..
- 'మహాకాల్ లోక్'కు అద్భుత ప్రవేశ ద్వారంతోపాటు 25 శివగాథలను వివరించే కుడ్యచిత్రాలతో 384 మీటర్ల పొడవైన గోడను నిర్మించారు.
- మహాకాల్ లోక్ ప్రాజెక్ట్ ద్వారా సుందరంగా రూపుదిద్దిన ఈ విశిష్ట ఆధ్యాత్మిక కేంద్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022 అక్టోబరు 11న ప్రారంభించారు.
- మొత్తం 2.5 హెక్టార్లలో విస్తరించిన ఈ ప్రాంగణంలో ఒకవైపు ఫౌంటెన్ సహిత పద్మ సరోవరం, మరోవైపు పరమశివుని భారీ విగ్రహం ఉంటాయి.
- మహాకాల్ మార్గంలో వరుసగా కనిపించే 108 స్తంభాలు శివుని ఆనంద తాండవ రూపాన్ని కళ్లకు కడతాయి. ఈ మార్గం పొడవునా శివగాథను వర్ణించే ఆధ్యాత్మిక శిల్పాలు ఉంటాయి.
- మహాకాల్ లోక్ ప్రాజెక్ట్‌లో వివిధ సౌకర్యాల కల్పన సహా ఈ ప్రాంతం విస్తరణను కూడా అంతర్భాగం చేశారు. ఈ ప్రాంగణం మొత్తాన్నీ కృత్రిమ మేధ పరిజ్ఞానంతో పనిచేసే నిఘా కెమెరాల వ్యవస్థతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ 24 గంటలూ పర్యవేక్షిస్తుంది.

## కామాఖ్య ఆలయ కారిడార్



అస్సాంలోని 6 దేవాలయాల పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా గువహటిలోగల కామాఖ్య ఆలయ ప్రాంగణాన్ని 3,000 చదరపు అడుగుల నుంచి సుమారు 1,00,000 చదరపు అడుగులకు విస్తరించారు.

*శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు గురించి 2020 ఫిబ్రవరి 5న కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటించారు. దళిత సామాజిక వర్గం నుంచి ఒకరికి సభ్యత్వం తప్పనిసరి నిబంధనతో 15 మందితో ధర్మకర్తల మండలిని నియమిస్తున్నట్లు వెల్లడించారు.*

పునరుద్ధరణకు శతాబ్దాల సహనం, త్యాగాలు, తపస్సు అవసరమయ్యాయి. ఈ నేపథ్యంలో 2024 జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ వేడుక అనంతరం దాదాపు ఏడాదిన్నర వ్యవధిలో 45 కోట్ల మందికిపైగా భక్తులు అయోధ్యను సందర్శించారు. మరోవైపు నగర పునర్నిర్మాణంలో భాగంగా దాదాపు ₹50,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. శ్రీ రామ జన్మభూమి ఆలయ నిర్మాణ ప్రాజెక్టు కూడా చరిత్ర సృష్టించింది. ఈ మేరకు భారత జాతీయ భద్రత మండలి అత్యున్నత పురస్కారంతోపాటు బ్రిటిష్ భద్రత మండలి నుంచి 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' అవార్డు అందుకున్న ప్రపంచ తొలి ఆధ్యాత్మిక ప్రాజెక్టుగా నిలిచింది. ఈ ఆలయం భక్తివిశ్వాసాలకు మాత్రమేగాక అంతర్జాతీయ ఇంజనీరింగ్ నైపుణ్యం, భద్రత ప్రమాణాలకు రుజువుగా రూపొందింది. అయోధ్య ఇకమీదట 'ఆలయాలు-భక్తి'కి పరిమితం కాబోదు... సమగ్రాభివృద్ధితో జీవన గమనానికి వెలుగు బాటగా ఈ నగరం మారుతోంది.మతమంటే కేవలం ఆరాధన సంప్రదాయం కాదని, సత్ప్రవర్తన దృక్పథంతోపాటు సమాజానికి పునాది వంటిదని భావితరాలకు ఇది సదా గుర్తుచేస్తూంటుంది.

అయోధ్యకు అత్యాధునిక రైల్వే స్టేషన్‌తోపాటు అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కూడా సమకూరింది. దీంతో అనుసంధానం, పర్యాటకం ద్వారా ఈ ప్రాంతం ప్రయోజనాలు పొందుతోంది. అయోధ్య ప్రగతితో సమాంతరంగా రామాయణ సర్క్యూట్ అభివృద్ధి పనులు సాగుతుండటం వల్ల ఆ ప్రభావం పరిసర ప్రాంతాలకూ విస్తరిస్తోంది. ఈ సాంస్కృతిక అభివృద్ధిలో అనేక సామాజిక-అంతర్జాతీయ అంశాలు కూడా

**“**

**త్రేతాయుగం నాటి అయోధ్య మానవాళికి నైతిక విలువలు నేర్పితే, కలియుగంలో నేటి 21వ శతాబ్దపు అయోధ్య ప్రపంచానికి సరికొత్త అభివృద్ధి నమూనాను అందిస్తోంది. ఆనాడు అయోధ్య గౌరవానికి కేంద్రం కాగా, నేడు ఈ నగరం వికసిత భారత్ సాకారానికి వెన్నుదన్నుగా ఆవిర్భవిస్తోంది. ఈ నేపథ్యంలో దైవిక వైభవం-ఆవిష్కరణల సంగమంగా భవిష్యత్ అయోధ్య రూపొందుతోంది.**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఉన్నాయి. శృంగవరపూర్ క్షేత్రం వద్ద నిషాద రాజు పార్కు నిర్మాణం, 51 అడుగుల ఎత్తయిన రాముడు, నిషాద రాజు కాంస్య విగ్రహాలు సమానత, సామరస్యంపై నిబద్ధత గురించి సార్వజనీన సందేశమిస్తాయి. అయోధ్యలో నిర్మించిన క్వీన్-హో మెమోరియల్ పార్కు భారత-దక్షిణ కొరియా అంతర్జాతీయ, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి ఒక మాధ్యమంగా మారింది. రామాయణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకంపై ప్రభుత్వం తన చొరవను చాటుకుంది.

అయోధ్య విజన్-2047 ప్రణాళిక ఇప్పుడు వేగంగా రూపుదాలుస్తోంది.

అయోధ్య సుస్థిర, సార్వజనీన, ఆధునిక నగరంగా అంతర్జాతీయ గుర్తింపు పొందుతోంది. అనుసంధానం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, పర్యాటక పురోగమనం, స్మార్ట్ సిటీ, సోలార్ సిటీ వంటి కార్యక్రమాలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. మునుపటితో పోలిస్తే అయోధ్య క్షేత్రం సురక్షిత, సౌలభ్య నగరంగా లక్షలాది భక్తులకు నేడు అందుబాటులోకి వచ్చింది. వారసత్వానికి గౌరవంతోపాటు అద్భుత ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో శ్రీరాముని ఈ జన్మభూమి ప్రపంచ పటంలో సాంస్కృతిక రాజధానిగా ఆవిర్భవిస్తోంది.

### అభివృద్ధి - వారసత్వం చెట్టాపట్టాలు

అభివృద్ధి సమున్నత స్థాయికి చేరాలంటే ప్రపంచంలోని

### తమిళనాడులో పంబన్ వంతెన



- తమిళనాడులోని రామేశ్వరం ద్వీపాన్ని ప్రధాన భూభాగంలోని మండపం పట్టణంతో జోడించే పంబన్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 ఏప్రిల్ 6న ప్రారంభించారు. నిట్టనిలువుగా తెరుచుకునే ఈ వంతెన దేశంలోనే మొదటిది కావడం విశేషం.
- దీనికి విశేష సాంస్కృతిక ప్రాధాన్యం కూడా ఉంది. రామాయణం ప్రకారం- రామేశ్వరం సమీపంలోని ధనుష్కోటి వద్ద నుంచి రామసేతును నిర్మించారు. రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో జోడించే ఈ వంతెన ప్రపంచ వేదికపై భారత ఇంజనీరింగ్ ప్రతిభను వేనోళ్ల చాటుతోంది.
- ఓడలు, రైళ్ల నిరంతరాయ రాకపోకలకు కోసం ₹700 కోట్లకుపైగా వ్యయంతో 2.08 కిలోమీటర్ల పొడవున 99 భాగాలుగా దీన్ని నిర్మించారు. ఇందులో 72.5 మీటర్ల పొడవుగల మధ్య భాగాన్ని రెండువైపులా నిట్టనిలువుగా 17 మీటర్ల ఎత్తున తెరుచుకునేలా రూపొందించారు.
- స్టెయిన్‌లెస్ స్టీల్ రీఇన్‌ఫోర్స్‌మెంట్, హై-గ్రేడ్ ప్రొటెక్టివ్ పెయింట్, పూర్తి వెల్డింగ్ జాయింట్లతో రూపొందిన దీర్ఘకాల మన్నికగల ఈ వంతెన నిర్వహణ కూడా సులభం. భవిష్యత్ అవసరాల కోసం రెండు వరుసల రైలు మార్గం నిర్మాణానికి తగినట్లు దీన్ని రూపొందించారు. కఠిన సముద్ర వాతావరణం వల్ల వంతెనకు తుప్పుపట్టకుండా ప్రత్యేక పాలీసిలాక్సేన్ పూత పూశారు.









## కాశ్మీర్‌లోని ఆధ్యాత్మిక ప్రదేశాలకు పూర్వ వైభవం

*కాశ్మీర్ సంబంధిత ఆర్టికల్ 370ని ప్రభుత్వం 2019 ఆగస్టులో రద్దు చేసింది. దీంతోపాటు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే విధానాన్ని అనుసరించింది. దీంతో ఉగ్రవాద ముప్పు నిరోధం సహా శిథిల, నిర్వహణ రహిత ఆధ్యాత్మిక ప్రదేశాల పునరుద్ధరణకు వీలు కలిగింది.*

- స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద పునరుద్ధరణ కోసం ముందుగా 300 ఏళ్లనాటి రఘునాథ ఆలయం, దాల్గేట్‌లోని ఒక చర్చి సహా శ్రీనగర్‌లోని ఒక మసీదును ఎంపిక చేశారు.
- రఘునాథాలయం పూర్వ వైభవం సంతరించుకోవడమేగాక యువతకు వారసత్వ పరిచయ ప్రదర్శనల నిర్వహణకు వేదికగానూ ఉపయోగపడుతోంది.
- గుల్మార్గ్‌లో శివాలయ పునరుద్ధరణ అనంతరం 2021 జూన్‌లో సైన్యం భారీ ప్రారంభోత్సవం నిర్వహించింది.
- అనంత్‌నాగ్ జిల్లాలోని మార్తాండ్ సూర్య దేవాలయంలో 2022 మే నెలలో పూజలు నిర్వహించగా, అంతకుముందు శీతల్‌నాథ్ ఆలయంలో వసంత పంచమి పర్వదినం సందర్భంగా 2021 ఫిబ్రవరి నుంచి పూజాదికాలను ప్రారంభించారు.
- మధ్య కాశ్మీర్‌లోని శ్రీనగర్ నుంచి 27 కిలోమీటర్ల దూరంలోగల ఖీర్ భవానీ ఆలయాన్ని భక్తులు ఏటా సందర్శించి పూజలు నిర్వహిస్తున్నారు.
- కాశ్మీర్ పండితుల ఆధ్యాత్మిక జీవనంలో ఈ ఆలయానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. జ్యేష్ఠ అష్టమి సందర్భంగా 2022లో దాదాపు 18 వేల మంది కాశ్మీర్ పండితులు, ఇతర భక్తులు ఖీర్ భవానీ మాతను దర్శించుకున్నారు.

## బౌద్ధ సర్క్యూట్‌కు విమాన సంధానం

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 అక్టోబర్ 20న ఖుషీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. దీంతో పర్యాటకుల రాకపోకలు పెరగడమేగాక స్థానిక ప్రజానీకానికి మరిన్ని ఉపాధి అవకాశాలు అందివచ్చాయి.*

- ఖుషీనగర్ ఒక అంతర్జాతీయ బౌద్ధ తీర్థయాత్రా కేంద్రం. గౌతమ బుద్ధుడి మహాపరినిర్వాణం ప్రదేశం కావడంతో బౌద్ధ సర్క్యూట్‌లో దీనికి కీలక స్థానముంది. ఇందులో లుంబిని, సారనాథ్, గయాజీ తీర్థయాత్రా ప్రదేశాలున్నాయి.
- బుద్ధునితో ముడిపడిన బౌద్ధ ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం బౌద్ధ సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తోంది. దీనికింద అనుసంధానం, మౌలిక సదుపాయాల కల్పన, రవాణా సదుపాయాలు, సాంస్కృతిక పరిశోధన, వారసత్వం, విద్య, ప్రజావగాహన, కమ్యూనికేషన్, విస్తరణ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది.
- ఖుషీనగర్‌లో విమానాశ్రయ నిర్మాణంవల్ల దేశవిదేశాల నుంచి బౌద్ధ పర్యాటకుల రాకపోకలు పెరిగాయి. ఈ సర్క్యూట్‌లో భాగమైన లుంబిని, బోధ్‌గయ, సారనాథ్, ఖుషీనగర్, శ్రావస్తి, రాజ్‌గిర్, సంకిశా, వైశాలి ప్రాంతాలకు ఇప్పుడు తక్కువ సమయంలోనే చేరుకోవచ్చు.
- బుద్ధుని జన్మస్థలం లుంబినీని సందర్శించిన తొలి భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్రకెక్కారు.



## పంఢర్‌పూర్: పాల్ఖీ మార్గ్‌తో ప్రయాణ సౌలభ్యం

- పంఢర్‌పూర్‌కు రహదారి సంధానం మెరుగు దిశగా నిర్మించిన 223 కిలోమీటర్ల రహదారి ప్రాజెక్టులను 2021 నవంబరు 8న ప్రధాని మోదీ దేశానికి అంకితం చేశారు.
- వీటిలో మహస్వాద్-పిలివ్-పంఢర్‌పూర్, కుర్దువాడి-పంఢర్‌పూర్, పంఢర్‌పూర్-సంగోలా, జాతీయ రహదారి-561ఎ పరిధిలోని తెంభుర్ని-పంఢర్‌పూర్ విభాగం, పంఢర్‌పూర్-మంగళ్వేద-ఉమాది విభాగం రహదారులున్నాయి.
- పంఢర్‌పూర్‌కు యాత్రికుల ప్రయాణ సౌలభ్యం దిశగా శ్రీ సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్ పాల్ఖీ మార్గ్‌లోని 5 విభాగాలు, శ్రీ సంత్ తుకారాం మహారాజ్ పాల్ఖీ మార్గ్‌లోని 3 విభాగాల రహదారులను 4 వరుసలుగా విస్తరించే పనులకు ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేశారు.
- వర్కారీ సంప్రదాయానికి దేశ యువతరంలో మరింత ప్రాచుర్యం దిశగా మా కృషిలో ఇదొక భాగం.

ముఖపత్ర కథనం

సాంస్కృతిక పునరుజ్జీవనం

"

**సాంస్కృతిక వారసత్వమంటే కేవలం చరిత్ర కాదు... అది మానవాళి ఉమ్మడి చైతన్యం. మనం చారిత్రక ప్రదేశాలను సందర్శించినప్పుడల్లా మన దృక్పథం ప్రస్తుత భౌగోళిక-రాజకీయ అంశాలకు అతీతంగా ఉంటుంది.**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఏ దేశమైనా తన వారసత్వాన్ని పరిరక్షించుకోవాలి. మనకు స్ఫూర్తినిచ్చేది... సముచిత మార్గంలో నడిపించేదీ మన వారసత్వమే కాబట్టి, ప్రాచీన-ఆధునిక వారసత్వాలను జోడిస్తూ నేటి భారత్ ముందడుగు వేస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలనే సంకల్ప సాధనలో సాంస్కృతిక వారసత్వం ఓ కీలకాధ్యాయం. ప్రపంచ శాస్త్ర-సాంకేతికతల కూడలిగా ప్రాచీన కాలం నుంచీ భారత్ పరిగణనలోఉంది. అయితే, విదేశీ పాలకుల శకం, వలస రాజ్యాల యుగంలో అనేక ప్రధాన జ్ఞానకేంద్రాలు విధ్వంసానికి గురికాగా, స్వాతంత్ర్యానంతరం వాటిని పునరుద్ధరించలేదు. ఈ 'దేశం', 'ఆ సమయం', 'నాటి పరిస్థితులు' ప్రాముఖ్యం ఏమిటో మన ప్రాచీన పవిత్ర గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి.

ఆధ్యాత్మికతపై విధానంలో గడచిన 11 సంవత్సరాలుగా భారీ, విస్పష్ట మార్పులెన్నిటికో మనమే ప్రత్యక్ష సాక్షులం. భౌగోళిక రాజకీయాల నుంచి విదేశాంగ విధానం దాకా 'భారతీయ చైతన్య' ఏకీకరణ, 'మనం' అనే అంశానికి ఇచ్చిన ప్రాధాన్యం భారత్‌పై ప్రపంచ దృక్పథాన్ని విస్తృతంగా ప్రభావితం చేశాయి. భారత రాజ్యాంగం లిఖిత మూల ప్రతిలోని ప్రాథమిక హక్కుల విభాగంలో రావణ వధ అనంతరం సీతా, లక్ష్మణ సమేతుడై శ్రీరాముడు పుష్పక విమానంలో అయోధ్యకు తిరిగి వస్తున్న చిత్రం కనిపిస్తుంది. ప్రాథమిక హక్కులకు శ్రీరాముడే స్ఫూర్తి అనడానికి ఇదే నిదర్శనం. శ్రీరామ ఆలయ పునర్నిర్మాణానికి 500 ఏళ్లుగా ప్రయత్నాలు కొనసాగుతూనే వచ్చాయి. చివరకు ప్రధానమంత్రి మోదీ



## సౌరశక్తితో సూర్య దేవాలయ నిర్వహణ

- కోణార్క్ తర్వాత దేశంలో రెండోదైన మోధేరా సూర్య దేవాలయం గుజరాత్ సుందర ఆలయ నిర్మాణ శైలికి నిదర్శనం. రూపేన్ నదికి ఉపనది అయిన పుష్పావతి ఎడమ ఒడ్డున 11వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం మెహసానా జిల్లా బేచ్రాజీ తాలూకాలోని పటాన్ నగరం నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.
- ఈ ఆలయంలో 2022 అక్టోబరు 9న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారసత్వ లైటింగ్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఇది దేశంలో పూర్తిగా సౌరశక్తితో నడిచే తొలి వారసత్వ ప్రదేశం. ఇక్కడ 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ కూడా ప్రారంభమైంది.
- ఒడిశాలోని కోణార్క నగరంలోగల చారిత్రక కోణార్క్ సూర్య దేవాలయాన్ని 100 శాతం సౌరశక్తితో నిర్వహించే ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం 2020లో అమలు చేసింది. ఈ ప్రాజెక్టు నగర విద్యుత్తు అవసరాలను కూడా తీర్చగలదు.
- కోణార్క్ ఆలయాన్ని "సన్ సిటీ" (సూర్య నగరం)గా రూపుదిద్దాలన్న ప్రధానమంత్రి మోదీ దార్శనికతకు అనుగుణంగా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.
- జి-20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోణార్క్ సూర్య దేవాలయం, నలంద విశ్వవిద్యాలయాల చరిత్రను ప్రదర్శించడం ద్వారా భారత వారసత్వం, బలమైన చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పారు.

## 'స్వదేశ్ దర్శన్.. ప్రసాద్' పథకాల కింద సందర్శనీయ ప్రదేశాల అభివృద్ధి

*కేంద్ర నిధులతో అమలు చేసే 'స్వదేశ్ దర్శన్' పథకం కింద పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పటిదాకా 76 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. దీంతో వివిధ పర్యాటక ప్రదేశాలు అత్యాధునిక సౌకర్యాలతో ముస్తాబవుతున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన యాత్రా ప్రదేశాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 'ప్రసాద్' పథకం అమలవుతోంది. దీనికింద ₹1594.40 కోట్ల విలువైన 47 ప్రాజెక్టులను ఆమోదించగా, 26 కొత్త ప్రదేశాలను గుర్తించారు.*

- 'స్వదేశ్ దర్శన్' పథకాన్ని ఇప్పుడు 'స్వదేశ్ దర్శన్ 2.0'గా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ పునరుద్ధరించింది. పర్యాటక, సందర్శనీయ ప్రదేశాలకు ప్రాధాన్యమిచ్చే ఈ విధానం ద్వారా సుస్థిర పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం.





# భారత ప్రాచీన జ్యోతిర్లింగ ఆలయ పునరాభివృద్ధి

## శ్రీ సోమనాథ ఆలయం

*సోమనాథ్ ఆలయ ధ్వంసం నాటి పరిస్థితులు, తదనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో దాని పునరుద్ధరణ పరిణామాలు దేశానికి సుస్పష్ట సందేశాన్నిస్తాయి. మన గతం నుంచి అనుభవ పాఠాల స్వీకరణకు సోమనాథ్ వంటి భక్తివిశ్వాస, సంస్కృతీ ప్రదేశాలు కీలక కేంద్రాలు...*

- దేశవిదేశాల నుంచి దాదాపు కోటి మంది భక్తులు ఏటా సోమనాథ ఆలయాన్ని సందర్శిస్తారు.
- **సర్క్యూట్ హౌస్:** గుజరాత్‌లోని సోమనాథ్‌లో 2022 జనవరి 21న కొత్త సర్క్యూట్ హౌస్‌ను ప్రారంభించారు. ఇందులోని ప్రతి గది నుంచి సముద్రాన్ని, సోమథ శిఖరాన్ని చూడవచ్చు.
- **సముద్ర దర్శన పథం:** సోమనాథ్ సహజ సౌందర్యం దృష్ట్యా 'ప్రసాద్' పథకం కింద తీరం వెంబడి 1.5 కిలోమీటర్ల పొడవైన సముద్ర దర్శన మార్గాన్ని నిర్మించారు.
- **సోమనాథ్ ఎగ్జిబిషన్ గ్యాలరీ:** దీన్ని ఆలయ నిర్మాణ శైలిలో నిర్మించారు. సోమనాథ ఆలయ ధ్వంసం శిథిలాలను ఇందులో భద్రపరిచారు. ఈ ఆలయ నిర్మాణం, దాని ప్రాధాన్యం తదితర సమాచారం హిందీ, ఆంగ్ల భాషల్లోనే కాకుండా బ్రెయిలీ లిపిలోనూ ఇక్కడ లభిస్తుంది.
- **ప్రాచీన సోమనాథ ఆలయం:** ఇండోర్ నగర మరాఠా రాణి మాతా శ్రీ అహిల్యాబాయి హోల్కర్ 1783లో సోమనాథ ఆలయాన్ని నిర్మించారు. సోమనాథ్‌పై దురాక్రమణదారుల దాడుల సమయాన మహాదేవునికి ఇక్కడే పూజాదికాలు నిర్వహించేవారు. ఈ పవిత్ర ఆరాధన ప్రాంతం సహా పూర్తిగా ధ్వంసమైన ప్రవేశ ద్వారాన్ని, పాత ఆలయ ప్రాంగణం మొత్తాన్నీ 1,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పునరుద్ధరించారు.
- **శ్రీ పార్వతి ఆలయం:** ఈ ఆలయ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 ఆగస్టులో శంకుస్థాపన చేశారు. సోంపురా సలాత్ వాస్తు శైలిలో ఆలయ నిర్మాణ పనులను ధర్మకర్తల మండలి కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా సుమారు ₹30 కోట్లతో గర్భగుడి, నృత్య మంటపాలను అభివృద్ధి చేస్తోంది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023 అక్టోబరు 30న సోమనాథ్ ధర్మకర్తల మండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. ట్రస్ట్ చేపట్టిన పర్యావరణ హిత చర్యలను, ఆలయ ప్రాంగణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగ అవకాశాలను ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు.

## దేవగఢ్

(స్వామి బైద్యనాథ్ క్షేత్రం)

### విమానయాన సౌలభ్యం కల్పన

- దేవగఢ్‌లో ₹16,800 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి 2022 జూలైలో ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.
- 'ప్రసాద్' పథకం కింద జార్ఖండ్‌లోని దేవగఢ్‌లోగల స్వామి బైద్యనాథ్ క్షేత్రంలో ఆధునిక సౌకర్యాలను విస్తరిస్తున్నారు.
- ఈ క్షేత్రానికి విమాన సంధానం దిశగా ₹400 కోట్లతో దేవగఢ్ విమానాశ్రయం ప్రారంభం.
- ఇక్కడ 2,000 మంది యాత్రిక నిర్వహణ సామర్థ్యంతో రెండు భారీ తీర్థమండలి భవనాలు సహా శివగంగ చెరువును నిర్మించారు.
- దేవగఢ్ సహా జార్ఖండ్ రాష్ట్ర ప్రజానీకానికి మెరుగైన, ఆధునిక ఆరోగ్య సంరక్షణ సేవల దిశగా 2018 మార్చిలో 'ఎయిమ్స్' వైద్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.
- అనంతరం 'ఎయిమ్స్'లో ఇన్-పేషెంట్ డిపార్ట్‌మెంట్, ఆపరేషన్ థియేటర్ సౌకర్యాలను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు.



> **భారత్ నేడు ఒక అద్భుత సాంస్కృతిక పునరుజ్జీవన దశలో ఉంది. అయోధ్యలో రామాలయ పునరుద్ధరణ, కాశీ విశ్వనాథ ఆలయ వైభవ పునరుద్ధరణ, ఉజ్జయినిలో మహాలోక్ విస్తరణ.. వంటి కార్యక్రమాలు నవ్యోత్తేజ సహిత ఆధ్యాత్మిక వారసత్వ చైతన్యోద్దీపనను ప్రతిబింబిస్తాయి.**
>
> **నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

మార్గదర్శకత్వాన అందుకు మార్గం సుగమమైంది.

విశ్వనాథ కారిడార్ నిర్మాణంతో కాశీ నగర ప్రతిష్ఠ ఇనుమడించింది. కాశీ-తమిళ సంగమాన్ని ఇక్కడ ఒక పండుగలా నిర్వహిస్తారు. ఈ సంబరం సంస్కృతీ పరమైన వేడుకలకు పరిమితం కాదు.. తమిళనాడు, కాశీ నగర భావనలు మమేకం కాగా- విశ్వాసం, వారసత్వాల మధ్య సాగే హృదయానుగత భాషణం. ఈ మేరకు 'కాశీ-తమిళ సంగమం 4.0' వేడుక ఈ ఏడాది డిసెంబరు 2 నుంచి 15 వరకు ఘనంగా సాగింది.

ప్రపంచంలోని భక్తులందరూ భారతదేశ... ముఖ్యంగా దాని ఆధ్యాత్మిక రాజధాని కాశీ నగర సంస్కృతీ వైభవంలో ఓలలాడటం తమ అదృష్టమని భావిస్తారు. నగర పునరుద్ధరణతో వారణాసితోపాటు పరిసర ప్రాంతాల ఆర్థిక ప్రగతి వేగం పుంజుకుంది. అలాగే సోమనాథ ఆలయం, ఉజ్జయినిలోని మహాకాల్ లోక్, గువహటిలోని కామాఖ్య ఆలయం, ఒడిశాలోని జగన్నాథ ఆలయం, చార్ ధామ్ రూపాంతరీకరణ తదితరాలు సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా భారత్‌ను ప్రపంచ వేదికపై ప్రముఖ స్థానంలో నిలిపాయి. ముఖ్యంగా వేల ఏళ్ల నుంచి భారత చరిత్రకు కేంద్రమైన ఉజ్జయిని ఇప్పుడు జాతీయ నవ వైభవ శకానికి నాంది పలుకుతోంది. కేదారనాథ్‌లోనూ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధి ద్వారా బుద్ధుని తపోభూమికి ప్రపంచాన్ని భారత్ మరోసారి ఆహ్వానిస్తోంది. వాస్తవానికి,



*దేశ పౌరులందరూ తమ జీవిత కాలంలో మన వారసత్వంతో ముడిపడిన కనీసం 25 ప్రదేశాలను సందర్శించాలని ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన పిలుపు ఆయన నిర్దేశించిన 9 సంకల్పాల్లో ఒకటి.*

## హేమకుండ్ సాహిబ్ రోప్‌వే

- గోవింద్‌ఘాట్‌తో హేమకుండ్ సాహిబ్‌ను సంధానించే హేమకుండ్ సాహిబ్ రోప్‌వే ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022 అక్టోబరులో శంకుస్థాపన చేశారు.
- దాదాపు 12.4 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ మార్గం సిద్ధమైతే ప్రస్తుతం ఒక రోజు పట్టే ప్రయాణం కేవలం 45 నిమిషాల్లో పూర్తవుతుంది.
- ఈ రోప్‌వే వల్ల హేమకుండ్ సాహిబ్‌లోని దుర్గమ ప్రాంతాల్లో అష్టకష్టాలు పడుతూ నడిచే దురవస్థ తప్పుతుంది. అలాగే 'వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్' నేషనల్ పార్కుకు ప్రవేశ ద్వారమైన ఘంగారియాను కూడా ఇది కలుపుతుంది.

## గిర్నార్ రోప్‌వే



- గిర్నార్ పర్వతం అంబా దేవత నెలవు. ఈ కొండపై గోరఖ్‌నాథ్ శిఖరం, గురు దత్తాత్రేయ శిఖరం, జైన దేవాలయం కూడా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి రోప్‌వే నిర్మాణం వల్ల ప్రతి ఒక్కరూ సందర్శనీయ ప్రదేశాలకు వెళ్లే సౌలభ్యం, అవకాశం లభిస్తాయి. లోగడ అంబా మాత ఆలయానికి 5 నుంచి 7 గంటలు పట్టే ప్రయాణం ఈ రోప్‌వే ద్వారా కేవలం 7-8 నిమిషాల్లో పూర్తవుతుంది. కాబట్టి, ఈ ఆధునిక సౌకర్యం సహజంగానే భక్తులను, పర్యాటకులను మరింతగా ఆకర్షిస్తోంది.
- గిర్నార్ రోప్‌వే పనులకు 2020 అక్టోబరు 24న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయగా, భావ్‌నాథ్ పర్వత ప్రాంతం నుంచి గిర్నార్ పర్వతంపై అంబాజీ ఆలయందాకా నిర్మించిన ఈ రోప్‌వే ప్రపంచ పటంలోనూ స్థానం సంపాదించింది.
- ఈ రోప్‌వేలో ఒక్కొక్కటి 8 మందిని తీసుకెళ్లగల 25-30 కేబిన్‌లు ఉండగా, 2.3 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 7.5 నిమిషాల్లో అధిగమించవచ్చు.

**అయోధ్యలో 2024 జనవరి 22న శ్రీ రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠకు 'ముఖ్య యజమాన్'గా వ్యవహరించడం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 రోజులపాటు ప్రత్యేక యమ-నియమ (ఆధ్యాత్మిక సంప్రదాయం) క్రతువును నిష్ఠతో పాటించారు. అటుపైన గర్భగుడిలో శ్రీ రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ తర్వాత చరణామృత సేవనంతో ఉపవాస దీక్ష విరమించారు.**



**శక్తిపీఠ నగర పునరాభివృద్ధి**

## పావగఢ్... గుజరాత్

*చరిత్ర, ఆధ్యాత్మికత, చరిత్ర, ప్రకృతి, కళాసంస్కృతుల నిలయం పావగఢ్ నగరం. ఇది మహాకాళీ మాత శక్తిపీఠం మాత్రమేగాక జైన దేవాలయాల వారసత్వానికి నెలవు. భారత చారిత్రక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ నగరం మత సామరస్యానికీ కేంద్ర బిందువు. ప్రాచీన చంపానేర్ ప్రాంతాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చింది.*

- పంచమహల్‌లోని పావగఢ్‌లో పునర్నవీకృత శ్రీ కాళికామాత ఆలయాన్ని 2022 జూన్ 18న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆ సందర్భంగా ఐదు శతాబ్దాల తర్వాత... స్వాతంత్ర్యం వచ్చాక 75 ఏళ్లకు ఈ ఆలయ శిఖరంపై ధ్వజారోహణ చేశారు.
- ఇది ఈ ప్రాంతంలోని అత్యంత ప్రాచీన ఆలయాల్లో ఒకటి.
- ఈ ఆలయ పునర్నిర్మాణం రెండు దశల్లో పూర్తికాగా, తొలి దశను ప్రధానమంత్రి 2022 ఏప్రిల్‌లో ప్రారంభించారు.

## ఉమ్మడి వారసత్వం... గిరిజన ప్రదర్శనశాలలు

- స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలకు తగిన గుర్తింపులో భాగంగా ప్రధానమంత్రి మోదీ సూచనల మేరకు 'గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల ప్రదర్శనశాలలు' ఏర్పాటవుతున్నాయి.
- ఇలాంటి ప్రత్యేక ప్రత్యేక మ్యూజియంలలో రాంచీలోని భగవాన్ బిర్సా ముండా ప్రదర్శనశాల మొదటిది. దేశవ్యాప్తంగా ఇలాంటి మరో 10 ప్రదర్శనశాలలు నిర్మాణంలో ఉన్నాయి.
- గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం జన్‌జాతీయ గౌరవ దివాస్‌గా ప్రకటితమైంది.
- రాష్ట్రపతి భవన్ మ్యూజియం – రెండో దశ, న్యూఢిల్లీ.
- కర్తవ్య పథ్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణతో దీర్ఘకాల డిమాండ్ నెరవేరింది. సుభాష్ చంద్రబోస్ మ్యూజియం, ఢిల్లీ.
- క్రాంతి మందిర్ - స్వాతంత్ర్య సమరయోధుల ప్రత్యేక మ్యూజియం.
- జలియన్ వాలాబాగ్ స్మారక సముదాయం పునరుద్ధరణ.
- నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమా, ముంబై.
- న్యూఢిల్లీలో మాజీ ప్రధానులకు ప్రత్యేకించిన ప్రధానమంత్రి సంగ్రహాలయ.
- పలు దేశాల్లోగల 642 ప్రాచీన వస్తువులను 2014 నుంచి భారత్ తిరిగి తీసుకురాగా, వీటిలో 2016 నుంచి ఇప్పటిదాకా అమెరికాలోని 578 సాంస్కృతిక కళాఖండాలను సమీకరించింది. అయితే, 2014కు ముందున్న ప్రభుత్వాలు తెచ్చినవి 13 మాత్రమే.

సాంస్కృతిక వారసత్వ సంపదే నేడు దేశానికి జీవనాడిగా మారింది.

అంతేకాకుండా గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో చాళుక్యుల కాలం నాటి సూర్య దేవాలయం పునరుద్ధరణ పూర్తయింది. పుణేలోని తుకారాం మహారాజ్ ఆలయం, గుజరాత్‌లోని కాళికా మాత ఆలయం వంటి అనేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణకూ ప్రభుత్వం విశేషంగా కృషి చేసింది. ఈ విశ్వాస కేంద్రాలన్నీ కేవలం కట్టడాల స్థాయికి పరిమితం కాదు... దేశానికి, జన జీవనానికి జీవనాడులు.. మనకు ఎనలేని శక్తి ప్రదాతలు... అత్యంత క్లిష్ట పరిస్థితులలోనూ మనల్ని సజీవ చైతన్యంతో నిలిపేది ఇవే. దీర్ఘకాలిక దృక్పథంతో కొన్నేళ్లుగా వీటన్నిటి పునరుజ్జీవనానికి బాటలు వేసింది ఈ దృక్కోణమే.

దేశ విభజన సమయంలో కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారా సరిహద్దుకు ఆవలి వైపు ఉండిపోయింది. కానీ, లక్షలాది సిక్కుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇప్పుడీ పవిత్ర గురుద్వారా తలుపులు తెరచుకున్నాయి. సిక్కుమత పరిరక్షణ కోసం వారి 10వ గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులు ప్రాణత్యాగానికీ వెనుకాడ లేదు. సాహసులైన ఆ బాలలను గౌరవిస్తూ, ప్రధానమంత్రి మోదీ డిసెంబరు 26ను వీర బాలల దినంగా ప్రకటించారు. ఇక కొత్త పార్లమెంటు భవన నిర్మాణం ఇటీవలే పూర్తి కాగా, ప్రారంభోత్సవం నిర్వహణ భారత స్వర్ణయుగ స్మృతులను గుర్తుకుతెచ్చింది.
ఈ మేరకు దేశ చరిత్రలో కీలక ఘట్టాన్ని ఆవిష్కరిస్తూ– చోళ రాజవంశంతో ముడిపడిన 'సెంగోల్' (రాజదండం) ను ప్రధానమంత్రి మోదీ 2023 మే 28న పార్లమెంటులో ప్రతిష్ఠించారు.

ఈ సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలో మతాలన్నిటి విశ్వాస కేంద్రాల పునరుజ్జీవనానికి దేశం కృషి చేస్తోంది. హిమాలయ, బౌద్ధ సంస్కృతుల పరిరక్షణ కూడా కొనసాగుతోంది. అంతేకాకుండా విదేశాల్లోనూ భారతీయ ఆలయాల పునరుజ్జీవనం, కొత్త ఆలయాల నిర్మాణం భారత సంస్కృతీ చిహ్నాలుగా మారాయి. గంగానది పునరుజ్జీవన కృషిలో భాగంగా 'నమామి గంగే' ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఆధ్యాత్మికంగానే

"

**భవిష్యత్తులో మనకు కొత్త అవకాశాలు, సందర్భాలు అపారంగా కలిసివస్తాయి. ఇంతటి కీలక సమయంలో రాముడి ఆదర్శాలే మనకు స్ఫూర్తిప్రదాతలు.**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

కాకుండా సాంస్కృతికంగానూ గంగానదికి ఎంతో ప్రాధాన్యం ఉంది. దీనికి అనుగుణంగా నది తీరాన రూపొందిన సాంస్కృతిక కేంద్రాల వైభవ పునరుద్ధరణకూ కీలక చర్యలు తీసుకుంది.

గంగానదికి జ్ఞానగంగ, అర్థ గంగగా ప్రపంచ ప్రతిష్ఠ కల్పిస్తూ ప్రభుత్వం గణనీయ చర్యలు తీసుకుంది. సంస్కృతి, సాంస్కృతిక మూలాలపై వ్యక్తిగత అనుబంధం కారణంగా ప్రధానమంత్రి మోదీ గత 11 ఏళ్లలో సరిహద్దు ప్రాంతాలు, కేదారనాథ్, బద్రీనాథ్ సహా ఇతర వర్గాల ఆధ్యాత్మిక ప్రదేశాలను అనేకసార్లు సందర్శించారు. తద్వారా విభిన్న సంస్కృతుల పునరుజ్జీవనం దిశగా గణనీయ పురోగమనం సాధించారు. అందువల్లనే, 2014 నుంచి దేశంలోని అనేక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలకు యునెస్కో గుర్తింపు లభించింది.

భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్త గుర్తింపును, దేశ సాంస్కృతిక వారసత్వ పునరుజ్జీవనంలో కీలక మలుపును ఈ ధ్రువీకరణ స్పష్టం చేసింది. ఆ మేరకు భారత్ నేడు తన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూనే కొత్త ఆర్థిక-వ్యూహాత్మక శక్తిగా ఎదుగుతోంది. అంతేకాదు... సమాచారం, శాస్త్రవిజ్ఞానం, సంస్కృతుల కూడలిగా ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది.

## సాంస్కృతిక ప్రతిష్ఠ పునరుద్ధరణ

భారత సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక వైభవాన్ని గడచిన 11 ఏళ్లలో ప్రభుత్వం పునరుద్ధరించింది. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, ఏకీకరణలో దేశానికి అద్భుత ఘనత దక్కింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదన మేరకు 2014లో అంతర్జాతీయ యోగా



## మహనీయుల స్ఫూర్తిదాయక విగ్రహాలు

*భారతీయులు విగ్రహాలపై అపార భక్తివిశ్వాసాలు ప్రకటిస్తారు. అందుకే, నవ తరానికి సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాల పరిచయంతోపాటు దానిపై వారికి సగర్వ సందేశాన్నిస్తూ దేశవ్యాప్తంగా మహనీయులు, ఆధ్యాత్మికవేత్తల సమున్నత విగ్రహాలు ఏర్పాటవుతున్నాయి.*

- **ఐక్యతా మూర్తి: ప్రపంచంలోనే ఎత్తయిన విగ్రహం**
  గుజరాత్‌లోని కేవడియాలో నిర్మించిన 182 మీటర్ల భారత ఏకీకరణ రూపశిల్పి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం ప్రపంచంలోనే ఎత్తయినది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని 2018 అక్టోబరు 31న ఆవిష్కరించారు.
- **సమతామూర్తి: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆసీన విగ్రహం**
  భారత్‌లో 11వ శతాబ్దపు వైష్ణవ సాధువు శ్రీ రామానుజాచార్యుల సంస్మరణార్థం హైదరాబాద్‌లో ఆసీన భంగిమలో నిర్మించిన 216 అడుగుల విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తయినది. ఆధ్యాత్మికత, కులం, మతం సహా జీవితంలోని అన్ని అంశాల్లో సమతా భావనను ఆయన ప్రోత్సహించారు. పంచలోహాలతో రూపొందించిన ఈ విగ్రహాన్ని ప్రధానమంత్రి మోదీ 2022 ఫిబ్రవరి 5న ఆవిష్కరించారు.
- **అభ్యుదయ విగ్రహం**
  బెంగళూరు నగర వ్యవస్థాపకుడు నాదప్రభు కెంపెగౌడ 108 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022 నవంబరు 11న ఆవిష్కరించారు.
- **సుహెల్దేవ్ స్మారక చిహ్నం**
  ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో సుహెల్దేవ్ స్మారక చిహ్నానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేశారు. భారతీయత పరిరక్షణలో ఆయన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.
- **సంత్ తుకారాం ఆలయం**
  పుణేలోని దేహులో జగద్గురు శ్రీ సంత్ తుకారాం మహారాజ్ ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. తుకారాం కన్నుమూసిన తర్వాత 36 రాతి దిమ్మెలతో ఒక చిన్న ఆలయం నిర్మించి, అందులో ఆయన విగ్రహం కూడా ఏర్పాటు చేశారు. కానీ, దీన్ని ఆలయం తరహాలో నిర్వహించడం లేదు.



## గోవాలో 77 అడుగుల శ్రీరాముని విగ్రహావిష్కరణ

నేటి భారత్ నవ సంకల్పంతో, ఆత్మవిశ్వాసంతో తన సాంస్కృతిక ప్రతిష్ఠను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్తోంది. రామాయణ సర్క్యూట్, కృష్ణ సర్క్యూట్, గయ అభివృద్ధి, కుంభమేళా అసమాన నిర్వహణ వంటివన్నీ ఇందుకు నిదర్శనాలు. భావితరం తమ మూలాలతో అనుసంధానం కావడంలో ఈ చైతన్యం తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళీ జీవోత్తమ్ మఠం 550వ వార్షికోత్సవాల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబరు 28న గోవా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ శిల్పి రామ్ సుతార్ రూపొందించిన 77 అడుగుల శ్రీరాముని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే, రామాయణ థీమ్ పార్కును ప్రారంభించి.. ప్రత్యేక తపాలా బిళ్లను, స్మారక నాణాన్ని విడుదల చేశారు. దేశంలోని భక్తులందరూ ఈ విగ్రహాన్ని దర్శించుకుని, ప్రత్యేక అనుభూతి పొందాలని ప్రధాని మోదీ సూచించారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని శ్రీ కృష్ణ మఠం నుంచి తాను పిలుపునిచ్చిన 9 విజ్ఞప్తులను పునరుద్ఘాటించారు. పర్యావరణ పరిరక్షణను మన ధర్మంగా పరిగణించినపుడే వికసిత భారత్ స్వప్నం సాకారం కాగలదని స్పష్టం చేశారు. ఈ భూమి మన తల్లితో సమానమని, ప్రకృతిని గౌరవించడం ఎలాగో మఠాలన్నీ మనకు బోధించాయని పేర్కొన్నారు.

## మతం.. మానవత్వం.. సంస్కృతులను రక్షించే మఠం

శతాబ్దాలుగా సమాజంలోని ప్రతి వర్గానికీ అండగా నిలిచిన సేవా స్ఫూర్తికి దక్షిణ గోవాలోగల శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళీ జీవోత్తమ్ మఠం ఒక ప్రతీక. ఈ ప్రాంతం కష్టనష్టాలను ఎదుర్కొన్న వేళ సమాజానికి ఎంతో చేయూతనిచ్చింది. విద్యార్థులకు విద్య నుంచి హాస్టల్ సదుపాయాల దాకా, వృద్ధుల సంరక్షణ నుంచి పేదలకు సాయం వరకూ ఈ మఠం సదా తన వనరులను ప్రజా సంక్షేమం కోసమే ఉపయోగించింది. ఆధ్యాత్మికత, సేవాభావన సమ్మిళితమైతే సమాజ స్థిరత్వానికి, ప్రగతికి స్ఫూర్తినిస్తాయనే వాస్తవాన్ని మఠం చేపట్టే ప్రతి కార్యక్రమం తేటతెల్లం చేస్తుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. భక్తి, సాధు సంప్రదాయాలు, సాంస్కృతిక కార్యకలాపాల నిరంతర ప్రవంతి శతాబ్దాలుగా గోవా పవిత్ర భూమిని పావనం చేసిందన్నారు. ఈ నేల సహజ సౌందర్యానికే కాకుండా "దక్షిణ కాశీ"గా ప్రసిద్ధి చెందిందని, ఈ గుర్తింపును పర్తగాళీ మఠం ఇనుమడింపజేసిందని పేర్కొన్నారు.




ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.





*అయోధ్యలో శ్రీ రామ్ లల్లా ప్రతిష్ఠాపనపై కేంద్ర మంత్రిమండలి తన తీర్మానంలో– "దేశం 1947లో స్వాతంత్ర్యం పొందగా, 2024 జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన చేశాం" అని పేర్కొంది. అలాగే, ప్రధానమంత్రి తన కార్యాచరణతో జాతి ఆత్మస్థైరాన్ని పెంచారని, దేశ సాంస్కృతిక చరిత్రను బలోపేతం చేశారని కూడా ప్రకటించింది.*

దినోత్సవాన్ని ప్రపంచం ఆమోదించడం ద్వారా భారతీయ సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 7 దశాబ్దాలు వలసవాద ధోరణి కొనసాగిన ఫలితంగా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

వలస పాలన సమయంలో విదేశీ దురాక్రమణదారులు మన సంస్కృతికి విపరీతంగా నష్టం చేశారు. అప్పట్లో భారత్ నుంచి దోచుకున్న లేదా అపహరించుకుపోయిన చారిత్రక–వారసత్వ సంపదను ప్రస్తుత ప్రభుత్వం తిరిగి మాతృభూమికి చేర్చింది. నిలువెల్లా భారతీయత నిండిన ప్రభుత్వ నాయకుడి హోదాలో ప్రధానమంత్రి మోదీ మనదైన సంస్కృతికి మార్గదర్శకుడిగా మారి, సంస్కృతీసంప్రదాయాల సంరక్షణతోపాటు పునరుజ్జీవనానికి అవిరళ కృషి చేశారు.దీని ఫలితంగా భారతీయ సంస్కృతి హిమాలయమంతటి సమున్నతంగా, సముద్రమంతటి లోతుగా ప్రపంచ వేదికపై పునఃప్రతిష్ఠితమైంది.

ఒక దేశ సాంస్కృతిక సుసంపన్నత, చారిత్రక వైభవంతోపాటు దాని ఆర్థిక శక్తి ప్రశంసనీయమైనపుడు ప్రపంచ వేదికపై ఆ దేశానికి గౌరవం, గుర్తింపు ఇనుమడిస్తాయి. భారత్ ఒకనాడు అంతర్జాతీయ జ్ఞాన, విజ్ఞాన, ఆధ్యాత్మిక కూడలిగా పరిగణనలో ఉండేది. అయితే, దీర్ఘకాలిక పరాయి పాలన పర్యవసానంగా ఆ ప్రాధాన్యం తగ్గింది. పాశ్చాత్య సంస్కృతి, నాగరికతలకు ఉన్నత స్థానమివ్వడమే ఇందుకు కారణం. అయితే, నవ

## ద్వారక.. బేట్ ద్వారకలపై శాస్త్రీయ పరిశోధన

భారతీయ పురావస్తు అధ్యయన సంస్థ పరిధిలోని జలాంతర పురావస్తు పరిశోధన విభాగం 2025 ఫిబ్రవరి, మార్చి నెలల్లో ద్వారక, బేట్ ద్వారకలపై శాస్త్రీయ పరిశోధనను పునఃప్రారంభించింది. రిమోట్‌తో నడిచే వాహనాలు, జలాంతర్భాగంలో ఫొటోలు తీయగల కెమెరాలు,



పరిశోధకుల కోసం లైఫ్ జాకెట్లు, ప్రత్యేక పరికరాలను సమకూర్చుకుంది. లోగడ 2005-07 మధ్య కాలంలో ఇలాంటి పరిశోధన నిర్వహించారు.

## వేలంలో రామ మందిరం.. రామ దర్బార్ నమూనాలకు ₹51 లక్షలు

*భారత సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక ప్రాధాన్యంగల ప్రదేశమైన శ్రీరామ జన్మభూమిపై ప్రజల విశ్వాసం. నమ్మకాన్ని వేనోళ్ల చాటే ఉదంతమిది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహుమతిగా అందిన రామ మందిరం, రామదర్బార్ నమూనాలను వేలం వేసినపుడు వాటిని సొంతం చేసుకోవడం కోసం పోటీదారులు ₹51 లక్షల దాకా ధర చెల్లించడానికి సిద్ధపడటం ఇందుకు నిదర్శనం.*

- ఇప్పటిదాకా 9,000కుపైగా బహుమతులు, జ్ఞాపికలను ఈ-వేలం వేయగా, అగ్రస్థానంలోగల 15 వస్తువుల జాబితాలో రామ మందిరం నమూనా ఒకటిగా నిలిచింది..
- పోటీదారులు ₹5 లక్షలకు పైగా ధర చెల్లించేందుకు సిద్ధమైన 143 జ్ఞాపికలలో రామ మందిరం, రామ దర్బార్ నమూనాలు అగ్రస్థానంలోగల 15 వస్తువుల జాబితాలో ఉండగా, వీటి ప్రారంభ ధర ₹5,000-6,000 వద్ద నుంచి హెచ్చుస్థాయికి వెళ్లటం గమనార్హం.
- ప్రధాని మోదీ బహుమతుల వేలంలో అత్యధిక ధర పలికిన 100 అగ్రస్థానంలోని వస్తువులలో 35 ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రతిష్ఠకు సంబంధించినవి కాగా, ఇవన్నీ ₹10 లక్షలకు పైగా ధర పలికాయి

### రామాలయ నమూనా ₹51 లక్షలకు విక్రయం



ఓ గాజు పెట్టెలో అమర్చిన రామాలయ దారు నమూనా 2021నాటి వేలంలో ₹51 లక్షల ధర పలికింది. ఇది రాముడి జన్మస్థలంలో ఎత్తయిన వేదిక మీద ఆలయాన్ని, గర్భగుడితోపాటు ఐదు మంటపాలను ప్రతిబింబిస్తూ చెక్కిన దారు శిల్పం. ఆలయ శిఖరంపై చిన్న కాషాయ త్రిభుజాకార పతాకం కనిపిస్తుంది. దీన్ని వేలం వేసినపుడు ₹2.5 లక్షల నుంచి మొదలైన పాట ₹51 లక్షల వద్ద ముగిసింది. అలాగే మరొక నమూనా కోసం 81 మంది పోటీపడగా, కేవలం ₹10,800 నుంచి మొదలైన పాట ₹11.85 లక్షల వద్ద ముగిసింది. మరో నమూనా కోసం 103 మంది పోటీపడగా, ₹5,400తో ప్రారంభమైన పాట, ₹10.85 లక్షల వద్ద సమాప్తమైంది.



## రామ దర్బార్‌కు దాదాపు ₹30 లక్షలు

ఓ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఓ గాజుపెట్టెలో అమర్చిన రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు సహిత రామ దర్బార్ జ్ఞాపికను బహూకరించారు. దీనికి ప్రాథమిక ధర ₹32,400గా నిర్ణయించి, 2022 అక్టోబరులో వేలం వేశారు. ఇందులో 131 మంది పోటీపడగా, దాదాపు ₹30 లక్షల ధరతో ఒక భక్తుడు ఈ జ్ఞాపికను సొంతం చేసుకున్నారు.



మరొక వేలంలో ఒక భక్తుడు ₹10 లక్షలతో రామ్ దర్బార్‌తో పాటు ఒక నమూనాను కొనుగోలు చేశారు. దీని ప్రారంభ ధర ₹16,200 కాగా కేవలం 7వ పోటీదారు స్థాయిలోనే ₹10 లక్షలు పలికింది. సునిశితంగా తీర్చిదిద్దిన స్తంభాలు, అద్భుత మినార్లతో కూడిన ₹55,000 వేల విలువైన మరో నమూనా ₹10 లక్షలు పలికింది. కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దీన్ని ప్రధానమంత్రి మోదీకి బహూకరించగా, 2024 అక్టోబరులో వేలం వేశారు.

## ప్రధాని మోదీ బహూకరణ ద్వారా అంతర్జాతీయ స్థాయికి భారత సంస్కృతి

- కాశీలో తయారైన గులాబీ రంగు ఎనామెల్ ఓడ ఆస్ట్రేలియాకు చేరింది.



- జైపూర్‌లో గంధపు చెక్కతో రూపొందించిన బుద్ధ ప్రతిమ జపాన్ వెళ్లింది.
- గుజరాత్‌లోని కచ్ నుంచి రోగన్ చిత్రాలు డెన్మార్క్ చేరాయి.
- యూదు చరిత్రను ప్రతిబింబించే రాగి ఫలకం ఇజ్రాయెల్ చేరింది.
- అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, జపాన్ మాజీ ప్రధాని షింజో అబే సహా పలువురు అంతర్జాతీయ నాయకులకు ఖాదీ వస్త్రపు అట్టతో రూపొందించిన "భగవద్గీత"ను ప్రధాని మోదీ బహూకరించారు.

**"భారత ప్రగతి ప్రయాణం నేడు నిర్ణయాత్మక దశలో ఉంది. దేశంలో ఉప్పొంగే యువశక్తి, పెల్లుబికే ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక మూలాలపై ఇనుమడిస్తున్న ఆసక్తి నవ భారతాన్ని రూపుదిద్దుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మికత, దేశ సేవ, అభివృద్ధి త్రయం ఒక్కటై సాగితేనే వికసిత భారత్ సంకల్పం సాకారమవుతుంది**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

భారత నాయకుడిగా అభివృద్ధి-వారసత్వ దృక్కోణంగల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయ సంస్కృతిని నవ్య పునరుజ్జీవన యుగంలోకి నడిపించారు. దీంతోపాటు 2035 నాటికి బానిస మనస్తత్వం నుంచి సంపూర్ణ విముక్తి సాధించే కొత్త సంకల్పాన్ని ఆయన దేశానికి నిర్దేశించారు. దీనివల్ల భారతీయ సంస్కృతిపై యువతరంలో గౌరవం పెరగడమేగాక భారతీయులైనందుకు వారు గర్విస్తున్నారు.

### అమృత కాలం: రాముడి నుంచి రాజ్యందాకా... దైవం నుంచి దేశం వరకూ...

భారత్‌ను ఏకం చేసే దృక్పథం ఏది? ఒక దేశంగా భారత్ అంటే ఏమిటి? భిన్న సమాజాలు, సంఘాలు, సంస్కృతులన్నింటినీ ఒకటిగా పెనవేసే మూల భావన ఏమిటి? ఈ ప్రశ్నలన్నిటికీ ప్రధానమంత్రి మోదీ విస్పష్ట సమాధానమిస్తారు- "ఈ దేశానికి ఓ సాంస్కృతిక గుర్తింపు ఉంది... అదే వేల ఏళ్ల ప్రాచీన నాగరికత. ఈ దేశం ఎంత విశాలమైనదో చూడండి: వందకు పైగా భాషలు.. వందలాది మాండలికాలు. ఓ 20 మైళ్లు ప్రయాణిస్తే భాష, సంప్రదాయం, వంటకాలు, వస్త్రధారణ శైలి తదితరాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్తరం నుంచి దక్షిణం దాకా దేశంలో ప్రతి చోటా వైవిధ్యం దర్శనమిస్తుంది. కానీ, నిశితంగా పరిశీలిస్తే వీటన్నిటినీ ఒక్కటిగా పెనవేసే సార్వత్రిక సూత్రాన్ని మీరు గమనించవచ్చు. అదేమిటంటే- నేను తరచూ చెబుతున్నట్లుగా, రామనామం ఎల్లెడలా ప్రతిధ్వనిస్తుంది- ప్రతి ఒక్కరి పెదవులపై ఆయన పేరు మీకు వినిపిస్తుంది. మీరు తమిళనాడు నుంచి జమ్మూకాశ్మీర్ వరకు ప్రయాణిస్తే- ఏదో ఒక రూపాన 'రామ' శబ్దం ధ్వనించే పేరుగల వ్యక్తులు తారసపడటం ఖాయం. గుజరాత్‌లో 'రామ్' భాయ్, తమిళనాడులో 'రామ'చంద్రన్, మహారాష్ట్రలో, 'రామ్'భౌవూ అనే పిలుపు వినిపిస్తుంది. భారత్‌ను ఏకం చేసేది ఈ సాంస్కృతిక స్రవంతే. ఉదాహరణకు మన దేశంలో స్నానాదికాలను ఓ సారి మననం చేసుకోండి... సాధారణంగా ఒక బకెట్లో నీటితో ఇళ్లలో స్నానమాచరిస్తారు- అయితే, ఆ సమయంలో దేశంలోని ప్రధాన నదులను ఆవాహన చేస్తూ- "గంగే చ





**“రామమందిర ప్రాంగణంలో నేడు దేవకాంచన (కోవిదార్) వృక్షం పునఃప్రతిష్ఠితమైంది. ఇది కేవలం ఒక వృక్ష పునర్దర్శనం కాదు.. ఓ జ్ఞాపకం పునరావృతం కావడం.. ఒక ప్రతిష్ట పునరాగమనం.. మన గుర్తింపు పునరుజ్జీవనం.. గర్వించదగిన నాగరికతా పునరుద్ధరణ చాటింపు.”**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

యమునే చైవ గోదావరి సరస్వతీ, నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు” అని మంత్రోచ్చారణ చేస్తారు. అంటే– ఈ నదులన్నిటి పవిత్ర జలాలతో స్నానం చేస్తున్నాననే ఆధ్యాత్మిక అనుభూతి పొందుతారు.

అంతేకాదు... ఈ దేశానికి ‘సంకల్పం’ చెప్పే సంప్రదాయం ఒకటుంది. ఎవరైనా ప్రతిజ్ఞ చేస్తున్నపుడు, ఒక సంప్రదాయం పాటించడం లేదా వివాహ సమయంలో సార్వత్రిక స్థాయిలో: “జంబుద్వీపే.. భరతఖండే.. ఆర్యావర్త...” అంటూ మొదలై క్రమంగా గ్రామస్థాయికి... తర్వాత కుటుంబం ప్రస్తావన, ఇలవేల్పులకు ప్రార్థన దాకా సాగుతుంది” అని ఆయన వివరిస్తారు.

భిన్నత్వంలో ఏకత్వ సందేశాన్నిచ్చే ఈ భారతీయ సంస్కృతే ప్రస్తుత అమృత కాలంలో వికసిత భారత్ సంకల్పానికి ఆధారశిలగా మారింది. అయోధ్యలో రామమందిర పవిత్రీకరణ సందర్భంగా సుపరిపాలనను ప్రబోధించే రాముడి ఆదర్శాలను వివరిస్తూ– దేశం సమష్టిగా భక్తి నుంచి ప్రగతి వైపు, “దైవం నుంచి దేశం” దిశగా, “రాముడి నుంచి రాజ్యం” వరకు ముందుకు సాగాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి మోదీ గుర్తుచేసుకున్నారు.

“రాముడి నుంచి రాజ్యందాకా”– “రామరాజ్ బైఠే త్రైలోకా... హర్షిత్ భయ్ గయే సబై శోకా”... అంటే– సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ స్ఫూర్తితో నడిచే “సుపరిపాలన, ప్రజా సంక్షేమ పాలన!” “రాముడి నుంచి రాజ్యందాకా”– “నహీ దరిద్ర, కోవు దుఃఖీ న దీనా”.. అంటే– “పేదరిక విముక్త, ఎవరికీ దుఃఖం లేదా

## విఠల్ రుక్మిణి ఆలయం

- మహారాష్ట్రలోని దేహులోగల విఠల్ రుక్మిణి ఆలయంలో 2022 జూన్ 14న ప్రధానమంత్రి మోదీ ఒక ఫలకాన్ని ఆవిష్కరించారు.
- ఈ ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం 4 వరుసల రహదారిని నిర్మించింది

**స్వర్ణ భారతానికి సాక్షి.. అమృత వాటిక**

- దేశం నలుమూలల నుంచి 20,000 మందికి పైగా ప్రతినిధులు 8,500 అమృత కలశాలతో 2023 అక్టోబరు 31న ఢిల్లీ చేరుకున్నారు.
- అదే తేదీన దేశభక్తిని మేల్కొల్పిన ‘స్వాతంత్ర్య అమృత మహోత్సవ్’ కార్యక్రమం ‘నా భూమి-నా దేశం’ నినాదంతో సమాప్తమైంది.
- అలాగే ‘వసుధా వందనం’ ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా 23.6 కోట్లకు పైగా దేశీయ మొక్కలు నాటడంతోపాటు 2.63 లక్షల అమృత వాటికలకు రూపుదిద్దారు.

**ప్రధాని మోదీతో కలిసి వారసత్వ ప్రదేశాల సందర్శనలో ప్రపంచ నాయకులు**

- జపాన్ ప్రధానమంత్రి, ఫ్రాన్స్ అధ్యక్షుడు వారణాసి ప్రాచీన సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని ఆస్వాదించారు.
- బ్రిటన్, ఇజ్రాయెల్, జపాన్ ప్రధానమంత్రులతోపాటు అమెరికా, చైనా అధ్యక్షులు సబర్మతి ఆశ్రమ ప్రశాంతతను అనుభూతి చెందారు. సబర్మతి ఆశ్రమ సందర్శన తన జీవితంలో అత్యంత చిరస్మరణీయమని చైనా అధ్యక్షుడు అభివర్ణించారు.
- బ్రిటన్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రులు ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు.
- దక్షిణ కొరియా ప్రథమ మహిళ అయోధ్యను సందర్శించారు.



*యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుధాబిలో 2024 ఫిబ్రవరిలో ‘బీఏపీఎస్’ ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. మానవాళి చరిత్రలో ఇదొక నవ్య, స్వర్ణ అధ్యాయంగా ప్రధాని మోదీ అభివర్ణించారు.*

**విదేశాల్లో ఆలయాల నిర్మాణం**

- మనామా, అబుధాబిలలో శ్రీకృష్ణ శ్రీనాథ ఆలయ పునర్నిర్మాణం కోసం 2019లో భారీ విరాళం ప్రకటించారు.
- బహ్రెయిన్‌లో స్వామి నారాయణ్ హిందూ ఆలయం నిర్మిస్తామని 2022 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. ఇందుకోసం అక్కడి ప్రభుత్వం భూమిని కూడా కేటాయించింది. కాగా, మధ్యప్రాచ్యంలో ‘యూఏఈ’ తర్వాత, ‘బీఏపీఎస్’ నిర్మిస్తున్న రెండో ఆలయం ఇది.



## ఆగ్నేయాసియా దేశాలతో భారత్ బలమైన సాంస్కృతిక-ఆధ్యాత్మిక సంబంధాలు

కంబోడియా, ఇండోనేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, వియత్నాం వంటి ఆగ్నేయాసియా దేశాలతో భారత్‌కు బలమైన సాంస్కృతిక-ఆధ్యాత్మిక సంబంధాలున్నాయని ప్రభుత్వ రికార్డులు, పరిశోధనల ఫలితాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాంతమంతటా విస్తరించిన భారతీయ తాత్త్విక వ్యవస్థలు, మతపరమైన ఆచారసంప్రదాయాలు, ఇతిహాసాలు, ఆలయ నిర్మాణం, శిల్పనిర్మాణ శాస్త్రం, ప్రదర్శనాత్మక కళల ప్రభావమే శతాబ్దాల నాటి ఈ సంబంధాలకు కారణమని స్పష్టమవుతోంది. ఆగ్నేయాసియా వాస్తుశిల్పం, కళపై భారతీయ ప్రభావానికి కంబోడియాలోని అంగ్కోర్ వాట్ ఆలయ సముదాయం ఒక ఉదాహరణ. ఈ నేపథ్యంలో విదేశాలతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధాల పటిష్ఠం దిశగా భారత పురావస్తు అధ్యయన విభాగం విదేశాంగ మంత్రిత్వ శాఖతో సంయుక్తంగా పరిరక్షణ, పునరుద్ధరణ పనులు చేపట్టింది...

| ఆధ్యాత్మిక-సాంస్కృతిక కేంద్రాలు | దేశం |
|---|---|
| మై సన్ టెంపుల్, ఎన్హాన్ టవర్ | వియత్నాం |
| వాట్ ఫౌ టెంపుల్ | లావోస్ |
| భూకంపంలో దెబ్బతిన్న ఆలయాలు, పగోడాలు | మయన్మార్ |
| ప్రీత్ విహార్, తా ప్రోమ్ | కంబోడియా |
| ఫ్రైడా మసీదు | మాల్దీవ్స్ |

- ఆగ్నేయాసియాలో రామాయణ సంప్రదాయాలపై అంతర్జాతీయ సదస్సు నిర్వహణ (ఇండోనేషియా, థాయిలాండ్, కంబోడియా, లావోస్).
- ఆగ్నేయాసియాలో రామాయణంపై ప్రదర్శన ద్వారా కంబోడియా ఇతిహాసం రీమ్కర్, ఇండోనేషియా కాకావిన్ రామాయణం, థాయిలాండ్ 'రామకీన్'ల ప్రదర్శన
- ఈ దేశాలలో ఉమ్మడి బౌద్ధ వారసత్వంపై సదస్సుతోపాటు భారతీయ ఉత్సవం కూడా నిర్వహించారు.

నిస్సహాయత కలగని సమాజ సృష్టి" అని అర్థం. "రాముడి నుంచి రాజ్యందాకా"– "అల్పమృత్యు నహి కవనివు పీరా"... అంటే– "అనారోగ్యంతో అకాల మరణాలు ఉండరాదు.. ఆరోగ్య, ఆనంద భారత్ సృష్టించాలి" అన్నదే సారాంశం.

"రాముడి నుంచి రాజ్యందాకా"– "మానవోం ఏక్ భగతి కర్ నాతా"... అంటే– వివక్ష, అసమానతల నుంచి సమాజం విముక్తమై ఎల్లెడలా సామాజిక న్యాయం వర్ధిల్లాలని భావం. అంతేకాదు... "రాముడి నుంచి రాజ్యందాకా"– "నిశిచర్ హీన్ కరావూ మాహి భుజ్ ఉఠాయి పన్ కీన్హ్"... అంటే– మానవాళి వ్యతిరేక శక్తుల నిర్మూలన, ఉగ్రవాద వినాశానికి ప్రతిజ్ఞ! మొన్నటి 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా దేశం గమనించిన వాస్తవమిదే. ఉగ్రవాద నిర్మూలనకు శపథం పూనిన భారత్ ఉగ్రవాదుల వెన్నెముకను విరిచేస్తోంది.

ఇది భారత్ అభివృద్ధికి అమృత కాలం... దేశం ఇవాళ యువ మూలధనం, సామర్థ్య సమన్వితం. చంద్రునిపై త్రివర్ణ పతాకను నాటి.. 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి సూర్యుని సమీపానికి చేరి, 'ఆదిత్య' కర్తవ్యం నిర్వర్తిస్తూ.. ఆకాశంలో తేజస్‌తో.. సముద్రంలో విక్రాంత్‌తో.. పరాక్రమం ప్రదర్శిస్తున్న నవ భారత తరానికి నేటి యువత ప్రతీక. అలాగే తన వారసత్వంపై గర్వించే ఈ జీవామృతమే భారత నవోదయానికి నాంది పలకాలి. సంప్రదాయంలోని స్వచ్ఛతను, ఆధునికతలోని అనంత శక్తిని ఏకకాలంలో నడిపించడం ద్వారా భారత్ తన సౌభాగ్య గమ్యాన్ని చేరుతుంది. అందుకే ప్రధానమంత్రి మోదీ– "రాముని దృక్పథం ప్రజల మనసులో, హృదయంలో నిండుగా నిలవాలి... దేశ పురోగమన సోపానమిదే"నని వ్యాఖ్యానించారు. వికసిత భారత్ రూపకల్పనకు సమాజ సమష్టి శక్తి అవశ్యం. రామాలయ దివ్య ప్రాంగణం ఆ సమష్టి శక్తికి, చైతన్యానికి నెలవుగా ఆవిర్భవించింది. త్రేతాయుగం నాటి అయోధ్య మానవాళికి నైతిక విలువలు నేర్పితే, 21వ శతాబ్దపు అయోధ్య ప్రపంచానికి సరికొత్త అభివృద్ధి నమూనాను అందిస్తోంది. ఆనాడు అయోధ్య గౌరవ కేంద్రమైతే, నేడు వికసిత భారత్ సాకారానికి వెన్నెముకగా ఆవిర్భవిస్తోంది. భవిష్యత్ అయోధ్య దైవీక వైభవం–ఆవిష్కరణల

సంగమంగా రూపొందుతుంది. ఈ నేపథ్యంలో శ్రీ రాముని ఆదర్శాలను ఆచరణలోకి తెచ్చే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారంటే...

"రాముడితో మన బంధం భావాత్మకమే తప్ప విలక్షణాధారితం కాదన్న వాస్తవం మనందరికీ తెలిసిందే. వ్యక్తి భక్తిభావన మినహా వారి వంశ వారసత్వం ఆయనకెన్నడూ ప్రధానం కాదు. ఆయన విలువలను ప్రేమిస్తాడు... సహకారానికి విలువనిస్తాడు తప్ప అధికారానికి కానేకాదు. ఆ మహా పురుషుని స్ఫూర్తితోనే ఇవాళ మేమూ ముందడుగు వేస్తున్నాం. గడచిన 11 సంవత్సరాల్లో మహిళలు, దళితులు, వెనుకబడిన-అత్యంత వెనుకబడిన ప్రజలు, గిరిజనులు, అణగారినవారు, రైతులు, కార్మికులు, యువతరం... ఒక్కరనేమిటి- సమాజంలో ప్రతి వర్గాన్నీ ప్రగతి కేంద్రకంగా పరిగణించాం. దేశంలోని ప్రతి వ్యక్తి, ప్రతి వర్గం, ప్రతి ప్రాంతానికి సాధికారత సిద్ధిస్తేనే సంకల్ప సాధనలో అందరి కృషి ఫలిస్తుంది. దేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి అందరి సహకారం, కర్తవ్యంతో వికసిత భారత్‌ను మనం సాకారం చేయాలి" అని మార్గనిర్దేశం చేశారు. ఆ మేరకు అభివృద్ధి-వారసత్వ భావనతో, స్వప్రయోజనంకన్నా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యంతో రామరాజ్య పునఃస్థాపనకు భారత్ నేడు సిద్ధమైంది.

### విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వాన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భారత సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ-పునరుజ్జీవనానికి ఉత్తేజంతోపాటు పర్యవేక్షణ కోసం విదేశాంగ మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. యావత్ ప్రపంచ ప్రయోజనం లక్ష్యంగా సుసంపన్న భారత సంప్రదాయాల సృష్టి, పునరుజ్జీవం, పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక దౌత్యం దృష్టి సారించింది. తదనుగుణంగా భారతీయ సంస్కృతి నేడు ప్రపంచంపై చెరగని ముద్ర వేస్తోంది.

భారత పర్యటనకు వచ్చే విదేశీయులు నేడు అయోధ్య

### అయోధ్య-కాశీ నగరాల్లో ప్రార్థనానంతరం విదేశీ అతిథులకు రామాలయ నమూనా బహూకరణ

- ప్రధాని మోదీ 2025 జూలైలో ట్రినిడాడ్-టొబాగో ప్రధానమంత్రి కమలా ప్రసాద్ బిసెసర్‌కు అయోధ్య రామాలయ నమూనాతోపాటు పవిత్ర సరయూ నది జలం, ప్రయాగరాజ్ మహా కుంభమేళా నాటి గంగాజలం బహూకరించారు.
- అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయంలో భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టొబగే 2025 సెప్టెంబరులో సతీసమేతంగా ప్రార్థన చేస్తున్న దృశ్యంపై ప్రధాని మోదీ హర్షం ప్రకటిస్తూ, శ్రీరాముని ఆదర్శాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తిని, శక్తిని ఇస్తాయని వ్యాఖ్యానించారు.
- ఫిజీ ఉప ప్రధాన మంత్రి బిమన్ ప్రసాద్ 2024 ఫిబ్రవరిలో రామ జన్మభూమి ఆలయాన్ని సందర్శించారు.
- మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రామ్‌గులాం సతీసమేతంగా 2025 సెప్టెంబరు 12న రామ్ లల్లాకు పూజలు చేసి, హారతిచ్చారు.
- శ్రీ రామ జన్మభూమి ఆలయం స్మారక 6 ప్రత్యేక తపాలా బిళ్లలను ఆవిష్కరించిన నేపథ్యంలో ఆస్ట్రేలియా, కంబోడియా, అమెరికా, న్యూజిలాండ్ సహా అనేక దేశాలు రాముని జీవిత సంఘటనలను ప్రతిబింబించే తపాలా బిళ్లలు ముద్రించాయి.
- రామ, లక్ష్మణ, సీతా కాంస్య విగ్రహాలను భారత పురావస్తు అధ్యయన శాఖ తమిళనాడు విగ్రహ విభాగానికి అప్పగించింది. రాజగోపాల విష్ణు ఆలయం నుంచి 1978లో చోరులు అపహరించిన ఈ విగ్రహాలను లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు స్వాధీనం చేసుకుని, 2020 సెప్టెంబరులో భారత హైకమిషన్ కార్యాలయంలో అందజేశారు.
- దేశవ్యాప్తంగా 7 సహజ వారసత్వ ప్రదేశాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చింది. దీంతో ఈ జాబితాలోని భారత వారసత్వ ప్రదేశాల సంఖ్య 69కి పెరిగింది. ఆ మేరకు 49 సాంస్కృతిక, 17 సహజ, 3 మిశ్రమ వారసత్వ ప్రదేశాలు ఇప్పుడీ జాబితాలో ఉన్నాయి. అసాధారణ, సహజ, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాల పరిరక్షణ, ప్రోత్సాహంపై భారత్ అకుంఠిత నిబద్ధతకు నిదర్శనమిదే.



*యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రి రిషి సునక్ సతీసమేతంగా 2023 సెప్టెంబరు 10న ఢిల్లీలోని స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయంలో పూజలు చేసి, హారతి ఇస్తున్న దృశ్యం.*



## జీవిత పరమార్థంపై అవగాహనకు భగవద్గీత తోడ్పాటు

**శ్రీకృష్ణ మఠం నుంచి ప్రజలకు 9 సంకల్పాల దిశగా పిలుపు**

శ్రీ కృష్ణుడి ప్రబోధాలు ఏ యుగంలోనైనా ఆచరణీయమే. భగవద్గీత వచనాలు వ్యక్తులకే కాకుండా జాతీయ విధానానికీ మార్గనిర్దేశం చేస్తున్నాయి. కర్ణాటకలోని ఉడిపిలోగల శ్రీకృష్ణ మఠంలో ఆలయ గర్భగుడి ముందు స్వర్ణతీర్థ మంటపాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబరు 28న ప్రారంభించారు. అలాగే, పవిత్ర 'కనకన కిండి' (కనక గవాక్షం) కోసం బంగారు తొడుగును అందజేశారు. అటుపైన లక్ష మంది భక్తులతో కలసి శ్రీమద్భగవద్గీతా పఠనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతా ప్రబోధం ఆధారంగా 9 సంకల్పాలపై ప్రజలకు పిలుపునిచ్చారు...

### ప్రధానమంత్రి మోదీ ప్రసంగం ముఖ్యాంశాలు:

- శ్రీ కృష్ణుడు యుద్ధభూమిలో గీతా సందేశమిచ్చాడు. సత్యం, శాంతి స్థాపనకు దుష్టశిక్షణ అవశ్యమని ఇది మనకు ప్రబోధిస్తుంది. మన దేశ భద్రత విధానంలో ఇదొక ప్రధానాంశం. అలాగే "వసుధైవ కుటుంబకం" అని నినదించడమే కాకుండా "ధర్మో రక్షతి రక్షితః" అనే మంత్రాన్ని కూడా భారత్ జపిస్తుంది.
- ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన సందర్భంలోనూ శ్రీ కృష్ణుని కరుణ సందేశాన్ని వినిపించడంతోపాటు 'మిషన్ సుదర్శన్ చక్ర' గురించి కూడా ప్రకటించాను.
- ఏడాది కిందటే సముద్రాంతర ద్వారక నగరాన్ని సందర్శించి ఆశీర్వాదం పొందాను.. ఇవాళ ఇక్కడ శ్రీ కృష్ణుని విగ్రహ దర్శనం నాకు అనంత ఆధ్యాత్మిక ఆనందాన్నిచ్చింది.

### వర్తమానం.. భవిష్యత్తు పరంగా కీలక నవ సంకల్పం పూనాలని ప్రజలకు ప్రధానమంత్రి విజ్ఞప్తి

- జల సంరక్షణకు మనం శపథం పడదాం.
- 'తల్లి పేరిట ఒక మొక్క' నినాదంతో ప్రతి ఇంట్లో మొక్కలు నాటుదాం.
- దేశంలో కనీసం ఒక నిరుపేద జీవితాన్ని మెరుగుపరచేందుకు కృషి చేద్దాం.
- బాధ్యతాయుత పౌరులుగా మనమంతా స్వదేశీని స్వీకరిద్దాం.
- ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం.
- ఆరోగ్యకర జీవనశైలి దిశగా చిరుధాన్యాలను ఉపయోగం సహా ఆహారంలో నూనె వాడకం తగ్గిద్దాం.
- యోగాభ్యాసం అలవాటు చేసుకోవడమేగాక దాన్ని మన జీవితంలో ఓ భాగం చేద్దాం.
- రాతప్రతుల సంరక్షణకు మనవంతు తోడ్పాటునిద్దాం.
- దేశంలో మన వారసత్వంతో ముడిపడిన కనీసం 25 ప్రదేశాలను సందర్శిద్దాం.

*ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి*

> **"శ్రీకృష్ణుని జీవితం... గీతలోని ప్రతి అధ్యాయం మనకు కరుణ.. కర్తవ్యం.. అభ్యుదయంపై సందేశాన్నిస్తాయి. భారతీయులమైన మనకు 2047 అమృత కాల వ్యవధి మాత్రమే కాదు.. వికసిత భారత్ సాకారం దిశగా కర్తవ్య బద్ధులం కావాల్సిన సమయం. మన ప్రతి ప్రయత్నంలో దేశ ప్రగతే లక్ష్యంగా ఉండాలి**
>
> **నరేంద్ర మోదీ,** ప్రధానమంత్రి

లేదా ఇతర వారసత్వ సంబంధిత ప్రదేశాల సందర్శనకు ఆసక్తి వ్యక్తం చేస్తారు. 'జి20'కి భారత్ అధ్యక్షత వహించినపుడు దేశం తన సంస్కృతి, వైవిధ్యం, నాగరికతా వారసత్వాలను ప్రదర్శించింది. అలాగే న్యూఢిల్లీలో జి20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా విదేశీ అతిథులకు ప్రధానమంత్రి మోదీ బహూకరించిన జ్ఞాపికలు సుసంపన్న భారత వారసత్వాన్ని ప్రతిబింబించాయి. గడచిన 11 ఏళ్ల ఆయన పదవీ కాలంలో చరిత్ర చక్రభ్రమణం మళ్లీ మొదలై, దేశం నేడు నవ సాంస్కృతిక పునరుజ్జీవనం పొందింది. జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగానూ భారతీయ విశ్వాసం, సంస్కృతి, వారసత్వాల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇక 2018లో ప్రధానమంత్రి అబుధాబిలో హిందూ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే 2019లో మనామా, అబుధాబిలలో శ్రీకృష్ణ, శ్రీనాథ ఆలయాల పునర్నిర్మాణానికి భూరి విరాళం ప్రకటించారు. కంబోడియా సహా ఇతర దేశాల్లోని భారతీయ ఆలయాల పునరుద్ధరణకూ కేంద్ర ప్రభుత్వం కృషి చేసింది. ఈ నేపథ్యంలో 2025 నవంబరు 25నాటి ధ్వజారోహణం సుసంపన్న భారత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించింది. ఇది ప్రతి భారతీయుడి స్మృతిలో చిరస్థాయిగా నిలవడమేగాక రాబోయే శతాబ్దాల్లో మానవాళికి మార్గనిర్దేశం చేస్తుంది. దేశంలో శాంతి, సౌభాగ్య సహిత నవ శకానికి అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ శిఖరంపై ఆధ్యాత్మిక పతాక పునఃప్రతిష్ఠ నాంది పలికింది. రామరాజ్య ఆదర్శాలతో స్ఫూర్తి పొందిన దేశం, వికసిత భారత్ సంకల్ప సాకారం దిశగా ముందడుగు వేస్తోంది. ●

*ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి*

గురు సంప్రదాయం...

# జాతి విలక్షణత.. సంస్కృతి, మౌలిక చైతన్య స్ఫూర్తికి పునాది

***రామాయణ నగరం అయోధ్యలో మహత్తర శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం తర్వాత ధర్మ ధ్వజారోహణం నిమిత్తం భారతీయ ఆధ్యాత్మికత, సంస్కృతీ సంరక్షకుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబరు 25న ఉదయం ఇక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం తర్వాత సాయంత్రం ఆయన గీతోపదేశ నగరం కురుక్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ శ్రీకృష్ణుని పవిత్ర శంఖం 'పాంచజన్య స్మారక చిహ్నాన్ని' ప్రారంభించారు. అటుపైన 'మహాభారత అనుభవ కేంద్రాన్ని' సందర్శించారు. అనంతరం 9వ సిక్కు గురువు శ్రీ గురు తేగ్ బహాదూర్ 350వ బలిదాన దినం కార్యక్రమంలో ఆయనకు నివాళి అర్పించి, ప్రసంగించారు...***



భారత వారసత్వ అద్భుత సమ్మేళనంలో నవంబరు 25 ఒక ప్రత్యేక దినమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ రోజున ఉదయం రామాయణ నగరమైన అయోధ్యలో ఉన్న తాను, ఆ తర్వాత భగవద్గీత ప్రబోధిత కురుక్షేత్ర నగరానికి వచ్చానన్నారు. అంతేగాక శ్రీ గురు తేగ్ బహాదూర్ 350వ బలిదాన దినం సందర్భంగా ఆయనకు నివాళి అర్పించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ– "దాదాపు ఐదారేళ్ల కిందటి ఓ అద్భుత యాదృచ్ఛిక ఉదంతాన్ని నేనిప్పుడు తప్పక ప్రస్తావించాలి. అదేమిటంటే– 2019 నవంబరు 9న సుప్రీంకోర్టు రామమందిరంపై తీర్పునిచ్చింది. దీనికి కాస్త ముందుగా కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవం కోసం డేరా బాబా నానక్‌లో ఉన్న నేను, రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం కావాలని, కోట్లాది రామభక్తుల ఆకాంక్షలు నెరవేరాలని అక్కడ ప్రార్థించాను. సరిగ్గా అదే రోజు రామాలయానికి అనుకూల తీర్పు వెలువడటం మా ప్రార్థన ఫలించిందనటానికి తార్కాణం. ప్రస్తుతానికి వస్తే, ఈ రోజు అయోధ్యలో 'ధర్మధ్వజం' ఆవిష్కరణ తర్వాత సిక్కు పెద్దల ఆశీర్వాదం పొందే మహదవకాశం నాకు లభించింది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.



కురుక్షేత్ర నగరంలో పాంచజన్య స్మారకాన్ని ప్రారంభించిన అనంతరం దేశంలోని పవిత్ర యాత్రా ప్రదేశాల్లో ఒకటిగానూ, శ్రీమద్భగవద్గీతతో ముడిపడినదిగానూ ప్రాచుర్యంగల బ్రహ్మ సరోవరంలో ప్రార్థనలు చేశారు. సత్యం, న్యాయాల పరిరక్షణ అత్యతున్నత ధర్మమని శ్రీకృష్ణ పరమాత్మ ఈ నేల నుంచే ప్రబోధించాడని గుర్తుచేశారు. "స్వధర్మే నిధనం శ్రేయః".. అంటే– "సత్యపాలన, కర్తవ్య నిర్వహణలో ప్రాణార్పణ కూడా మహత్కార్యమే"నని శ్రీ కృష్ణ భగవానుడు నిర్దేశించాడని చెప్పారు. అదే తరహాలో శ్రీ గురు తేగ్ బహాదూర్ కూడా సత్యం, న్యాయం, విశ్వాసాల పరిరక్షణను కర్తవ్యంగా పరిగణించి జీవితాన్నే త్యాగం చేశారని తెలిపారు. ఈ ఆత్మబలిదానం కారణంగానే ఆయన 'హింద్ ది ఛాదర్'గా పూజనీయుడయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన గురు తేగ్ బహాదూర్ స్మారక తపాలా బిళ్లతోపాటు ప్రత్యేక నాణాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరించారు.



శ్రీ రామ జన్మభూమి ఆలయంలో ధర్మ ధ్వజరోహణం కార్యక్రమాన్ని మార్గశిర మాసం శుభ శుక్ల పక్ష పంచమి తిథి నాడు నిర్వహించారు. ఇది అభిజిత్ ముహూర్తం (శ్రీరాముడు, సీతామాత వివాహ శుభ సమయం)తో కలసిరావడం ఒక పవిత్ర సంగమం. ఇదే రోజున 9వ సిక్కు గురువు గురు తేగ్ బహాదూర్ బలిదాన దినం కూడా వస్తుంది. ఆయన 17వ శతాబ్దంలో అయోధ్యలో 48 గంటలపాటు నిర్విరామ ధ్యానం చేయడం కూడా ఈ రోజుకుగల ఆధ్యాత్మిక ప్రాముఖ్యాన్ని ఇనుమడింపజేసింది.



అనంతరం ఆయన మాట్లాడుతూ– "పవిత్ర గురు సంప్రదాయానికి ఈ విధంగా సేవ చేయడాన్ని మా ప్రభుత్వం సదా కొనసాగించాలన్నది నా ఆకాంక్ష" అని ప్రకటించారు. గురు తేగ్ బహాదూర్ 350వ బలిదాన దినం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏడాదిపాటు స్మారక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

కురుక్షేత్రంలో గురు తేగ్ బహాదూర్ మొక్కవోని ధైర్యం, త్యాగం సహా మన సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ప్రదర్శనను ప్రధానమంత్రి మోదీ తిలకించారు. నేటి బలమైన భారత్ స్వరూపం గురు తేగ్ బహాదూర్ వంటి మహనీయుల అంకితభావం, త్యాగాలను ప్రతిబింబిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన జీవితం, త్యాగం, వ్యక్తిత్వం మనకు అపార స్ఫూర్తిప్రదాతలని చెప్పారు. మొఘల్ దురాక్రమణ కాలంలో గురు సాహిబ్ ధైర్యానికి అత్యున్నత ప్రమాణాన్ని నెలకొల్పారని పేర్కొన్నారు. గత నెలలో గురు మహరాజ్ పవిత్ర 'జోడా సాహిబ్' (పాదరక్షల)ను ఒక పవిత్ర యాత్రలో భాగంగా ఢిల్లీ నుంచి పాట్నాకు తరలించినట్లు ఆయన గుర్తుచేశారు. ఆ సందర్భంలో పవిత్ర 'జోడా సాహిబ్'లకు ప్రణమిల్లే అవకాశం తనకు లభించిందని తెలిపారు. కొంతకాలం కిందట గురు గ్రంథ్ సాహిబ్ 3 మూల రూపాలను ఆఫ్ఘనిస్థాన్ నుంచి తిరిగి తేవడంతో ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగిందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. గురువుల ప్రతి తీర్థయాత్రా స్థలాన్ని ఆధునిక భారత స్ఫూర్తితో అనుసంధానించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

కర్తార్‌పూర్ కారిడార్ పనులు పూర్తి చేయడం, హేమకుండ్ సాహిబ్‌లో రోప్‌వే నిర్మాణం లేదా ఆనంద్‌పూర్ సాహిబ్‌లోని 'విరాసత్-ఎ-ఖాల్సా' మ్యూజియం విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను అంకిత భావంతో ఉజ్వల గురు సంప్రదాయ స్ఫూర్తితో పూర్తిచేశామని తెలిపారు. ధీరులైన సాహిబ్‌జాదాల విషయంలోనూ మొఘలుల క్రూరత్వం పరాకాష్ఠకు చేరిన తీరు ప్రతి ఒక్కరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. పసివాళ్లనే జాలి కూడా లేకుండా గోడ కట్టి సజీవ సమాధి చేస్తున్నా, ప్రాణత్యాగానికి సిద్ధమయ్యారు తప్ప తమ కర్తవ్యాన్ని, ధర్మ మార్గాన్ని వీడేందుకు వారు సుతరామూ అంగీకరించలేదని గుర్తుచేశారు. ఈ ఆదర్శాలను గౌరవించడంలో భాగంగా ఏటా డిసెంబరు 26న 'వీర బాలల దినోత్సవం' నిర్వహిస్తున్నామని చెప్పారు. సిక్కు సంప్రదాయ చరిత్ర, గురు బోధనలను జాతీయ పాఠ్యాంశాల్లో భాగం చేశామని తెలిపారు. దీనివల్ల సేవ, ధైర్యం, సత్యం వంటి సుగుణాలు నవతరం ఆలోచనలకు పునాది కాగలవని ప్రధానమంత్రి ఆశాభావం వెలిబుచ్చారు.●

*ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి*

# భారత వృద్ధి నమూనా ప్రపంచానికి స్ఫూర్తి




***ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్వారా ఏర్పడుతున్న అవరోధాలు ఏ విధంగా అధిగమించాలా అని ప్రపంచం యావత్తు భయపడుతున్న సమయంలో భారతదేశం నిలకడగా, వేగంగా ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోంది. నేడు భారతదేశం వర్ధమాన మార్కెట్ మాత్రమే కాదు...ఒక వర్ధమాన నమూనా. న్యూ ఢిల్లీలో నవంబర్ 17వ తేదీన రామ్‌నాథ్ గోయెంకా ఆరవ ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ నేడు భారత్ సాధిస్తున్న ఈ వృద్ధిని ఆశలకు ఒక నమూనాగా ప్రపంచం గుర్తిస్తోంది అన్నారు.***

గత నాలుగైదు సంవత్సరాలు ప్రపంచానికి ఎన్నో సవాళ్లు విసిరాయి. 2020 సంవత్సరంలో కరోనా మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరత అగాథంలోకి తోసింది. ప్రపంచ సరఫరా వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నమై తీవ్రమైన నిరాశ అలముకుంది. ఇన్ని సంక్షోభాల నడుమ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం అధిక వృద్ధిని సాధిస్తూ వచ్చింది. 2022 సంవత్సరంలో యూరోపియన్ సంక్షోభం ప్రపంచ సరఫరా వ్యవస్థలను, ఇంధన మార్కెట్లను అతలాకుతలం చేసింది. అయినప్పటికీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని కొనసాగించింది. రామ్‌నాథ్ గోయెంకా ఆరవ ఉపన్యాస కార్యక్రమంలో పిఎం మోదీ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి గురించి, ప్రతీ ఒక్కరినీ చేరగలమన్న హామీ గురించి ప్రస్తావించారు. 2023 సంవత్సరంలో పశ్చిమాసియాలో పరిస్థితి దిగజారినప్పుడు సైతం మన వృద్ధిరేటు బలంగానే ఉంది అని పిఎం మోదీ అన్నారు. చివరికి ప్రపంచం యావత్తు అస్థిరతలో అల్లాడుతున్న ఈ సంవత్సరంలో కూడా మన వృద్ధిరేటు 7 శాతం స్థాయిలో ఉన్నదన్నారు. సవాళ్లు ఎన్నైనా అవి భారత పురోగతిని ఆపలేకపోతున్నాయి.

అభివృద్ధి ఫలాలు అందరికీ చేరడమే ఏ దేశ అభివృద్ధిలో అయినా కీలకమైన అంశం. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అణగారిన, దోపిడీకి, నిరాకరణకు గురవుతున్న వర్గాలు సహా ప్రతీ ఒక్కరినీ చేరినప్పుడే సామాజిక న్యాయానికి భరోసా ఏర్పడుతుంది. ఎంత వేగంగా సామాజిక న్యాయం సాధించగలిగితే అంతే వేగంతో దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది. అందుకే నేటి భారతదేశం అభివృద్ధి, స్వయం-సమృద్ధి పట్ల అంత ఉత్సుకత ప్రదర్శిస్తోంది.

"

**మనం సామాజిక భద్రత పరిధిని మాత్రమే విస్తరించడంలేదు... సంతృప్త స్థితిని సాధించేందుకు అంటే ఏ ఒక్క పథకం ప్రయోజనాలు అందకుండా ఏ ఒక్కరినీ వదిలివేయకూడదు అన్న సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నాం. ఏ ప్రభుత్వం అయినా ప్రతీ ఒక్క లబ్ధిదారుని చేరాలన్న సంకల్పంతో పని చేసినప్పుడు వివక్షత అనేది పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుంది.**

– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



## జాతీయ ప్రయోజనమే లక్ష్యంగా విధికి కట్టుబాటు

**సుఖ దుఃఖే సమే కృత్వా లాభా లాభౌ జయా జయౌ | తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి**

అనే గీతా శ్లోకాన్ని గోయెంగా స్ఫూర్తిగా తీసుకున్నారు. ఆనందం, విచారం; లాభం, నష్టం; ఓటమి, విజయం అన్నీ నాణెంలో ఒక వైపునే ఉంటాయి. నీ విధిని నిర్వర్తించేదుకు పోరాటం సాగించు, అలా పోరాటం చేయడం వల్ల నీ బాధ్యతలు నెరవేర్చడమే కాదు...నీకు ఏ పాపం అంటదు అని దీని అర్థం. సిద్ధాంతాల కన్నా జాతి ప్రయోజనాన్నే ఆయన మిన్నగా భావించారు. స్వాతంత్ర్యానంతరం హైదరాబాద్ సమస్య ఎదురై, రజాకార్ల దురాగతాలు పెచ్చుమీరినప్పుడు ఆయన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌కే అండగా నిలిచారు. అలాగే 1970 దశకంలో బిహార్‌లో విద్యార్థి ఉద్యమానికి నాయకుడు అవసరమైనప్పుడు నానాజీ దేశ్‌ముఖ్‌తో కలిసి ఆయన ఆ ఉద్యమానికి నాయకత్వం వహించేలా జయప్రకాశ్ నారాయణ్‌ను సిద్ధం చేశారు. చివరికి ఎమర్జెన్సీ సమయంలో కూడా ఆయన తల వంచలేదు. ప్రత్యర్థి దళాలు ఎంత శక్తిమంతం అయినా...ఆయన ఎల్లప్పుడూ సత్యం వైపే నిలిచారు. విధిని అన్నింటి కన్నా మిన్నగా నిలిపారు.

### 2035 నాటికి మెకాలే బానిసత్వ మనస్తత్వం నుంచి బయటపడదాం

మనం ఆంగ్ల భాషకి వ్యతిరేకం కాదు. అయితే భారతీయ భాషలకు కూడా మద్దతు ఇద్దాం. 1835 సంవత్సరంలో మెకాలే చేసిన అన్యాయాలకు 2035 నాటికి 200 సంవత్సరాలు పూర్తి కానున్నాయి. అందుకే జాతి యావత్తుకు నేను ఒక పిలుపు ఇస్తున్నాను. భారతదేశంలో మెకాలే నెలకొల్పిన బానిస మనస్తత్వం నుంచి రాబోయే 10 సంవత్సరాల కాలంలో విముక్తి పొందాలని మనందరం సంకల్పం చేసుకుందాం. రాబోయే 10 సంవత్సరాలు కీలకం. 1835లో మొదలైన అన్యాయానికి 2035లో మనం చరమగీతం పాడాలి. ఆ ఆలోచనా ధోరణిని అంతం చేయాలనేదే నా కల.





### సామాజిక న్యాయం ఇప్పుడు వాస్తవం

బలవంతంగా బహిరంగ మల విసర్జన చేయాల్సివస్తున్న వారి కోసం 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమంతో పేదల జీవితాల్లో ఆత్మాభిమానం వికసించింది.

**57** కోట్ల జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు వారిని ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములను చేశాయి.

**4** కోట్ల మందికి పక్కా గృహాలు అందించడంతో కొత్త కలలు గని వాటిని సాకారం చేసుకునే సాహసం వారికి వచ్చింది. రిస్క్ తీసుకోగల సామర్థ్యం వారిలో పెరిగింది.

**25** కోట్ల మంది ప్రజలు గత 11 సంవత్సరాల కాలంలో పేదరికాన్ని పరాజయం పాలు చేశారు.

గత 11 సంవత్సరాలుగా సామాజిక భద్రతా రంగంలో భారత్ చేసిన కృషి అసాధారణం అని పిఎం మోదీ అభివర్ణించారు. సరిగ్గా 10 సంవత్సరాల క్రితం 25 కోట్ల మందికి మాత్రమే సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు వారి సంఖ్య 94 కోట్లకి పెరిగింది. అదే అసలైన సామాజిక న్యాయం.

## ప్రజా ఉద్యమాలకు పెద్ద పీట వేసిన రామ్‌నాథ్ గోయెంకా

జర్నలిజం, భావ వ్యక్తీకరణ, భారత ప్రజాస్వామ్యంలో ప్రజా ఉద్యమాలకు రామ్‌నాథ్ గోయెంకా పెద్ద పీట వేశారు. ఒక దార్శనికుడు, సంస్థాగత నిర్మాత, జాతీయవాది, మీడియా నాయకుడుగా ఆయన ఒక వార్తాపత్రికగానే కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఆయన నాయకత్వంలో ఆ గ్రూప్ భారత ప్రజాస్వామ్య విలువలు, జాతీయ ప్రయోజనాల గళంగా మారిందని రామ్‌నాథ్ గోయెంకాను గుర్తు చేసుకుంటూ పిఎం మోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దిలో భారతదేశం అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్న తరుణంలో ఆ సంస్థ కట్టుబాటు, కృషి, విజన్‌లే మనందరికీ అత్యంత స్ఫూర్తిదాయకం.

ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

**నాలుగు కార్మిక చట్టాల అమలు**

# కార్మిక చట్టాల సంస్కరణలు
# అందరికీ గౌరవం, అందరికీ భద్రత

*"సత్యమేవ జయతే" (సత్యమే విజయం) అనే నినాదానికి ఉన్న శక్తి, జాతీయ అభివృద్ధికి ఉన్నంత శక్తివంతమైంది. ఎందుకంటే ప్రతి ఒక్కరి కష్టం, ప్రతి ఒక్కరి ఆలోచన, ప్రతి ఒక్కరి ఉత్సాహం, ప్రతి కార్మికుడి భాగస్వామ్యంతో నవ భారత్ స్వయంప్రతిపత్తిని సాధిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన " శ్రమేవ జయతే" మంత్రాన్ని అనుసరించి, నవంబర్ 21, 2025న నాలుగు కార్మిక నియమావళులు అమల్లోకి వచ్చాయి. ఈ సంస్కరణలు దేశంలోని ప్రతి కార్మికుడిని శక్తివంతం చేయడం, రక్షించడం, గౌరవించడం వైపునకు ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు..*

కార్మికుడిగా పనిచేసే వ్యక్తి, తన పని పట్ల అంకితభావంతో ఉన్న శ్రమయోగి. అతను ప్రజల, సమాజ, దేశంలో ఎదురయ్యే అనేక సమస్యలను పరిష్కరించి, కీలకమైన అవసరాలను నెరవేర్చుతాడు. అలాంటి వారిని గౌరవంతో చూడటం, వారికి గుర్తింపు ఇవ్వటం, అలాగే ప్రభుత్వ వ్యవస్థల్లో సమయానుకూల సంస్కరణలు చేయడం అవసరం. సామాజిక జీవితంలో శ్రమకు, శ్రమయోగి పట్ల ఉన్న గౌరవం, "శ్రమయోగి"కి ఉండే గర్వం... ఇవన్నీ దేశం యొక్క ఉమ్మడి బాధ్యత.

భారత ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్లను ప్రకటిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అవి వేతన నియమావళి 2019, పారిశ్రామిక సంబంధాల నియమావళి 2020, సామాజిక భద్రత నియమావళి 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం పని వాతావరణ నియమావళి 2020. ఈ నాలుగు కార్మిక చట్టాలు 2025 నవంబర్ 21 నుంచి అమల్లోకి వస్తున్నాయని ప్రకటించింది. దీంతో మొత్తం 29 ప్రస్తుత కార్మిక చట్టాలను సవరించి, క్రోడీకరించడం జరిగింది. శ్రామిక ప్రపంచం మారుతున్న నేపథ్యంలో కార్మిక నియమాలను ఆధునీకరించడం



## నియమావళి 1 వేతన నియమావళి, 2019

*వేతన నియమావళి, 2019, ఇప్పటికే ఉన్న నాలుగు చట్టాల నిబంధనలను సరళీకృతం చేయడానికి, ఏకీకృతం చేయడానికి, హేతుబద్ధీకరించడానికి ప్రయత్నిస్తుంది.*

**కీలక అంశాలు**

- ✓ వేతన నియమావళి, 2019 ప్రకారం, నియమాల సంఖ్యను 163 నుండి 58కి, ఫారమ్‌ల సంఖ్యను 20 నుండి 6కి రిజిస్టర్‌ల సంఖ్యను 24 నుండి 2కి తగ్గించారు.
- ✓ **కనీస వేతనం:** ఈ నియమావళి వ్యవస్థీకృత, అసంఘటిత రంగాలలోని కార్మికులందరికీ కనీస వేతనం పొందే హక్కును నిర్ధారిస్తుంది.
- ✓ **వేతన నిర్ణయం:** కార్మికుల నైపుణ్య స్థాయి, భౌగోళిక ప్రాంతాలు, ఉద్యోగ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వం కనీస వేతనాలను నిర్ణయిస్తుంది. గతంలో, కనీస వేతనం షెడ్యూల్డ్ ఉపాధికి మాత్రమే వర్తించింది. ఇది శ్రామిక శక్తిలో దాదాపు 30 శాతం మందికి మాత్రమే వర్తించింది.
- ✓ **లింగ సమానత్వం:** ఒకే పనికి నియామకాలు, వేతనాలు, ఉద్యోగ పరిస్థితులలో లింగ ఆధారంగా ఎటువంటి వివక్ష ఉండదు.
- ✓ **వేతన చెల్లింపు:** గతంలో నెలకు 24,000 వరకు సంపాదించే ఉద్యోగులకు మాత్రమే వర్తించేది. ఇప్పుడు ఈ జీత పరిమితికి మించి ఉన్న ఉద్యోగులందరికీ వర్తిస్తుంది..
- ✓ **ఓవర్‌టైమ్ పరిహారం:** యజమానులు సాధారణ పని గంటలకు మించి చేసే ఏ పనికైనా సాధారణ వేతనం కంటే రెట్టింపు కంటే తక్కువ రేటుతో ఓవర్‌టైమ్ వేతనాలను చెల్లించడం కుదరదు.
- ✓ ఒకే దేశం, ఒకే వేతన నియమావళి నాలుగు ప్రస్తుత వేతన చట్టాలను ఒకటిగా ఏకీకృతం చేస్తుంది. వేతనాలు, కార్మికులు, ఉద్యోగులు మొదలైన వారికి ఏకరీతి నిర్వచనాన్ని అందిస్తుంది.



> **శ్రమేవ జయతే! మా ప్రభుత్వం నాలుగు కార్మిక నియమావళులను అమలులోకి తీసుకువచ్చింది. స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన అత్యంత సమగ్ర, పురోగమన కార్మిక సంస్కరణలలో ఇవి ఒకటి. ఇవి మన కార్మికులకు సాధికారతను కల్పిస్తాయి. అలాగే, సమ్మతి ప్రక్రియలను గణనీయంగా సరళీకరించి, సులభతర వాణిజ్యానికి తోడ్పాటును అందిస్తుంది.**
>
> **నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

ద్వారా, కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించడం ద్వారా, కార్మిక వ్యవస్థను కొత్త అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం ద్వారా, ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీటి ద్వారా భవిష్యత్ అవసరాలకు సిద్ధమైన కార్మిక శక్తి, మరింత బలమైన సామర్థ్యం ఉన్న పరిశ్రమలకు పునాది వేస్తోంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల కోసం కార్మిక సంస్కరణలను ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా నిలుస్తోంది.

ఈ నాలుగు కార్మిక కోడ్ల అమలును స్వాగతించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 ఏడాది ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట ప్రాకారాలపై నుంచి "శ్రమేవ జయతే" నినాదాన్ని ఇచ్చిన విషయం విదితమే. ఈ నియమావళి శ్రామిక సోదర, సోదరీమణులకు సామాజిక భద్రత, సమయానికి వేతనాలు, సురక్షితమైన పని ప్రదేశం వంటి హామీలను అందిస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అదనంగా, ఇవి మెరుగైన, అధిక లాభదాయకమైన

## నియమావళి 2 పారిశ్రామిక సంబంధాల నియమావళి 2020

*పారిశ్రామిక సంబంధాల నియమావళి కార్మికుడి మనుగడ పరిశ్రమ మనుగడపై ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని అంగీకరిస్తుంది. ఇది సామరస్యాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహిస్తుంది.*

**కీలక అంశాలు**

- **తగ్గిన సమ్మతి భారం:** నియమాల సంఖ్య 105 నుండి 51కి, ఫారమ్‌ల సంఖ్య 37 నుండి 18కి, రిజిస్టర్‌ల సంఖ్య 3 నుండి సున్నాకి తగ్గించారు.
- **స్థిరమైన ఉపాధి:** వేతనాలు, ప్రయోజనాలలో పూర్తి సమానత్వం, కాల పరిమిత ఒప్పందాలు అనుమతించబడతాయి. ఒక సంవత్సరం తర్వాత గ్రాట్యుటీకి అర్హత పొందుతారు.
- **రీస్కిల్లింగ్ నిధి:** తొలగించిన ప్రతి ఉద్యోగిని శిక్షణ ఇవ్వడానికి 15 రోజుల వేతనానికి సమానమైన మొత్తాన్ని అందించడం కోసం ఏర్పాటు చేసిన నిధి.
- **ట్రేడ్ యూనియన్ గుర్తింపు:** సభ్యత్వాలు 51 శాతం పైగా ఉన్న యూనియన్ చర్చల సంఘంగా గుర్తించబడుతుంది.
- **కార్మికుడి యొక్క విస్తరించిన నిర్వచనం:** ఉద్యోగులు, జర్నలిస్టులు, నెలకు 18,000 వరకు సంపాదించే కార్మికులు కూడా ఇందులో ఉన్నారు.
- **మహిళా ప్రాతినిధ్యం:** లింగ సున్నితమైన సమస్యలను పరిష్కరించడానికి ఫిర్యాదుల కమిటీలలో మహిళల దామాషా ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది.
- **ఇంటి నుండి పని చేసే సదుపాయం:** పరస్పర అంగీకారంతో సేవా రంగాలలో అనుమతించబడుతుంది.
- **ట్రిబ్యునల్స్:** వివాద పరిష్కారం కోసం న్యాయ, పరిపాలనా సభ్యునితో కూడిన ఇద్దరు సభ్యుల ట్రిబ్యునల్.
- **ప్రత్యక్ష ట్రిబ్యునల్ అందుబాటు:** 90 రోజుల్లోపు రాజీ విఫలమైన తర్వాత పార్టీలు నేరుగా ట్రిబ్యునల్స్‌ను సంప్రదించవచ్చు.

## నియమావళి 3 సామాజిక భద్రత నియమావళి 2020

*సామాజిక భద్రత నియమావళి ప్రస్తుత తొమ్మిది సామాజిక భద్రత చట్టాలను ఏకీకృతం చేస్తుంది. ఈ నియమావళి జీవితం, ప్రసవం, మాతృత్వం, భవిష్యనిధి వంటి ప్రయోజనాలను కలుపుకుని కార్మికులందరికీ సామాజిక భద్రతను అందిస్తుంది.*

**కీలక అంశాలు**

- **కాలపరిమితి గల ఈపీఎఫ్ విచారణలు:** ఈపీఎఫ్ విచారణలు, వసూళ్ల చర్యలు ప్రారంభించడానికి అయిదు సంవత్సరాల పరిమితి నిర్ణయించబడింది.
- **ఈపీఎఫ్ అప్పీల్ డిపాజిట్ తగ్గింపు:** ఈపీఎఫ్ఓ ఉత్తర్వులకు వ్యతిరేకంగా అప్పీల్ చేసే యజమానులు ఇప్పటి నుండి అంచనా మొత్తంలో కేవలం 25% మాత్రమే డిపాజిట్ చేయాలి.
- **నిర్మాణ సెస్ స్వీయ అంచనా:** భవన, ఇతర నిర్మాణ పనులకు సంబంధించిన సెస్ బాధ్యతలను యజమానులు ఇప్పుడు స్వయంగా అంచనా వేయవచ్చు.
- **గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల చేర్పు:** 'అగ్రిగేటర్', 'గిగ్ వర్కర్', 'ప్లాట్‌ఫారమ్ వర్కర్' అనే కొత్త నిర్వచనాలను సామాజిక భద్రత కవచంలో చేర్చారు.
- **సామాజిక భద్రత నిధి:** అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల కోసం జీవితం, అంగవైకల్యం, ఆరోగ్యం, వృద్ధాప్య ప్రయోజనాలను కల్పించే పథకాలను నిధుల కోసం ప్రత్యేక నిధిని ప్రతిపాదించారు.
- **ఆశ్రితుల విస్తృత నిర్వచనం:** తాతమ్మ, నాన్నమ్మలను కూడా ఆశ్రితులుగా చేర్చారు. మహిళా ఉద్యోగుల అత్తమామలు కూడా ఆశ్రితులుగా పరిగణించబడతారు.
- **ఏకరీతి వేతన నిర్వచనం:** 'వేతనాలు' అనే పదంలో ఇప్పుడు మూల వేతనం, డియర్నెస్ అలవెన్స్, రిటైనింగ్ అలవెన్స్ చేర్చబడ్డాయి.
- **ప్రయాణ ప్రమాదాల చేర్పు:** ఇల్లు, పని ప్రదేశం మధ్య ప్రయాణ సమయంలో జరిగే ప్రమాదాలను ఇప్పుడు ఉద్యోగ సంబంధితమైనవిగా పరిగణిస్తారు.
- **గ్రాట్యుటీ:** అర్హత కాలాన్ని 5 సంవత్సరాల నుండి 1 సంవత్సరానికి తగ్గించారు.

అవకాశాలకు బలమైన బాటలు వేస్తాయి. మన మాతృమూర్తులు, సోదరీమణులు, యువత ప్రత్యేకంగా వీటి ద్వారా లాభం పొందుతారు. ఈ సంస్కరణలు భవిష్యత్తులో కార్మికుల హక్కులను కాపాడే బలమైన వ్యవస్థను సృష్టిస్తుందని, భారతదేశ ఆర్థిక వృద్ధికి జవసత్వాలను తీసుకువస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వసిస్తున్నారు. ఇది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే కాకుండా ఉత్పాదకతను కూడా పెంచుతుంది. ఇది వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది.

భారతదేశ కార్మిక చట్టాలలో చాలా వరకు స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యానంతర ప్రారంభంలో (1930–1950 కాలంలో) రూపొందించినవే. ఆ సమయంలో దేశంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ ప్రపంచం ప్రాథమికంగా భిన్నంగా ఉండేవి. ఇటీవలి దశాబ్దాలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలు తమ కార్మిక నిబంధనలను నవీకరించి, ఏకీకృతం చేసినప్పటికీ,

నియమావళి 4

# వృత్తి భద్రత, ఆరోగ్యం, పని వాతావరణం నియమావళి 2020

*ఈ నియమావళి 13 కేంద్ర కార్మిక చట్టాల సంబంధిత నిబంధనలను క్రోడీకరించి, సరళీకరణ చేసి, హేతుబద్ధీకరణ చేసి రూపొందించారు. ఇది కార్మికుల హక్కులను, సురక్షితమైన పని పరిస్థితులను నిర్ధారిస్తుంది. దీని వల్ల ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. భారత కార్మిక మార్కెట్ మరింత సమర్థవంతంగా, న్యాయంగా, భవిష్యత్‌కు సిద్ధంగా ఉంటుంది.*

కీలక అంశాలు

- **ఏకీకృత నమోదు:** ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ కోసం 10 మంది ఉద్యోగుల ఏకీకృత పరిమితిని నిర్ణయించారు.
- **ప్రమాదకర పనులకు విస్తరణ:** ఒక ఉద్యోగి ఉన్న ఏ సంస్థకైనా ఈ కోడ్ నిబంధనలను ప్రభుత్వం విస్తరించవచ్చు.
- **సరళీకృత సమ్మతి:** సంస్థలకు ఒక లైసెన్స్, ఒక రిజిస్ట్రేషన్ ఒక రిటర్న్ చట్రాన్ని ప్రవేశపెట్టారు.
- **వలస కార్మికుల కోసం విస్తరించిన నిర్వచనం:** : వలస కార్మికుల నిర్వచనంలో ఇప్పుడు ప్రత్యక్షంగా, కాంట్రాక్టర్ల ద్వారా ఉద్యోగం చేస్తున్న కార్మికులు లేదా స్వయంగా వలస వచ్చిన కార్మికులు కూడా ఉన్నారు.
- **ఆరోగ్యం:** ఉద్యోగులకు ఉచితంగా వార్షిక ఆరోగ్య తనిఖీ.
- **నియామక పత్రాలు:** పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి వేతనాలు, సామాజిక భద్రతను సూచించే నియామక పత్రాలను జారీ చేయాలి.
- **మహిళల ఉపాధి:** మహిళలు అన్ని రకాల సంస్థలలో, రాత్రి సమయాల్లో కూడా సమ్మతి తెలపడం ద్వారా భద్రతతో కూడిన పని చేయవచ్చు.
- **మీడియా వర్కర్ యొక్క విస్తరించిన నిర్వచనం:** వర్కింగ్ జర్నలిస్టులు, 'సినీ కార్మికులు'లో ఇప్పుడు అన్ని రకాల ఎలక్ట్రానిక్ మీడియా, ఆడియో-విజువల్ ప్రొడక్షన్‌లోని కార్మికులను కూడా చేర్చారు.
- **అసంఘటిత కార్మికుల కోసం జాతీయ డేటాబేస్:** వలస కార్మికులతో సహా అసంఘటిత కార్మికుల కోసం ఒక జాతీయ డేటాబేస్ ఏర్పాటు చేస్తారు.
- **బాధితులకు పరిహారం:** గాయం లేదా మరణం సంభవించినప్పుడు, విధించిన జరిమానాలో కనీసం 50 శాతం బాధితులకు లేదా వారి చట్టపరమైన వారసులకు పరిహారంగా చెల్లించాలని కోర్టులు ఆదేశించవచ్చు.



- **భద్రతా కమిటీలు:** 500 లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు ఉన్న సంస్థలు యజమాని-కార్మికుల ప్రాతినిధ్యంతో భద్రతా కమిటీలను ఏర్పాటు చేస్తాయి.
- **సామాజిక భద్రతా నిధి:** అసంఘటిత కార్మికుల సంక్షేమం, ఇతర ప్రయోజనాలు చేకూర్చేందుకు ఒక నిధిని ఏర్పాటు చేశారు.

> **"కార్మిక సంస్కరణలు సకాలంలో వేతనాలు, కార్మికులందరికీ సామాజిక భద్రత, సురక్షితమైన, గౌరవప్రదమైన పని ప్రదేశాలను, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు హక్కులను కల్పిస్తాయి. యువత, మహిళల సాధికారతను నిర్ధారిస్తాయి.**
>
> **డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ,**
> **కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి**

భారతదేశం 29 కేంద్ర కార్మిక చట్టాలలో విస్తరించి ఉన్న విభజితమైన, సంక్లిష్టమైన అనేక భాగాలలో, కాలం చెల్లిన నిబంధనలను కొనసాగించింది.

ఈ నిర్బంధ చట్టాలు మారుతున్న ఆర్థిక వాస్తవాలకు, అభివృద్ధి చెందుతున్న ఉపాధి రూపాలకు అనుగుణంగా ఉండేందుకు కష్టసాధ్యమైంది. ఇవి అనిశ్చితిని సృష్టించాయి, కార్మికులకు, పరిశ్రమలకు సమ్మతి భారాన్ని పెంచాయి. నాలుగు కార్మిక నియమావళుల అమలు వలస కాలాల నిర్మాణాలను దాటి ఆధునిక ప్రపంచ ధోరణులకు అనుగుణంగా ఉండవలసిన అవసరాన్ని తెలుపుతుంది. ఈ చట్టాలు కార్మికులను, సంస్థలను రెండింటినీ శక్తివంతం చేస్తాయి. రక్షణ, ఉత్పాదకత, అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ ప్రపంచంతో అనుసంధానించబడిన శ్రామిక శక్తిని నిర్మిస్తాయి. మరింత హుషారైన, పోటీతత్వంతో, స్వావలంబనతో కూడిన దేశానికి మార్గం సుగమం చేస్తాయి.

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు**

# దేశీయ సమగ్ర ఆర్ఈపీఎం ఫ్యాక్టరీతో భారత్‌లో కొత్త అడుగు



కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలపై పత్రిక సమావేశాన్ని చూసేందుకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

***సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ (ఆర్ఈపీఎం) తయారీకి భారత్‌లోనే మొదటి సమగ్ర వ్యవస్థను స్థాపించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ఆర్ఈపీఎం ఎకోసిస్టమ్ భారత్‌ను విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రానిక్స్, ఎయిరోస్పేస్ రక్షణ రంగాలకు తయారీ హబ్‌గా నెలకొల్పుతుంది. దేశంలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా యువతకు భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అదనంగా, కేంద్ర మంత్రివర్గం పూణే మెట్రో రైల్ ప్రాజెక్ట్ దశ-2, రెండు రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కూడా ఆమోదం తెలిపింది...***

**నిర్ణయం: సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీని ప్రోత్సహించడానికి ₹7,280 కోట్ల ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం.**

**ప్రభావం:** ఈ ప్రత్యేక చొరవ ద్వారా భారత దేశంలో ప్రతి సంవత్సరం 6,000 మెట్రిక్ టన్నుల సమగ్ర ఆర్ఈపీఎం తయారీ సామర్థ్యం ఏర్పడుతుంది. ఈ నిర్ణయం పునరుత్పాదక శక్తి, ఈ-మొబిలిటీ, రక్షణ, అంతరిక్ష వంటి వ్యూహాత్మక రంగాల్లో భారతదేశ జాతీయ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. హైటెక్ తయారీకి ప్రోత్సాహం లభిస్తూ, ఆత్మనిర్భరత పెరుగుతుంది. అంతర్జాతీయ ఆర్ఈపీఎం మార్కెట్‌లో భారత్‌ను ప్రధాన తయారీ దేశంగా నిలబెట్టేందుకు కృషి జరుగుతుంది. సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్లు నియోడైమియం, సమారియం వంటి అరుదైన భూమూలకాలు కలిగిన మిశ్రధాతువులతో తయారయ్యే అత్యంత శక్తివంతమైన శాశ్వతమైన మాగ్నెట్లు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, పారిశ్రామిక అవసరాలు, వినియోగదారు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వేగంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా 2025 నుండి 2030 మధ్య భారత్‌లో ఆర్ఈపీఎం వినియోగం రెండింతలు పెరగనుంది. ప్రస్తుతం, భారత్‌లోని ఆర్ఈపీఎం ముడిసరుకులను ప్రధానంగా దిగుమతుల ద్వారా ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకాన్ని మంజూరైన తేదీ నుండి 7 సంవత్సరాల్లో పూర్తి చేయాలి.

**నిర్ణయం:** **పూణే మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండో దశలోని ఖరడీ–ఖడక్‌వాస్లా (లైన్ 4), నాల్ స్టాప్–వార్జే–మానిక్ బాగ్ (లైన్ 4A)లకు కేబినెట్ ఆమోదం..**

**ప్రభావం:** మొత్తం 31.6 కిలోమీటర్ల పొడవుతో 28 ఎలివేటెడ్ స్టేషన్లను కలిగి ఉన్న లైన్ 4, 4A, పూణే తూర్పు, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లోని ఐటీ హబ్‌లు, వాణిజ్య ప్రాంతాలు, విద్యాసంస్థలు, నివాస కేంద్రాలను అనుసంధానం చేస్తాయి. ఈ ప్రాజెక్టును ₹9,857.85 కోట్ల అంచనా వ్యయంతో ఐదేళ్లలో పూర్తి చేయనున్నారు. అంచనాల ప్రకారం, లైన్ 4, 4A పై రోజువారీ ప్రయాణికుల సంఖ్య 2028 ఏడాది నాటికి 4.09 లక్షలకు చేరుకోనుంది. 2038లో ఇది దాదాపు 7 లక్షలకు, 2048లో 9.63 లక్షలకు, 2058లో 11.7 లక్షలకు పైగా పెరుగుతుంది. ఈ కారిడార్ల ఆమోదంతో పూణే మెట్రో నెట్‌వర్క్ 100 కిలోమీటర్లకు మించి విస్తరించనుంది. లైన్ 4, 4Aతో పూణేకి మరిన్ని మెట్రో ట్రాకులు మాత్రమే కాదు, వేగవంతమైన, పచ్చదనంతో కూడిన, మెరుగైన అనుసంధానత లభించనుంది. ఈ కారిడార్ ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. పౌరులకు సురక్షితమైన, నమ్మకమైన, అందుబాటులో ఉన్న ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది.




> **“ మహారాష్ట్ర, గుజరాత్‌లోని నాలుగు జిల్లాల పరిధిలో ఉండే రెండు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులపై మంత్రివర్గ నిర్ణయాలు రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుంది. రవాణా, నిర్వహణ సామర్థ్యం, సేవా విశ్వసనీయత పెరుగుతాయి. బహుళ విధ అనుసంధానత, సరుకు రవాణా సామర్థ్యం కూడా మెరుగవుతుంది.**
>
> **నరేంద్ర మోదీ,** ప్రధాన మంత్రి



**నిర్ణయం:** **మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లోని నాలుగు జిల్లాల పరిధిలోని రెండు రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్ట్ మొత్తం అంచనా వ్యయం ₹2,781 కోట్లు. మహారాష్ట్ర, గుజరాత్‌లోని నాలుగు జిల్లాల పరిధిలోని, ఈ రెండు ప్రాజెక్టులు భారత రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను సుమారు 224 కిలోమీటర్ల మేర విస్తరించనున్నాయి. ఈ ప్రక్రియ ద్వారకాధీశ ఆలయ అనుసంధానాన్ని, సరుకు రవాణా నడవాను మరింత సులభతరం చేస్తుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన మల్టీ–ట్రాకింగ్ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 32 లక్షల జనాభా కలిగిన 585 గ్రామాలకు మెరుగైన అనుసంధానత లభిస్తుంది. లైన్ సామర్థ్యం పెరగడం వల్ల భారత రైల్వే మొబిలిటీ గణనీయంగా మెరుగుపడుతుంది. తద్వారా నిర్వహణ సామర్థ్యం, సేవ విశ్వసనీయత పెరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 18 ఎంటీపీఏల సరుకు రవాణా సామర్థ్యం కలుగనుంది. ఈ ప్రాజెక్ట్ ఫలితంగా 3 కోట్ల లీటర్ల ఇంధనాన్ని ఆదా చేయవచ్చు. 160 మిలియన్ కిలోల కార్బన్ డై ఆక్సైడ్ విడుదలను తగ్గించవచ్చు. ఇది 64 లక్షల చెట్లను నాటినదానితో సమానం. ఈ అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలు ఆత్మనిర్భరత పొందుతారు. ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. –

- దేవభూమి ద్వారకా (ఓఖా) – కనాలుస్ డబ్లింగ్ పనులు – 141 కి.మీ
- బద్లాపూర్ – కర్జాత్ మూడో– నాల్గవ లైన్లు– 32 కి.మీ




## వికసిత భారత్ కోసం
# సరికొత్త భద్రతా వ్యవస్థ దిశగా దేశ ప్రగతి

***2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్, అన్ని రంగాలలో సమగ్ర మార్పునకు నిరంతరం కృషి చేస్తోంది. ఏ దేశానికైనా భద్రత అత్యంత ప్రాధాన్యమైన అంశం. అందువల్ల మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత ద్వారా పోలీసు పరిపాలనను మరింత బలోపేతం చేయడానికి, భవిష్యత్ సాంకేతికతలను ప్రాథమిక స్థాయిలో పోలీసింగ్ అవసరాలకు సరిపోల్చుకోవడానికి, వార్షిక డీజీపీ సమావేశం ఒక వేదికగా పనిచేస్తుంది.***

దేశాన్ని శత్రు దాడుల నుండి రక్షించేందుకు మిషన్ సుదర్శన చక్రను ప్రారంభిస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుండి ప్రకటించారు. ఇదే విధంగా దేశీయంగా కూడా భద్రతా ఏర్పాట్లు నిరంతరం బలోపేతం అవుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా, నవంబర్ 28–30 తేదీల్లో రాయ్‌పూర్‌లో జరిగిన 60వ అఖిల భారత డైరెక్టర్ జనరల్/ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. ఈ సదస్సు యొక్క ఇతివృత్తం "వికసిత్ భారత్: భద్రతా పార్శ్వాలు". దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి సంపూర్ణంగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్న సమయంలోనే, ఇది ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌లో నిర్వహించబడటం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.

పోలీస్ వ్యవస్థ నేటివరకు ఎదుర్కొన్న సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతిని సదస్సులో సమీక్షించారు. సురక్షిత భారత నిర్మాణానికి దిశానిర్దేశక రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడం జరిగింది. ముఖ్యంగా, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడం, ఉగ్రవాదాన్ని అణచివేయడం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, ఫోరెన్సిక్ సైన్స్,

*గత ఏడు సంవత్సరాల్లో 586 శత్రుదుర్భేద్యమైన పోలీస్ స్టేషన్లను నిర్మించడం ద్వారా భద్రత మరింత పెరిగింది. దీని ఫలితంగా, 2014లో 126గా ఉన్న నక్సలిజం ప్రభావిత జిల్లాల సంఖ్య ప్రస్తుతం 11కు తగ్గింది.*

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి.

సదస్సు చివరి రోజున, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ప్రజల్లో ముఖ్యంగా యువతలో, పోలీసులపై ఉన్న అభిప్రాయం మారాల్సిన అత్యవసరతను ప్రస్తావించారు. ఇందుకు సామర్థ్యం, స్పందన, బాధ్యతాయుతత్వం వంటి లక్షణాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రధాని పేర్కొన్నారు. పట్టణ పోలీసింగ్ బలోపేతం, పర్యాటక పోలీసులను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. వలస పాలనా కాలపు శిక్షాస్మృతులను భర్తీ చేసిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్, భారతీయ నాగరిక సురక్షా సంహిత గురించి ప్రజల్లో

## డీజీపీ/ఐజీపీ సదస్సుకు పెరిగిన ప్రాముఖ్యత

2014 నుండి డీజీపీ సదస్సుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గతంలో ఉన్నట్లుగా కేవలం ప్రతీకాత్మకంగా హాజరు కాకుండా, ఈ సమావేశంలో స్వేచ్ఛాయుతమైన, అనధికారిక చర్చలను కూడా ప్రధాని ప్రోత్సహించారు. దేశాన్ని ప్రభావితం చేసే కీలక విధాన రూపకల్పన, అంతర్గత భద్రతా సమస్యలపై ప్రధానమంత్రికి ఉన్నతాధికారులు నేరుగా వివరించడానికి వీలు ఈ సదస్సు వీలు కల్పిస్తుంది. 2014 నుండి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ వెలుపల నిర్వహించే కొత్త పద్ధతిని కూడా ప్రారంభించారు.

- 2014 లో గువహాటిలో నిర్వహించారు.
- 2015లో, కచ్ సింధూశాఖ లోని ధోర్డోలో నిర్వహించారు.
- 2016లో, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడెమీలో నిర్వహించారు.
- 2017లో, తేకన్‌పూర్‌లోని బీఎస్ఎఫ్ అకాడెమీలో నిర్వహించారు.
- 2018లో, కేవడియాలో నిర్వహించారు.
- 2019 లో, పూణేలోని ఐఐఎస్ఈఆర్ లో ఏర్పాటు చేశారు.
- 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా, వర్చువల్ గా జరిగింది.
- 2021 ఏడాదిలో లక్నోలో జరిగింది.
- 2022 సదస్సు న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు.
- 2023 సంవత్సరం జైపూర్ లో నిర్వహించారు.
- 2024 లో సదస్సు భువనేశ్వర్ వేదికగా జరిగింది.
- 2025లో రాయ్‌పూర్ లో నిర్వహించారు.




**"మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, చట్టం అమలు, పునరావాసం, సమాజ స్థాయి ప్రమేయం కలిపి ఒక సమగ్ర ప్రభుత్వ విధానం అవసరం.**

**నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

**కేంద్ర ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా దేశానికి ముప్పుగా ఉన్న మూడు ప్రధాన అంశాలైన నక్సలిజం, ఈశాన్య ప్రాంతం, జమ్ముకశ్మీర్ లకు శాశ్వత పరిష్కారం అందించింది.**

అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు చేసిన కృషికి గానూ ప్రెసిడెంట్స్ పోలీస్ పతకాలను ప్రదానం చేశారు. అలాగే నగర పోలీసింగ్ రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన మూడు నగరాలకు కూడా పురస్కారాలు అందించారు. నగర పోలీసింగ్‌లో నవీకరణలు, మెరుగుదలకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ పురస్కారాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టారు.

నిజానికి, మానవ వనరుల నిర్వహణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటిగా నిలిచింది. దీనిని అంచనా వేయడానికి కారణం ఏమిటంటే, గత ప్రభుత్వాల్లో, డైరెక్టర్లు జనరల్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ల వార్షిక సమావేశాల్లో ప్రధానమంత్రి లేదా హోంమంత్రి కేవలం ప్రారంభ లేదా ముగింపు కార్యక్రమాలకు మాత్రమే పరిమితమవుతూ పాల్గొనేవారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దీనిని మార్చారు. రాష్ట్రాల డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ పోలీస్ సమావేశం అయినా, లేదా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో జరిగిన సమావేశాలైనా ప్రధాని గానీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా గానీ, ప్రారంభం నుండి ముగింపు వరకు పాల్గొని, ఉన్నత స్థాయిలో సమన్వయానికి దారితీసే వ్యవస్థను ఏర్పరిచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ వార్షిక సదస్సుపై ఎల్లప్పుడూ ప్రత్యేక ఆసక్తి చూపుతూ, స్పష్టమైన, వాస్తవిక చర్చలకు ప్రోత్సాహిస్తున్నారు. పోలీసింగ్ రంగంలో కొత్త ఆలోచనలు వెలువడేలా ఉన్నత స్థాయిలో ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టించారు.

సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ సెంటర్ ప్రారంభం

# వైమానిక, నౌకా రంగాలకు కొత్త ఉత్తేజం

***భారతదేశ విమాన, నౌకా రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దాంతోపాటు నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) సౌకర్యాల అవసరం కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, నవంబర్ 26న హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియాను ప్రారంభించారు.***

భారతదేశంలో మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ -ఎంఆర్‌ఓ) పనుల్లో 85 శాతం పని విదేశాల్లోనే జరుగుతోంది. దీని వల్ల సమయం, ఆర్థిక వ్యయం గణనీయంగా పెరుగుతోంది. అదనంగా, విమానాలు తరచుగా ఎక్కువకాలం నిలిచిపోతాయి. భారతదేశం వంటి పెద్ద విమాన మార్కెట్‌కి ఇది అనుకూలం కాదు. అందుకే, భారత్ ఇప్పుడు విమాన సంబంధిత ఎంఆర్‌ఓ వ్యవస్థలపై మాత్రమే కాక, నౌకాశ్రయ రంగానికి సంబంధించిన ఎంఆర్‌ఓ వ్యవస్థలపై కూడా పనిచేస్తోంది. సాఫ్రాన్ శిక్షణ, సాంకేతికత బదిలీ, భారతీయ సంస్థలతో భాగస్వామ్యాలు దేశంలో సహనశీలమైన కార్మిక శక్తిని నిర్మిస్తాయి. తద్వారా రాబోయే సంవత్సరాల్లో మొత్తం ఎంఆర్‌ఓ వ్యవస్థకు కొత్త ప్రేరణ, దిశ లభిస్తుంది. ఈ ఏర్పాట్లు దక్షిణ భారత యువతకు అనేక ఉపాధి అవకాశాలను ఏర్పరుస్తుంది. దేశం విమానయాన రంగంలోని ఎంఆర్‌ఓకి మాత్రమే పరిమితం కావట్లేదు, నౌకా సంబంధిత ఎంఆర్‌ఓ వ్యవస్థపై కూడా పెద్ద ఎత్తున పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

ఈ కొత్త ఏర్పాటు భారతదేశాన్ని ప్రపంచ ఎంఆర్‌ఓ హబ్‌గా స్థాపించడంలో సహాయపడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఇది హైటెక్ ఏరోస్పేస్ ప్రపంచంలో యువతకు కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తుంది. జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్ (సెజ్) లోపల 45,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ అత్యాధునిక సౌకర్యాన్ని సుమారు 1,300 కోట్ల ప్రారంభ పెట్టుబడితో అభివృద్ధి చేశారు. 2035 నాటికి పూర్తిగా కార్యాచరణలోకి వచ్చిన తర్వాత, సంస్థ 1,000 మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులను, ఇంజనీర్లను నియమించుకుంటుంది.





> భారతదేశం వేగవంతమైన వృద్ధిని, స్థిరమైన ప్రభుత్వాన్ని, సంస్కరణ-ఆధారిత మనస్తత్వాన్ని, భారీ యువ ప్రతిభావంతుల సమూహాన్ని, విస్తారమైన దేశీయ మార్కెట్‌ను కలిగి ఉంది. ముఖ్యంగా, భారతదేశంలో పెట్టుబడులు పెట్టే వారిని మేము పెట్టుబడిదారులుగా మాత్రమే కాకుండా సహ-సృష్టికర్తలుగా పరిగణిస్తాం.
>
> **నరేంద్ర మోదీ,** ప్రధాన మంత్రి

నేడు, భారత్ ప్రపంచంలోని అత్యంత వేగంగా పెరుగుతున్న దేశీయ విమాన మార్కెట్లలో ఒకటి. దేశంలో విమాన ప్రయాణానికి డిమాండ్ స్థిరంగా పెరుగుతోంది. తద్వారా భారతీయ విమానయాన సంస్థలు తమ విమానాల అందుబాటును నిరంతరం విస్తరించుకుంటున్నాయి. భారతీయ విమానయాన సంస్థలు 1,500కి పైగా కొత్త విమానాల కోసం ఆర్డర్లు పెట్టాయి. ఇది భవిష్యత్తులో ఎంఆర్‌ఓ వ్యవస్థను మరింత బలపరుస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాఫ్రాన్ బృందాన్ని భారతంలో విమాన ఇంజిన్, భాగాల డిజైన్ అవకాశాలను చూడాలని ప్రోత్సహించారు. నిజానికి, నేటి భారతదేశం కేవలం పెద్దగా కలలు మాత్రమే కనలట్లేదు. పెద్ద నిర్ణయాలను తీసుకుంటూ, ఇంకా పెద్ద ఎత్తులకు చేరుకుంటోంది. ●

ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

"ఒక ఎకరం, ఒక కాలం" : ప్రకృతి వ్యవసాయ నూతన మంత్రం

# ప్రకృతి వ్యవసాయం...

## ప్రపంచ కేంద్రంగా మారే క్రమంలో భారత్

***"ప్రకృతి వ్యవసాయం అనేది భారతీయ స్వదేశీ భావన. ఇది ఎక్కడి నుంచో తీసుకున్నది కాదు. ఇది సంప్రదాయంగా పుట్టి పర్యావరణానికి అనుగుణంగా సాగుతోంది." నవంబర్ 19న తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగిన దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ సదస్సు 2025 ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన మాటలివి. ప్రకృతి వ్యవసాయంలో కొత్త శకానికి నాంది పలికాయి. ఈ వేదిక నుంచే, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో రైతుల భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రధాని మోదీ "ఒక ఎకరం, ఒక కాలం" అనే భావనను అందించారు...***

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, సంస్కృతికి.. వ్యవసాయం, రైతులు గుండెకాయ లాంటివారు. స్థూల దేశీయ ఉత్పత్తిలో (జీడీపీ) వ్యవసాయ రంగ వాటా 17 శాతం మాత్రమే కాకుండా, దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉపాధిని కల్పిస్తోంది. అందుకే, గత 11 ఏళ్లుగా, కేంద్ర ప్రభుత్వం ఈ రంగానికి విస్తృత కృషి చేస్తూ.. భారతదేశాన్ని వ్యవసాయ స్వయం సమృద్ధి వైపు నడిపిస్తోంది. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఈ ఏడాది రైతులకు 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా సాయం అందింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రారంభమై నవంబర్ 2025 నాటికి ఒక సంవత్సరం పూర్తయింది. ఈ కాలంలో సుమారు ఐదున్నర లక్షల మంది అన్నదాతలు ఈ మిషన్‌లో చేరారు. దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ సదస్సు 2025 ప్రారంభోత్సవ వేడుకలో, ప్రకృతి వ్యవసాయానికి భారతదేశం అంతర్జాతీయ కేంద్రంగా మారే దిశగా పయనిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. ప్రస్తుతం దేశ యువత వ్యవసాయాన్ని ఆధునిక అవకాశంగా విస్తరించదగిన రంగంగా చూస్తున్నారు. ఇది దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన



జాతీయ రైతు దినోత్సవం - డిసెంబర్ 23

# రైతుల అభ్యుదయం...
## బలోపేతమవుతున్న గ్రామీణ ఆర్థికం



**రైతులు, దేశానికి ప్రాణదాతలుగా, “అన్నదాతలు”గా గౌరవించబడే వారు, భారత అభ్యుదయానికి పునాదిగా నిలుస్తారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరుపుకునే జాతీయ రైతు దినోత్సవం, రైతుల సేవలను స్మరించుకుంటుంది. ఈ సందర్భంగా, గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాలు, కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎలా బలపరుస్తుందో తెలుసుకుందాం. రైతులను స్వయం సమృద్ధిగా మార్చేందుకు, వారి ఆదాయాన్ని పెంచేందుకు, న వభారతంలో అభ్యున్నతిని కలిగించేందుకు చేస్తున్న కృషిని తెలుసుకుందాం...**

**వ్యవసాయం, రైతాంగ సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపులు**

| | |
|---|---|
| ₹21,933 కోట్లు | ₹1,37,756 కోట్లు |
| 2013-14 | 2025-26 |

**విజయానికి ప్రతీక** (జూలై 2025 నాటి డేటా)

**24.88** లక్షల మంది రైతులు ప్రధాన్ మంత్రి కిసాన్ మాంధాన్ యోజనలో చేరారు.

**2016 నుంచి ఇప్పటివరకు పీఎం ఫసల్ బీమా యోజన కింద 78.41 కోట్ల దరఖాస్తులు బీమా చేశారు. రూ.1.83 లక్షల కోట్ల మేర క్లెయిమ్‌లకు చెల్లింపులు జరిగాయి.**

- **పంటలకు వన్యప్రాణుల వల్ల కలిగే నష్టం, వరి పంట నీట మునగడం, రెండూ పీఎంఎఫ్‌బీవై లో చేర్చారు. వన్యజీవుల వల్ల పంటనష్టం స్థానిక ప్రమాదాల విభాగంలో ఐదవ ‘యాడ్-ఆన్ కవర్’గా గుర్తించారు. రైతులు 72 గంటల్లో జియోట్యాగ్డ్ ఫోటోలతో పంట నష్టం వివరాలను క్రాప్ ఇన్సూరెన్స్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇది 2026 ఖరీఫ్ సీజన్ నుంచే దేశవ్యాప్తంగా అమలులోకి రానుంది.**

ప్రధాన్ మంత్రి కృషి సించాయీ యోజన కింద 2021-26 సంవత్సరాలకు **₹93,000** కోట్లకు పైగా కేటాయించబడింది. 112 సాగునీటి ప్రాజెక్టులు అమలు చేయబడ్డాయి. వర్షాలపై ఆధారపడటం తగ్గింది.

**7.71** కోట్ల మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకం ద్వారా రూ.10 లక్షల కోట్ల రుణాలు పొందారు, రుణపరిమితిని రూ.5 లక్షలకు పెంచారు.

**25.17 కోట్ల భూసార కార్డులు జారీ చేశారు. 8,272 భూసార పరీక్షా ప్రయోగశాలలు స్థాపించారు.**

ఊతాన్ని ఇస్తుంది.ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడం 21వ శతాబ్దపు వ్యవసాయ రంగానికి కీలక అవసరం. ఇటీవలి సంవత్సరాలలో, ఆహారం కోసం పెరుగుతున్న డిమాండ్ కారణంగా వ్యవసాయ క్షేత్రాల్లో, పంట పొలాల్లో రసాయనాల వినియోగం అధికమైంది. రసాయన ఎరువులు, పురుగుమందులను మితిమీరి వినియోగించడం ద్వారా నేల సారం తగ్గిస్తోంది. తేమపై ప్రభావం చూపుతోంది. దీనితో పాటు, వ్యవసాయ ఖర్చు కూడా క్రమంగా పెరుగుతోంది. ఈ సమస్యకు పరిష్కారం వైవిధ్యమైన పంటలు వేయడం, ప్రకృతి వ్యవసాయంలో ఉంది. ఈ వాస్తవాల ఆధారంగా, మనం ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇది మన దార్శనికత, మన అవసరం కూడా. ప్రకృతి వ్యవసాయం వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో మనకు సహాయపడుతుంది. ఇది మన నేల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇది హానికరమైన రసాయనాల నుండి ప్రజలను కూడా రక్షిస్తుంది. ఈ ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్‌పిఓ(ఫార్మర్ ప్రొడ్యూజర్ ఆర్గనైజేషన్)లు కీలక పాత్ర పోషిస్తాయి. గత కొన్నేళ్లుగా, 10వేల ఎఫ్‌పిఓలు ఏర్పాటు చేయబడ్డాయి. ఎఫ్‌పిఓల మద్దతుతో, మనం చిన్న క్లస్టర్లు లేదా రైతుల సమూహాలను సృష్టించాలి. క్లీనింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ కోసం సౌకర్యాలను కల్పించి, నేరుగా ఆన్‌లైన్ మార్కెట్‌లకు అనుసంధానించాలి. ఇది ప్రకృతి వ్యవసాయంలో ఉన్న రైతులకు లాభాల అవకాశాలను మరింత పెంచుతుంది.

### ప్రకృతి వ్యవసాయానికి మూల సిద్ధాంతం బహుళ పంటల సాగు

దక్షిణ భారతదేశంలోని రైతాంగం వ్యవసాయ ఆవిష్కరణలను భారతీయ

### రైతుల ఖాతాల్లో రూ.4 లక్షల కోట్లు జమ

రైతులను శక్తివంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించిన పీఎం-కిసాన్ పథకం కింద 19 నవంబర్ 2025 వ తేదీన, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 21వ విడతగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి 18 వేల కోట్ల రూపాయలను జమ చేశారు. ఇప్పటివరకు ఈ పథకం కింద చిన్న రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా జమ చేశారు.

### చదువుకున్న యువత కూడా ఇప్పుడు వ్యవసాయ శిక్షణ వైపే

సహజ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న అన్నదాతలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. రైతులు దక్షిణ భారతదేశంలోని 100కిపైగా సహజ ఉత్పత్తుల గురించి వారు ఆయనకు వివరించారు. వాటిలో తేనెను ప్రధానంగా చూపిస్తూ, వెయ్యికి పైగా సాంప్రదాయ బియ్యం రకాలు, వైట్ టీతో సహా నాలుగు రకాల టీ, అరటి వ్యర్థాలతో తయారైన ఉత్పత్తులు ఉన్నాయి. అదేవిధంగా 25 భౌగోళిక గుర్తింపు(జీఐ) పొందిన ఉత్పత్తుల వివరాలు కూడా అందించారు. గ్రామాల పరిశుభ్రత, పశుసంవర్ధక పరిరక్షణ కోసం గుజరాత్‌లోని "క్యాటిల్ హాస్టల్" భావన గురించి ప్రధానమంత్రి పేర్కొన్నారు. యువత శిక్షణకు వస్తున్నారా అని అడగగా, పెద్ద సంఖ్యలో యువకులు చురుకుగా పాల్గొంటున్నారని రైతులు తెలిపారు. ఇంతకుముందు ఇలాంటి వ్యక్తులను విచిత్రంగా భావించేవారు. కానీ ఇప్పుడు వారు నెలకు 2 లక్షల రూపాయలు సంపాదిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



### 5.45 లక్షల హెక్టార్లకు పైగా విస్తరించిన సహజ వ్యవసాయం

2024 నవంబర్ 25న కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన రూ.2,481 కోట్లు వ్యయంతో కూడిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌లో 2025 ఆగస్ట్ నాటికి, 14.3 లక్షలకుపైగా రైతులు చేరారు. ఈ రైతులు 5.45 లక్షల హెక్టార్లకు పైగా భూమిపై సహజ వ్యవసాయం చేస్తున్నారు. ఈ మిషన్ కింద ప్రతి రైతుకు రెండు సంవత్సరాల పాటు సంవత్సరానికి (ప్రతి ఎకరానికి) ₹4,000 ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారు.

- వ్యవసాయ మౌలిక సదుపాయాల కింద 1,13,419 ప్రాజెక్టులకు 66,310 కోట్ల ఆమోదాలు లభించాయి. 1,07,502 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి.
- ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల కోసం 1.8 లక్షల కేంద్రాలను వన్-స్టాప్ షాపులుగా ఏర్పాటు చేశారు.
- పరంపరాగత కృషి వికాస్ యోజన కింద 52,289 క్లస్టర్ల రూపకల్పన ద్వారా 14.99 లక్షల హెక్టార్ల భూమిలో సేంద్రీయ వ్యవసాయాన్ని తీసుకువచ్చారు. 25.30 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.
- ఇ-నామ్‌లో 1.79 కోట్లకు పైగా రైతులు, 4,518 ఎఫ్‌పీఓలు నమోదు అయ్యాయి. అలాగే సుమారు 4.5 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం ఇ-నామ్‌లో జరిగింది.
- 2014లో కేవలం 2 మాత్రమే ఉన్న మెగా ఫుడ్ పార్కులు ఇప్పటి వరకు 41గా స్థాపించబడ్డాయి.

### సహజ వ్యవసాయం ద్వారా ప్రయోజనాలు...

భారతీయ వ్యవసాయ వ్యవస్థల పరిశోధనా సంస్థ 16 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లోని 484 మంది రైతుల పొలాలపై నిర్వహించిన అధ్యయనంలో, సహజ వ్యవసాయం భూసార సేంద్రీయ కర్బన శాతాన్ని 0.25% పెంచుతుందని, ఉత్పత్తి వ్యయాన్ని 29% తగ్గిస్తుందని వెల్లడించింది. ఐసీఏఆర్ అధ్యయనం ప్రకారం, మూడు రాష్ట్రాల్లో లాభ-వ్యయ నిష్పత్తి 15% నుండి 270% వరకు మెరుగుపడింది.

వ్యవసాయ మూల సిద్ధాంతంతో మిళితం చేస్తూ ముందడుగు వేస్తున్నారు. ఈ విధానంలో బహుళ-సాంస్కృతిక వ్యవసాయం కూడా ఉంది. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో.. ముఖ్యంగా కేరళ, కర్ణాటకలోని కొండప్రాంతాల్లో రైతులు ఒకే పొలంలో కొబ్బరి, అరెక, వివిధ రకాల ఫలవృక్షాలను కలిపి పెంచుతున్నారు. కింది భాగాల్లో మసాలాలు, మిరియాలను సాగు చేస్తున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా దీనినే సహజరీతిలో సాగు పద్ధతులకు మూల తత్వంగా భావిస్తున్నారు. ఈ విధమైన వ్యవసాయ నమూనాను జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఉన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాల్లో ఈ రకమైన సహజ వ్యవసాయాన్ని ఎలా అమలు చేయవచ్చో రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని ఆయన పిలుపునిచ్చారు. దక్షిణ భారతదేశాన్ని వ్యవసాయానికి జైవిక విశ్వవిద్యాలయంగా మోదీ వివరించారు.

## సహజ వ్యవసాయం శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఉద్యమంగా మారాలి

సహజ వ్యవసాయం నిజంగా శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఉద్యమంగా మారేలా మనం చూడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన పిలుపునిచ్చారు. సహజ వ్యవసాయాన్ని వ్యవసాయ పాఠ్యాంశాల్లో ప్రధాన భాగంగా చేయాల్సిందిగా, గ్రామాలకు వెళ్లి, రైతుల పొలాలనే ప్రయోగశాలలుగా మార్చాలని శాస్త్రవేత్తలకు, సంస్థలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. రైతుల సాంప్రదాయ జ్ఞానం, సైన్స్ శక్తి, ప్రభుత్వ మద్దతు కలిస్తే, రైతులు అభివృద్ధి చెందుతారు. మన భూమాత ఆరోగ్యంగా ఉంటుంది. ●

ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

# అణు శక్తి

## వికసిత భారత నిర్మాణానికి కీలక శక్తి

*భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న సంకల్పాన్ని వేగవంతం చేయడంలో అణు శక్తి పాత్ర మరింత శక్తివంతంగా మారుతోంది. పరిశుభ్రమైన, నమ్మకమైన, దీర్ఘకాలిక ఇంధన వనరుగా దాని పరిధిని విస్తరించడం, స్వదేశీ సాంకేతికతలను అమలు చేయడం, అభివృద్ధి చెందుతున్న పరిశోధనా సామర్థ్యాలు, అత్యాధునిక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ద్వారా, భారత్ నేడు ప్రపంచ అణుశక్తి దేశాలలో బలమైన స్థానాన్ని సంపాదించింది. ఈ కృషితో, భారత్ సుస్థిరమైన, సురక్షితమైన, స్వయం సమృద్ధి గల ఇంధన భవిష్యత్తు దిశగా పయనిస్తుంది...*

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే విస్తృత లక్ష్యాలను చేరుకోవడం కోసం భారత ప్రభుత్వం ఇంధన విశ్వసనీయతను నిర్ధారించడం జీవ ఇంధనాలపై ఆధారపడ్డాన్ని తగ్గించడం వంటి దీర్ఘకాలిక ఇంధన మార్పుల వ్యూహాల ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించింది. దీనిలో భాగంగా, 2047 నాటికి 100 గిగావాట్ల అణుశక్తి సామర్థ్యాన్ని సాధించాలన్న మహత్తర లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో, స్వదేశీ అణు సాంకేతికత, ప్రజా–ప్రైవేటు భాగస్వామ్యాలపై దృష్టి సారిస్తూ వ్యూహాత్మక చర్యలు, మౌలిక సదుపాయాల పెట్టుబడుల దిశగా అడుగులు వేస్తోంది.

ఇంధన భద్రతను సాధించడంలో అణుశక్తి కీలక భాగమని గుర్తిస్తూ, భారత ప్రభుత్వం “వికసిత భారత అణుశక్తి మిషన్”ను ప్రారంభించింది.



## భారతదేశ అణు సామర్థ్యాన్ని విస్తరించడానికి ప్రభుత్వ చొరవలు

భారతదేశంలోని పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి, పర్యావరణ లక్ష్యాలను సాధించడానికి దేశం అణు శక్తి సామర్థ్యాన్ని వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుత 8,780 మెగావాట్ల అణు శక్తి సామర్థ్యాన్ని 2031-32 నాటికి 22,480 మెగావాట్లకు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విస్తరణలో గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, హరియాణా, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో కలిపి 8,000 మెగావాట్ల సామర్థ్యంతో పది రియాక్టర్ల నిర్మించి ప్రారంభించనుంది. 2031-32 నాటికి పూర్తయ్యే విధంగా మరో పది రియాక్టర్ల కోసం ప్రాజెక్టు పూర్వ కార్యాచరణలు ప్రారంభించబడ్డాయి. అదనంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అమెరికా సహకారంతో 6 x 1208 మెగావాట్ల అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి ప్రభుత్వం మౌలిక అనుమతిని ఇచ్చింది.

2024 సెప్టెంబర్ 19న, అణు శక్తి రంగంలో దేశం ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. దేశంలోని అతిపెద్ద రియాక్టర్లలో ఒకటైన రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్ యూనిట్ 7 మూడవ స్వదేశీ అణు రియాక్టర్ ప్రధాన ఘట్టాన్ని సాధించింది. ఈ ప్లాంట్ నియంత్రిత అణు విచ్ఛిన్న శ్రేణి ప్రతిచర్యను ప్రారంభించింది. ఇది స్వదేశీ సాంకేతికతతో నడిచే అణు రియాక్టర్లను నిర్మించడంలో, నిర్వహించడంలో భారత సామర్థ్యం పెరుగుతుంది అనడానికి చిహ్నంగా నిలుస్తోంది.

- 2047 నాటికి, భారతదేశం అణు శక్తి సామర్థ్యాన్ని పదింతలు పెంచాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది.
- 2014-15లో 35,592 మిలియన్ యూనిట్లుగా ఉన్న వార్షిక అణు విద్యుత్ ఉత్పత్తి 2024-25లో 56,681 మిలియన్ యూనిట్లకు **పెరిగి 60 శాతం వృద్ధి నమోదు చేసింది.**
- న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) నిర్వహిస్తున్న 25 అణు రియాక్టర్లలో, స్థాపిత అణు సామర్థ్యం 2014లో సుమారు 4,780 మెగావాట్ల నుండి 2025లో 8,780 మెగావాట్లకు **పెరిగి 71 శాతం వృద్ధి సాధించింది.**





> సంస్కరణ అనేది నిరంతర ప్రక్రియ. కాలం, పరిస్థితుల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు చేపట్టాలి. అణుశక్తి రంగంలో మేము ప్రధాన సంస్కరణలు చేపట్టాం. ఇప్పుడు అణుశక్తి రంగంలో ప్రైవేట్ రంగానికి కూడా ద్వారాలు తెరిచాం. మన బలాలను మిళితం చేయాలని అనుకుంటున్నాం.
>
> **నరేంద్ర మోదీ,** ప్రధాన మంత్రి

### గత 11 సంవత్సరాల్లో ప్రారంభించబడిన కొత్త అణు రియాక్టర్లు






ఈ కార్యక్రమం దేశీయ అణు సామర్థ్యాలను పెంచడం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, చిన్న మాడ్యులర్ రియాక్టర్లు వంటి ఆధునిక అణు సాంకేతికతలను వేగంగా అమలు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లను కేటాయించింది. 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ డిజైన్‌తో రూపొందించి, నిర్వహణ సామర్థ్యం గల చిన్న మాడ్యులర్ రియాక్టర్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం.

G20 SOUTH AFRICA 2025

# ఏకత్వం, సమానత్వం, సుస్థిరత్వం
# శిఖరాగ్ర సమావేశ ప్రధానాంశాలు

***దక్షిణాఫ్రికాలోని జోహానెస్‌బర్గ్‌లో నిర్వహించిన జీ20 శిఖరాగ్ర సమావేశం, అంతర్జాతీయ భాగస్వామ్యం, సామాజిక న్యాయం సుస్థిరమైన అభివృద్ధి వంటి అంశాల్లో సరికొత్త అంశాలకు నాంది పలికింది. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాఫోసా ఆహ్వానం మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 21 నుంచి 23 వరకు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ప్రధాని పర్యటనలో భాగంగా, సమ్మిట్, పలు సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. అనేక అంతర్జాతీయ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఈ సమయంలో పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.***



2023లో భారత అధ్యక్షతన నిర్వహించిన జీ20 సదస్సులో ఆఫ్రికన్ యూనియన్‌ను సభ్యదేశంగా చేర్చారు. నవంబర్ 21 నుండి 23 వరకు దక్షిణాఫ్రికాలో తొలిసారిగా జీ20 సదస్సు నిర్వహించారు. ఈసారి జీ20 సదస్సు ఇతివృత్తం 'ఐక్యత, సమానత్వం సుస్థిరత్వం'. ఈ సదస్సు ద్వారా దక్షిణాఫ్రికా, భారత్, బ్రెజిల్ దేశాల్లో జరిగిన గత శిఖరాగ్ర సమావేశాల ఫలితాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. 12వసారి జీ20 సదస్సుకు హాజరైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, 'వసుధైవ కుటుంబకం', 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్' అనే సిద్ధాంతాలకు అనుగుణంగా భారత దృష్టికోణాన్ని ప్రతిపాదించారు.

## మొదటి సెషన్

నవంబర్ 22న జరిగిన సమావేశ తొలి సెషన్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, నైపుణ్య వలసలు, పర్యాటకం, ఆహార భద్రత, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణ, మహిళా సాధికారత వంటి అంశాలపై దక్షిణాఫ్రికా అధ్యక్షతన ప్రశంసనీయమైన ప్రగతి జరిగిందని పేర్కొన్నారు. గత ఎన్నో దశాబ్దాలుగా జీ20 ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, గ్లోబల్ ఫైనాన్స్‌ను తీర్చిదిద్దుతూ వచ్చింది. జీ20 పరిధిలో గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ (ప్రపంచ సాంప్రదాయ జ్ఞాన భాండాగారం)ను స్థాపించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రతిపాదించారు. ఇది భారత జ్ఞాన వ్యవస్థల ప్రారంభానికి పునాది కావచ్చని ఆయన తెలిపారు. మానవ సమష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు చేరవేసే అంతర్జాతీయ వేదికగా ఇది మారే అవకాశముందని పేర్కొన్నారు.

సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఆఫ్రికా అభివృద్ధి, యువ ప్రతిభకు ప్రోత్సాహం ప్రపంచ ప్రయోజనాలకు

అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కారణంగా 'భారత్ జీ20 ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రతిపాదించింది. ఇది వివిధ రంగాల్లో 'ట్రెయిన్–ది–ట్రైనర్స్' నమూనా ప్రకారం పనిచేయగలదని భావిస్తున్నారు. వచ్చే దశాబ్దంలో ఆఫ్రికాలో పది లక్షల మంది శిక్షకులను తీర్చిదిద్దడం సమష్టి లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అదేవిధంగా, ప్రపంచ ఆరోగ్య సంక్షోభాలు లేదా ప్రకృతి విపత్తుల సందర్భంలో తక్షణమే సేవలందించేందుకు సిద్ధంగా ఉండేలా జీ20 దేశాల వైద్య నిపుణులతో కూడిన గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని భారత్ ప్రతిపాదించింది. ప్రపంచ సంస్థలన్నింటిలో గ్లోబల్ సౌత్ స్వరాన్ని మరింత బలంగా వినిపించేలా మనమందరం కలిసి పనిచేయాలని ఆయన అభిలషించారు.

## రెండవ సెషన్

ప్రకృతి వైపరీత్యాలు మానవజాతికి పెద్దసవాలు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అందువల్ల, ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలపరచడం అవసరమని ఆయన తెలిపారు. ఈ దృష్టితోనే భారత్ తన జీ 20 అధ్యక్షతలో డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని తెలిపారు. దక్షిణాఫ్రికా కూడా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లింది. అంతరిక్ష సాంకేతికత మానవాళి అంతటికీ ప్రయోజనకారిగా ఉంటుందని భారత్ నమ్ముతుంది. అందుకే, జీ 20 ఓపెన్ శాటిలైట్ డేటా పార్ట్‌నర్‌షిప్‌ను భారత్ ప్రతిపాదించింది. దీని ద్వారా జీ 20 దేశాల స్పేస్ ఏజెన్సీల ఉపగ్రహ డేటా, విశ్లేషణలు గ్లోబల్ సౌత్ దేశాలకు మరింత సులభంగా, పరస్పర అనుకూలంగా, ఉపయోగకరంగా మారతాయి.

సుస్థిరత్వం, పరిశుభ్ర ఇంధనం ప్రపంచ అభివృద్ధికి అత్యవసరం. ఈ దారిలో క్రిటికల్ మినరల్స్ కీలకపాత్ర పోషిస్తాయి. అందువల్ల, జీ 20 క్రిటికల్ మినరల్ సర్క్యులారిటీ ఇనిషియేటివ్‌ను భారత్ ప్రతిపాదించింది. ఇది రీసైక్లింగ్, అర్బన్ మైనింగ్, సెకండ్–లైఫ్ బ్యాటరీలు వంటి ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. జీ 20 న్యూఢిల్లీ సదస్సులో భారత్ 2030 నాటికి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని మూడు రెట్లు, ఇంధన సామర్థ్యాన్ని రెండింతలు పెంచుతామని సంకల్పించింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి అభివృద్ధి చెందిన దేశాలు తాము ఇచ్చిన హామీల ప్రకారం చవకైన వాతావరణ నిధులు, సాంకేతికతలను సమయానికి అందించాల్సిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

**అభివృద్ధి, ప్రగతి, సమగ్ర శ్రేయస్సు కోసం భారత దృష్టికోణాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ 20 శిఖరాగ్ర సమావేశంలో పేర్కొన్నారు. అందులోని ముఖ్యాంశాలు..**

1. **జీ 20 గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రీపాజిటరీ ఏర్పాటు:** ఇది మానవజాతి సమష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సంరక్షించి అందుబాటులో ఉంచే కార్యక్రమం.
2. **జీ 20 ఆఫ్రికా స్కిల్స్ మల్టీప్లయర్ ఏర్పాటు:** ఆఫ్రికా యువత కోసం నైపుణ్యాల అభివృద్ధిలో 10 లక్షల ధృవీకరించబడిన శిక్షకులను సిద్ధం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించారు. ఇది ఆఫ్రికా ఖండంలో స్థానిక సామర్థ్యాలను పెంపొందించి, దీర్ఘకాలిక అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.
3. **జీ–20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్ నిర్మాణం:** ప్రతి జీ 20 దేశం నుంచి వైద్య నిపుణులు సమీకరించబడే ఈ బృందాన్ని ఆరోగ్య సంక్షోభాలకు ప్రపంచంలోని ఏ ప్రాంతంలో వచ్చినా వేగంగా చేరవేయవచ్చు.
4. **జీ 20 ఓపెన్ శాటిలైట్ డేటా పార్ట్‌నర్‌షిప్ స్థాపించడం:** ఈ కార్యక్రమం ద్వారా జీ 20 దేశాల స్పేస్ ఏజెన్సీల ఉపగ్రహ డేటాను అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందుబాటులో ఉంచి వ్యవసాయం, చేపలు పెంపకం, విపత్తు నిర్వహణ వంటి రంగాలకు ఉపయోగపడేలా చేస్తారు.
5. **జీ–20 క్రిటికల్ మినరల్స్ సర్క్యులారిటీ ఇనిషియేటివ్ ఏర్పాటు:** ఈ చర్య రీసైక్లింగ్, అర్బన్ మైనింగ్, సెకండ్–లైఫ్ బ్యాటరీలు వంటి ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఇది సరఫరా గొలుసు భద్రతను పెంపొందించడంతో పాటు అధునాతన అభివృద్ధి అవకాశాలను బలపరుస్తుంది.
6. **డ్రగ్ టెరర్ నెక్సస్(మాదకద్రవ్య తీవ్రవాద సంబంధాలు) ను ఎదుర్కోడానికి జీ 20 ఇనిషియేటివ్ ఏర్పాటు:** ఈ కార్యక్రమం మాదక ద్రవ్యాల అ-క్రమ రవాణాను అడ్డుకోవడమే కాకుండా, మాదక ద్రవ్య తీవ్రవాద ఆర్థిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.



# అంతర్జాతీయ నాయకులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వైపాక్షిక చర్చలు

*ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాఫోసా, కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ, ఇటలీ ప్రధాన మంత్రి జోర్జియా మెలోనీ, జపాన్ ప్రధాన మంత్రి సనట్ టకాయిచి, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.*



## అంతర్జాతీయ సంస్థలు 21వ శతాబ్దపు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి : ఇబ్సా ఏకాభిప్రాయం

ఇబ్సా (ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా) కేవలం మూడు దేశాల సమూహం మాత్రమే కాదు. ఇది మూడు ఖండాలు, మూడు ప్రధాన ప్రజాస్వామ్య శక్తులు, మూడు పెద్ద ఆర్థిక వ్యవస్థలను కలుపుతున్న ఒక కీలక వేదిక. ఈ మూడు దేశాలన్నీ ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ సంస్థలు 21వ శతాబ్దపు వాస్తవాలకు పూర్తిగా దూరంగా ఉన్నాయని అంగీకరించాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఈ మూడు దేశాల్లో ఒక్కదానికి కూడా శాశ్వత సభ్యత్వం లేదు. ఇది నేటి ప్రపంచాన్ని అంతర్జాతీయ సంస్థలు ప్రతిబింబించలేకపోతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. అందువల్ల, సంస్థాగత సంస్కరణలు ఇక ఎంపిక కాదు, ఒక అవసరం అని ఇబ్సా ఏకగ్రీవంగా ప్రపంచానికి సందేశం చాటింది. ఈ సంవత్సరంలో ఇబ్సా అధ్యక్షతను బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా నిర్వహించారు. ఈ సమావేశంలో, మూడు దేశాల జాతీయ భద్రతా సలహాదారుల తొలి సమావేశం 2021లో భారత్ నిర్వహించిన ఇబ్సా అధ్యక్షతలో జరిగిన విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భద్రతా సహకారాన్ని బలపరచడానికి ఈ ప్రక్రియను సంస్థాగతం చేయవచ్చని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల విషయానికి వస్తే, ప్రధాని మోదీ బలమైన సమన్వయం అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదంతో పోరాడటంలో ఏ విధమైన ద్వంద్వ ప్రమాణాలకు కూడా చోటు ఉండకూడదని స్పష్టం చేశారు. మానవ-కేంద్రిత అభివృద్ధిని సాధించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో, యూపీఐ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కోవిన్ వంటి ఆరోగ్య ప్లాట్‌ఫార్మ్‌లు, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్, మహిళా ఆధ్వర్యంలోని సాంకేతిక కార్యక్రమాలను పరస్పరం పంచుకోవడానికి ఇబ్సా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించారు.



**ఇండియా - దక్షిణాఫ్రికా**

ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించి, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, నైపుణ్యాభివృద్ధి, మైనింగ్, యువత, ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక రంగాల్లో అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించే మార్గాలను కూడా చర్చించారు. దక్షిణాఫ్రికా చిరుతలను భారత్‌కు పంపించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశాధ్యక్షుడు రామాఫోసాకు ధన్యవాదాలు తెలిపారు. భారత్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో పాల్గొనాలని ఆయనను ఆహ్వానించారు.

AI IMPACT SUMMIT भारत 2026 INDIA

*2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. ఈ సదస్సు ఇతివృత్తం "సర్వ జన హితం – సర్వ జన సుఖం. ఈ సమ్మిట్‌లో పాల్గొనాలని జీ20 దేశాలను భారత్ ఆహ్వానించింది.*



### ఇండియా- కెనడా

ఇరు దేశాల ప్రధాన మంత్రులు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, విద్య, అంతరిక్షం, విజ్ఞాన సాంకేతికత, ఇంధన రంగాలలో సహకారం గురించి చర్చించారు. ఫిబ్రవరి 2026లో భారత్ ఆతిథ్యం ఇస్తున్న ఏఐ శిఖరాగ్ర సదస్సుకు మద్దతు తెలుపుతున్నట్టు ప్రధాని కార్నీ తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు రెండింతలు చేయాలన్న లక్ష్యంతో, ఉన్నతస్థాయి సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) కోసం చర్చలు ప్రారంభించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఉన్నత స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా కొనసాగించడం ఎంతో ప్రధానమని ఇరు నేతలు అంగీకరించారు.



### ఇండియా- జపాన్

నాగరిక సంబంధాలు, ఉమ్మడి విలువలు, పరస్పర సౌహార్దత, స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్‌కు నిబద్ధత ఆధారంగా భారతదేశం-జపాన్ దేశాలు ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను ఇరు దేశాధినేతలు పునరుద్ఘాటించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, అభివృద్ధి, స్థిరత్వం కోసం భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని మరింతగా దృఢపరిచేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు ఇద్దరు నాయకులు స్పష్టం చేశారు.15వ భారత్-జపాన్ వార్షిక సదస్సు అనంతరం ద్వైపాక్షిక సంబంధాలలో వచ్చిన స్థిరమైన పురోగతిని ఇరు నేతలు గుర్తించారు.



### ఇండియా- ఇటలీ

రెండు దేశాలు "ఉగ్రవాద నిధుల సమీకరణను ఎదుర్కోవడానికి భారత్-ఇటలీ సంయుక్త కార్యాచరణను ఆమోదించాయి. ఈ కార్యక్రమం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం, అలాగే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్), గ్లోబల్ కౌంటర్ టెర్రరిజమ్ ఫోరమ్ (జీసీటీఎఫ్) వంటి బహుపాక్షిక వేదికల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇరు దేశాధినేతలు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, అంతరిక్షం, విజ్ఞానం, సాంకేతికత, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిని సమీక్షించారు. అలాగే, సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025-29 పురోగతిపై ఇద్దరు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.



### ఇండియా- ఆస్ట్రేలియా

ఇరు దేశాల నాయకులు రాజకీయ, వ్యూహాత్మక అంశాలు, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కీలక ఖనిజాలు, సాంకేతికత, రవాణా, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశాలను చర్చించారు. అంతేకాక, పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ విషయాలపై వారు అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి తమ కట్టుబాటును ఇరు నేతలు పునరుద్ధరించారు.

**జీ20లో భారత్ సందేశం:**

- వృద్ధి సుస్థిరమైనదిగా ఉండాలి
- వాణిజ్యం నమ్మదగినది ఉండాలి
- ప్రగతి సమ్మిళితమైనదిగా ఉండాలి
- ఆర్థిక వ్యవస్థ సమానత్వాన్ని కలిగి ఉండాలి

## మూడవ సెషన్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శిఖరాగ్ర సదస్సులోని మూడవ సెషన్‌లో ("ఇతివృత్తం: కృత్రిమ మేధస్సు, క్రిటికల్ మినరల్స్, యోగ్యమైన ఉద్యోగంలో అందరికీ న్యాయసమ్మతమైన, సమాన భవిష్యత్తు) పాల్గొని ప్రసంగించారు. క్రిటికల్ టెక్నాలజీల ప్రోత్సాహంలో భూకంపం తరహా మార్పు అవసరమని ఆయన పిలుపునిచ్చారు. అవి "ఆర్థిక కేంద్రీకృతం కాకుండా, మానవ కేంద్రీకృతంగా ఉండాలన్నారు."జాతీయ స్థాయి కన్నా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలన్నారు. ప్రత్యేకమైన, విశిష్టమైనవి కాకుండాఓపెన్ సోర్స్ ఆధారంగా ఉండాలని ప్రధాని స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలు మనిషి జీవితం, భద్రత, ప్రజా నమ్మకం వంటి మౌలిక అంశాలపై ప్రభావం చూపుతాయి. అందువల్ల అవి జవాబుదారీతనం కలిగి ఉండాలి. ముఖ్యంగా, ఏఐ మానవ సామర్థ్యాలను పెంచే సాధనంగా ఉండాలి కానీ తుది నిర్ణయాధికారం ఎల్లప్పుడూ మనుషుల చేతుల్లోనే ఉండాలి అని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ●

*ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి*

**ముగిసిన 56 వ**
**భారత అంతర్జాతీయ**
**చలనచిత్రోత్సవాలు**

# ఎల్లప్పుడూ సినిమా మాయాజాలం వెలుగులు



***గోవాలో జరిగిన 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నూతనత్వం, సమగ్రతను ప్రతిబింబించే పలు కొత్త కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ఈ వేడుక, ఎదుగుతున్న కళాకారులను ప్రోత్సహించడం, వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. యువత తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించేందుకు, ఆలోచనలు పంచుకునేందుకు, అంతర్జాతీయ గుర్తింపును పొందేందుకు ఈ వేడుక అవకాశాన్ని కల్పించింది.నవంబర్ 28 వ తేదీన గోవాలోని డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ముగిసిన 56వ ఇఫ్ఫీ వేడుక సినీ కాంతులు యుగాలు గడిచినా ప్రకాశిస్తూనే ఉంటాయి.***

భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 2025 నవంబర్ 20 నుండి 28 వరకు గోవాలో అట్టహాసంగా నిర్వహించారు. సినీ చిత్రాల నిర్మాణం, ప్రేక్షకుల పరంగా భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన ప్రభావాన్ని సృష్టిస్తోంది. ప్రస్తుతం 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఈ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఇఫ్ఫీ తొమ్మిది రోజుల వేడుకలో శక్తివంతమైన కథనాలు, ఉత్తేజభరితమైన నటనలతో వెండితెరలు, వేదికలు, కళా వైభవంతో మిరుమిట్లు గొలిపాయి. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ, ప్రపంచ కళాస్ఫూర్తిని ప్రతిబింబించాయి. అభినవ కళాకారులు రెడ్ కార్పెట్‌పై నడుస్తుండగా, అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులకు కనులవిందు చేశాయి. ప్రముఖులు, ఎదుగుతున్న సినీ ప్రతిభలకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఇఫ్ఫీ 2025 ముగింపు వేడుకను ఉద్దేశించి కేంద్ర సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఇఫ్ఫీలో వివిధ రాష్ట్రాల నుండి, గోవాకు చెందిన నిర్మాణ సంస్థల నుండి ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు ఉన్నాయని, ఇది భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వేడుకల్లో గురుదత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, భూపేన్ హజారికా, పి. భానుమతి, సలీల్ చౌదరి, కె. వైకుంఠ్ వంటి దిగ్గజ చలనచిత్ర ప్రముఖుల జన్మ శతాబ్దిని ఘనంగా జరుపుకుంది.



## అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న రజనీకాంత్ సినీ ప్రయాణం: సువర్ణ ప్రస్థానం

భారతీయ సినీ పరిశ్రమలో యాభై ఏళ్లు పూర్తి చేసిన లెజెండరీ నటుడు రజనీకాంత్‌కు ఇఫ్ఫీ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ విజయం దేశ చిత్రసంస్కృతిపై ఆయన చెరగని ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. అర్ధ శతాబ్దం పాటు భారత ప్రేక్షకులను మైమరింపజేసిన ఈ మహానటుడు కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నటుడు రజనీకాంత్ మాట్లాడుతూ, "గతాన్ని వెనుకకు తిరిగి చూసుకుంటే, నాకు సినిమా, నటనపై ఉన్న ప్రేమ వల్ల కాలం ఎలా గడిచిపోయిందో తెలియలేదన్నారు. నన్ను రజనీకాంత్‌గా, నటుడిగా నూరు జన్మలు లభించినా ఇష్టమేనని తెలిపారు. మీ అందరి ప్రేమ, ఆదరణకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం మొత్తం సినిమారంగానిదే.. నిర్మాతలు, దర్శకులు, టెక్నీషియన్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, ప్రతి ఒక్కరికీ చెందుతుంది" అని రజనీకాంత్ అన్నారు.

### ''గోంధల్' ' చిత్రానికి సిల్వర్ పీకాక్ పురస్కారం

- మరాఠీ చిత్రం 'గోంధల్ కు దర్శకత్వం వహించిన సంతోష్ దవఖర్‌కు సిల్వర్ పీకాక్ పురస్కారం లభించింది.
- ఉబేమార్ రియోస్‌కు ఉత్తమ పురుష నటుడిగా, జరా సోఫియా ఓస్తాన్‌కు ఉత్తమ మహిళా నటిగా సిల్వర్ పీకాక్ అవార్డులు ప్రకటించారు.
- ఇరాన్ దర్శకుడు హెసామ్ ఫరహ్మాండ్, ఎస్టోనియా దర్శకుడు టోనిస్ పిల్ ఇద్దరినీ దర్శకుడి తొలి ఫీచర్ చిత్ర విభాగంలో సంయుక్త విజేతలుగా ప్రకటించారు.
- ఆష్లే మేయ్‌ఫెయిర్ దర్శకత్వం వహించిన స్కిన్ ఆఫ్ యూత్ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ప్రతిష్ఠాత్మక ' గోల్డెన్ పీకాక్ 'పురస్కారాన్ని అందుకుంది.
- 'మై ఫాదర్స్ షాడో' దర్శకుడు అకినోలా డేవిస్ జూనియర్‌కు స్పెషల్ జ్యూరీ అవార్డు లభించింది.
- హిందీ చిత్రం 'కేసరి చాప్టర్ 2'కి దర్శకుడైన కరణ్ సింగ్ త్యాగీ ఉత్తమ భారతీయ తొలి ఫీచర్ ఫిల్మ్ దర్శకునిగా అవార్డు అందుకున్నారు.
- 'బ్యాండిష్ బ్యాండిట్స్ సీజన్ 2' ఉత్తమ వెబ్ సిరీస్ (ఓటీటీ) అవార్డును గెలుచుకుంది.
- నార్వేజియన్ చిత్రం ' సేఫ్ హౌస్ ' ప్రతిష్ఠాత్మక ఐసీఎఫ్‌టీ-యునెస్కో గాంధీ మెడల్‌ను అందుకుంది.

### 56వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం లో




**81** దేశాల నుంచి 240 కి పైగా సినిమాలు ప్రదర్శించారు.

అంతర్జాతీయ విభాగంలో **160** చిత్రాలు, అందులో 13 వరల్డ్ ప్రీమియర్స్ ఉన్నాయి.

IFFI 2025లో **80** కుపైగా అవార్డులు గెలుచుకున్న సినిమాలు, 21 అధికారిక ఆస్కార్ నామినేట్ చిత్రాలు ప్రదర్శించబడ్డాయి.

- 'సినిమా ఆఫ్ ది వరల్డ్' విభాగంలో 55కి పైగా చిత్రాలు, అలాగే ప్రపంచంలోని వివిధ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శించబడిన 133 అంతర్జాతీయ చిత్రాల ప్రత్యేక ఎంపిక చూపించబడింది.

వేవ్స్ ఫిల్మ్ బజార్ ప్రస్తుత కాలంలో ఉద్భవిస్తున్న ఫిలింమేకర్లకు 1,050 కోట్లకు పైగా ఆదాయాన్ని అందించగా, 125 మంది యువ ప్రతిభావంతులు సీఎంఓటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది కొత్త సృజనశీలులను పెంపొందించడంలో ఇఫ్ఫీ అంకితభావాన్ని స్పష్టంగా చూపుతుంది. ఇఫ్ఫీ చరిత్రలో ఇదే మొదటిసారి మహిళలు దర్శకత్వం వహించిన 50 సినిమాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, వేవ్స్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, "ఇది ఆరెంజ్ ఎకానమీ ఉద్భవించడానికి సమయము" అని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇఫ్ఫీ 2025 అదే దిశగా ధైర్యవంతమైన అడుగు వేసిందని, సృజనకారులకు అవకాశాలను సృష్టిస్తూ భారత ప్రతిభను ప్రపంచ వేదికపై గర్వంగా ప్రదర్శించిందని ఆయన అన్నారు. అలాగే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ (ఐఐసీటీ) సృజనకారులు తమ నైపుణ్యాలను, కళను మెరుగుపరచుకోవడంలోనే కాకుండా ఏ సృజనాత్మక ఉత్పత్తిలోనైనా అంతర్భాగమైన సాంకేతికతను నేర్చుకోవడంలో కూడా సహాయపడుతుందని ఆయన తెలిపారు.




# భారత నవతరం జెన్Z...

## నైపుణ్యాలతో భవిష్యత్తుకు బాటలు

***ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ వ్యవస్థలో అగ్రగామిగా ఉన్న భారతదేశం, ఇప్పుడు అంతరిక్ష రంగంలో వ్యూహాత్మక సూపర్ పవర్‌గా గుర్తింపు పొందింది. ఇందులో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెరుగుతోంది. ప్రైవేట్ రంగానికి ఇందులోకి అనుమతించడం ద్వారా యువతకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. ఇదే సమయంలో, జనరేషన్ జెడ్ (జెన్ జీ) ప్రతి రంగంలోనూ వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 27న హైదరాబాద్‌లో స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించారు. భారతదేశ అంతరిక్ష ప్రయాణాన్ని ప్రతిబింబించే మొట్టమొదటి ప్రైవేట్‌గా అభివృద్ధి చేసిన ఇండియన్ ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్ 1ని ఆవిష్కరించారు.***

గత 6-7 ఏళ్లలోనే భారతదేశం తన అంతరిక్ష రంగాన్ని ఓపెన్, సహకారాత్మక, వినూత్నత ఆధారిత పరిసరంగా మార్పు చేసింది. ప్రపంచంలో చాలా కొద్ది దేశాలకే ఉన్న అంతరిక్ష సామర్థ్యాలు భారతదేశం వద్ద ఉన్నాయి. దేశ యువత తమ వినూత్నత, సాహసం, వ్యాపార దృక్పథంతో ప్రతి సమస్యకు పరిష్కారాలను కనుగొంటున్నారు. ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని తెరవగానే దేశ యువత, ముఖ్యంగా జెన్-జడ్, ముందుకు వచ్చారు. ఈరోజు దేశంలో 300కిపైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశను అందిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ వ్యవస్థలో భారతదేశం ఎలా నాయకత్వ స్థానాన్ని పొందబోతోందో నేటి కార్యక్రమం ప్రతిబింబిస్తోందన్నారు. భారత అంతరిక్ష యాత్ర తక్కువ వనరులతో ప్రారంభమైంది. సైకిళ్లపై రాకెట్ భాగాలను మోసుకెళ్లడం నుండి ప్రపంచంలో అత్యంత విశ్వసనీయమైన లాంచింగ్ వాహనాన్ని అభివృద్ధి చేయడం వరకూ, కలలను వనరులు కాదు, సంకల్పమే నిర్ణయిస్తుందని భారత్ నిరూపించింది. అంతరిక్ష రంగం విస్తరణ అనివార్యం, ఎందుకంటే ఇది కమ్యూనికేషన్, వ్యవసాయం, సముద్ర పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ సూచనలు, జాతీయ భద్రత వంటి కీలక రంగాలకు బలమైన సాధనంగా మారింది. అందుకే భారత అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. ప్రభుత్వం కొత్త అంతరిక్ష విధానాన్ని రూపొందించి, ప్రైవేట్ ఆవిష్కరణలకు అవకాశాలు కల్పించింది. అంకుర సంస్థలకు ఇస్రో సదుపాయాలు, సాంకేతికత అందించేందుకు ఇన్-స్పేస్‌ను ఏర్పాటు చేశారు. ●

> **ఇస్రో దశాబ్దాలుగా భారత అంతరిక్ష యాత్రకు కొత్త వేగాన్ని అందించింది. విశ్వసనీయత, సామర్థ్యం, విలువ... ప్రతి రంగంలోనూ భారత్ తన ప్రత్యేకతను చాటుకుంది.**
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

### ప్రధాన అంశాలు

- స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దాదాపు రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. బహుళ ప్రయోగ వాహనాల రూపకల్పన, అభివృద్ధి, ఏకీకరణ, పరీక్షల కోసం ఇది నెలకు ఒక ఆర్బిటాల్ రాకెట్‌ను నిర్మించగలదు.
- స్కైరూట్ భారతీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ. దీన్ని ఐఐటీ పూర్వ విద్యార్థులు, మాజీ ఇస్రో శాస్త్రవేత్తలు అయిన పవన్ చంద్నా భరత్ ఢాక స్థాపించారు.
- భారతదేశం అణు రంగాన్ని కూడా ప్రైవేట్ రంగానికి తెరవాలనే దిశగా ఆలోచిస్తోంది.




ప్రధానమంత్రి కార్యక్రమాన్ని పూర్తిగా చూడటానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

# క్రీడారంగంలో భారత్‌కు పురస్కారాలు

*మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025 అయినా లేదా అంధ మహిళల టీ20 ప్రపంచ కప్ అయినా... భారత మహిళా క్రీడాకారిణులు దేశానికి గొప్ప పేరు తీసుకువస్తున్నారు. ప్రతి భారతీయుడి గర్వాన్ని మరింత పెంచారు. వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్‌లో కూడా భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ విశేష విజయాలపై తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారత మహిళల క్రికెట్ జట్టుతో కూడా ఆయన సంభాషించారు.*



**2025 వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో భారత బృందం సాధిం2025**

**9** బంగారు పతకాలు | **6** రజత పతకాలు | **5** కాంస్య పతకాలు

**మొత్తం 20 పతకాలు పొందారు.**

నిబద్ధత, నైపుణ్యం, కష్టపడి భారత క్రీడాకారులు క్రీడా రంగంలో దేశాన్ని గర్వపడేలా చేశారు. ఇది భారత ప్రతిభకు, క్రీడాస్ఫూర్తికి నిదర్శనం. అంతేకాదు, వారి విజయాలు కొత్తగా ఎదుగుతున్న క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తున్నాయి.

కబడ్డీ వరల్డ్ కప్ 2025ను గెలుచుకున్న భారత మహిళా కబడ్డీ జట్టుకు అభినందనలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, "దేశానికి కీర్తి తీసుకువచ్చిన భారత మహిళా కబడ్డీ జట్టుకు హృదయపూర్వక అభినందనలు. క్రీడాకారులు అద్భుతమైన ఉత్సాహం, నైపుణ్యం, అంకితభావాన్ని ప్రదర్శించారు." వారి విజయం అనేక మంది యువతను కబడ్డీ ఆడేందుకు, గొప్పనైన కలలు కనటానికి, ఉన్నత లక్ష్యాలు సాధించటానికి ప్రేరేపిస్తుంది.

ఇది మాత్రమే కాదు, వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్ 2025లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన భారత క్రీడాకారులకు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. బాక్సర్ల దృఢనిశ్చయం, సంకల్పబలం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

## 2030 కామన్ వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం

2030లో నిర్వహించనున్న కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులు అధికారికంగా భారత దేశానికి లభించాయి. ఆతిథ్య నగరంగా అహ్మదాబాద్‌ను ప్రకటించారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ క్రీడలను భారత్ 20 సంవత్సరాల తర్వాత ఆతిథ్యమిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, "2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులు భారత్‌కు లభించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది! భారత ప్రజలకు, క్రీడా రంగంలోని అందరికీ హృదయపూర్వక శుభాభినందనలు. సమష్టి నిబద్ధత, క్రీడాస్ఫూర్తి భారత దేశాన్ని అంతర్జాతీయ క్రీడా మ్యాప్‌పై బలంగా నిలబెట్టాయి. 'వసుధైవ కుటుంబకం' భావనతో, ఈ చారిత్రాత్మక క్రీడలను అపార ఉత్సాహంతో ఆతిథ్యమివ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం." అన్నారు.



"మొదటి అంధ మహిళల టీ-20 ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళల క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు! జట్టు సిరీస్ అంతటా అజేయంగా నిలవడం ప్రశంసనీయమైన విషయం. ఇది నిజంగా చారిత్రాత్మక క్రీడా విజయం. కఠోర శ్రమ, జట్టు కృషి, దృఢ సంకల్ప బలం, ప్రతి అంశానికీ ఇది గొప్ప ఉదాహరణ. ప్రతి క్రీడాకారిణీ ఒక విజయదారిణి! జట్టు భవిష్యత్ ప్రయాణానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ విజయము రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.

\- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి





నటుడు ధర్మేంద్ర కన్నుమూత

# భారత సినిమాలో ఒక శకానికి తెర

**జననం: 8 డిసెంబర్ 1935 | మరణం: 24 నవంబర్ 2025**

**తొలి చిత్రం: "దిల్ భీ తేరా హమ్ భీ తేరే" (1960) గౌరవ: పద్మ భూషణ్**

*సినీ పరిశ్రమలో "హీ–మ్యాన్"గా పేరుపొందిన నటుడు ధర్మేంద్ర ఇక లేరు. నవంబర్ 24న ఆయన అనంత లోకాలను చేరారు. భారతదేశం ఆయనలోని మనోభావం, సరళత, శక్తివంతమైన నటనను ఎప్పటికీ మర్చిపోదు. ఈ మహానటుడికి దేశం తమ వినమ్ర నివాళులు అర్పిస్తోంది.*

అసాధారణమైన నటనతో ఆరు దశాబ్దాల పాటు కోట్లాది మంది భారతీయుల హృదయాలను స్పృశించిన ధర్మేంద్ర ఇక లేరనే వార్త భారతీయ సినిరంగానికి తేరుకోలేని నష్టం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, సినీ ప్రపంచంలో చెరగని ముద్ర వేశారు. తాను పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన అరుదైన నటులలో ఆయన ఒకరు. అన్ని వయసుల వారిలోనూ లక్షలాది మంది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. భారతీయ సినిమాకు అగ్రశ్రేణి ప్రతిభగా నిలిచిన ఆయన, రాబోయే తరాల కళాకారులకు స్ఫూర్తిగా నిలిచే వారసత్వాన్ని ఇచ్చి వెళ్లారు. ఆయన తన నటనా రూపంలో ఎల్లప్పుడూ మనతోనే ఉంటారు. ●

### ...ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధర్మేంద్రను ఫోన్‌లో సంభాషించినప్పుడు

ఒకసారి నటుడు ధర్మేంద్ర అనారోగ్యానికి గురైనప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఫోన్ చేశారు. ఆ కాల్ తర్వాత ధర్మేంద్ర ఒక వీడియోలో ఇలా అన్నారు: "ఎందుకో తెలియదు కానీ, మీపై నాకు ఎంతో ప్రేమ ఉంది. కొద్ది రోజుల క్రితం నేను కొంచెం అస్వస్థతకు గురయ్యాను, అప్పుడు మీరు నాకు ఫోన్ చేసి, 'ధర్మేంద్ర, నువ్వు బలమైనవాడివి. అలాగే బలంగా ఉండు' అని చెప్పారు. ఆయన మాటలు నాకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చాయి. నాకు ఉల్లాసంగా అనిపించింది, చాలా సంతోషంగా ఉంది. మన దేశ ప్రధాన మంత్రి నాకు శుభాకాంక్షలు పంపించి, నా ఆరోగ్యం గురించి అడిగారు.
మీరు భారతదేశాన్ని 'తల్లి' అని పిలవడమే కాకుండా, దేశాన్ని మీ తల్లిగా భావించారు. మీరు మీ భారత మాతను ప్రేమించారు. మన దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలి."



"ధర్మేంద్ర గారు ఇక లేరన్న వార్త భారతీయ సినిమాకు ఒక యుగం ముగింపును సూచిస్తోంది. ఆయన చిరస్మరణీయ చిత్ర వ్యక్తిత్వం. ప్రతి పాత్రకూ ఆకర్షణీయమైన గుర్తింపును తీసుకువచ్చిన అసాధారణ నటుడు. వైవిధ్యభరితమైన పాత్రల్లో ఆయన చూపిన నటన కోట్లాది మందిని మంత్రముగ్ధుల్ని చేసింది. ధర్మేంద్ర గారు సరళత, వినయం, ఆప్యాయతకు సరి సమాన ప్రసంశలు అందుకున్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, అనేకమంది అభిమానులతో నా ఆలోచనలు ఉన్నాయి. ఓం శాంతి."

**నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**



**Narendra Modi**
@narendramodi

श्रमेव जयते!

आज मेरे श्रमिक भाई-बहनों के लिए एक ऐतिहासिक दिन है। हमारी सरकार ने चार लेबर कोड लागू कर दिए हैं। आजादी के बाद यह श्रमिकों के हित में किया गया सबसे बड़ा रिफॉर्म है। यह देश के कामगारों को बहुत सशक्त बनाने वाला है। इससे जहां नियमों का पालन करना बहुत आसान होगा, वहीं 'ईज ऑफ डूइंग बिजनेस' को बढ़ावा मिलेगा।

#श्रमेव_जयते #ShramevJayate



**रक्षा मंत्री कार्यालय/ RMO India**
@DefenceMinIndia

वर्ष 2047 तक, जब हमारा Viksit Bharat का लक्ष्य साकार होगा, तब तक भारत में कई महिलाएं Cabinet Secretaries भी बन चुकी होंगी। यह सारी चीज़ें बताती हैं कि हमारी नारी शक्ति भी इस देश की विकास यात्रा में अपना contribution देने के लिए तैयार हैं और मौका मिलने पर कोई ऐसा पद नहीं, जिसे वो हासिल न कर सकें: रक्षा मंत्री श्री @rajnathsingh



**Amit Shah**
@AmitShah

आज 'संविधान दिवस' पर बाबासाहेब डॉ. भीमराव अंबेडकर जी, डॉ. राजेंद्र प्रसाद जी सहित संविधान सभा के सभी महान सदस्यों को नमन और देशवासियों को इस दिवस की हार्दिक शुभकामनाएँ।

दुनिया के सबसे बड़े लोकतंत्र भारत का संविधान हर देशवासी को समान अवसर, सम्मानपूर्ण जीवन, राष्ट्रीय कर्त्तव्य और अधिकार प्रदान कर मजबूत राष्ट्र निर्माण का मार्ग प्रशस्त करता है।

प्रधानमंत्री श्री @narendramodi जी ने 'संविधान दिवस' की शुरुआत कर लोकतांत्रिक मूल्यों के प्रति देशवासियों को अधिक सजग बनाने का कार्य किया है।



**Nitin Gadkari**
@nitin_gadkari

🇮🇳 भारतीय संविधान हमारे लोकतंत्र की आत्मा है। संविधान दिवस के अवसर पर देश को प्रगतिशील संविधान देने वाले बाबासाहेब आंबेडकर जी और सभी देशभक्तों को नमन।🙏 सभी को भारतीय संविधान दिवस तथा 🇮🇳 राष्ट्रीय कानून दिवस की हार्दिक शुभकामनाएं।💐🇮🇳

#संविधान_दिवस
#ConstitutionDay



**Shivraj Singh Chouhan**
@ChouhanShivraj

कुछ दिनों पहले मैं Natural Farming के एक विशाल सम्मेलन में हिस्सा लेने कोयंबटूर गया था। दक्षिण भारत में Natural Farming को लेकर हो रहे प्रयासों को देखकर मैं बहुत प्रभावित हुआ।

कितने ही युवा Highly Qualified Professional अब Natural Farming Field को अपना रहे हैं।



**Piyush Goyal**
@PiyushGoyal

संविधान दिवस के अवसर पर प्रधानमंत्री @NarendraModi जी द्वारा देशवासियों के नाम लिखा गया पत्र अत्यंत प्रेरणादायी है।

इस पत्र में हमारे संविधान की महानता, जीवन में मौलिक कर्तव्यों का महत्व और पहली बार मतदाता बनने को एक उत्सव की तरह मनाने का संदेश, बहुत सरल भाषा में समझाया गया है।

यह पत्र न केवल प्रेरणा देता है, बल्कि हमें अपने दायित्वों और लोकतांत्रिक मूल्यों को और गहराई से समझने की दिशा भी दिखाता है।

## DGP-IGP meet a great forum to share best practices, says Modi

HT Correspondent
letters@hindustantimes.com




PM Narendra Modi and Union home minister Amit Shah at the conference in Raipur on Saturday. NARENDRAMODI-X

NEW DELHI: Prime Minister Narendra Modi on Saturday chaired the annual conference of DGPs and IGPs; and witnessed extensive deliberations on different aspects of India's security system, a statement issued by the government said.

Modi described the conference of police chiefs as "a great forum to share best practices and innovations in this field".

The 60th edition of the closed-door, off-camera huddle of directors general of police (DGPs) and inspectors general of police (IGPs) from across the country at the Indian Institute of Management (IIM) in Chhattisgarh's Raipur was ...

... system. This is a great forum to share best practices and innovations in this field."

According to people aware of the matter, key points discussed at ...

... conference, held under the overarching theme of "Viksit Bharat: Security Dimensions", aims to review the progress made in addressing key policing challenges ...

## PM Modi unveils country's 1st pvt orbital rocket at Hyd event

Snehal Fernandes
letters@hindustantimes.com



MUMBAI: Prime Minister Narendra Modi on Thursday unveiled space startup Skyroot Aerospace's first orbital rocket and inaugurated the company's new facility in Hyderabad at an event ...

"This is why the world has high expectations from India."

Former Indian Space Research Organisation rocket scientist Pawan Kumar Chandana and Naga Bharath Daka, a flight computer engineer at Vikram Sarabhai Space Centre, founded Skyroot Aerospace ...

... space startups now operate in India. Modi said he has met regularly with space startups over the past five to six years, finding small teams with limited resources but soaring ambitions. "It's this spirit that has given birth to the private space revolution in India," he said.

"Today, these Gen-Z engi- ...

... Today, India's space sector is becoming an attractive destination for global investors."

Modi also highlighted that the global space economy is poised to grow exponentially in the future. "Today, the global demand for small satellites is constantly growing. Launch frequencies are also increasing. ...

... partnerships with India. "Only a few countries in the world have the capability that India has in the space sector. We have expert engineers, a high-quality manufacturing ecosystem, world-class launch sites, and a mindset that encourages innovation. India's space capability is both cost-effective and reliable," he said.

... privately developed rocket stage, Chandana said. The launch will place India among the top three nations to put a private satellite into orbit, he added.

"The facility will allow us to integrate one Vikram rocket every month. We support the national goal of 50 launches by 2030," Daka said.

## Constitution allowed someone like me to head govts: PM Modi

Smriti Kak Ramachandran
letters@hindustantimes.com



NEW DELHI: Prime Minister Narendra Modi on Wednesday hailed the Constitution as a "sacred document" that guided the country's progress and said every action should strengthen the document and further national goals and interests. He also said it was the Constitution that had given several others, like him, the "power to dream and the strength to work towards it."

In a letter to the nation on the occasion of Samvidhan Diwas or Constitution Day, the PM said, "It is the power of our Constitution that enabled a person like me, coming from a humble and economically disadvantaged family, to serve as the Head of the Government continuously for over 24 years."

"I still remember the moments in 2014, when I came to Parliament for the first time and bowed, touching the steps of the greatest temple of democracy," he said.

He added: "It is our responsibility to fulfil the dreams envisioned by the framers of our Constitution. When we work with this sense of duty, our nation's social and economic progress will multiply manifold..." →P8

128TH 'MANN KI BAAT'

## Modi Urges People to Explore Winter Tourism Spots

**Our Political Bureau**

New Delhi: Prime Minister Narendra Modi on Friday underscored the great potential of winter tourism in the country and the growing interest among people in places located at high altitudes and almost inaccessible locations as he urged citizens to explore such hill stations.

In his 128th "Mann ki Baat" address, he said, "Winter has arrived and so has the season for winter tourism. Many countries have made winter tourism a major pillar of their economy and have the world's most successful winter festivals and winter sports models. These countries have made experiences like skiing, snowboarding, snow trekking, ice climbing and family snow parks part of their identity. They have also transformed their winter festivals into global attractions," Modi said, adding that India too has a huge potential and should tap it.

The PM underlined that India has not just mountains and hilly regions but also unique local cultures that are a big attraction.

Apart from these events in hilly states, there is also navy-related tourism in the country which offers a great learning experience, Modi said.

The Himalayas continue to attract tourists and adventure sports enthusi-

350TH MARTYRDOM ANNIVERSARY OF GURU TEGH BAHADUR

## Op Sindoor showed new India does not bow before terror: PM

Express News Service
*Chandigarh, November 25*



Prime Minister Narendra Modi and Haryana Chief Minister Nayab Saini in Kurukshetra on Tuesday. ANI

INDIA FOLLOWS the principle laid down by Guru Tegh Bahadur that one should neither fear nor frighten anybody, Prime Minister Narendra Modi Tuesday said, adding that Operation Sindoor is the biggest example that showed the world that while we desire peace, we never compromise on our security or bow before terrorism.

"Guru Tegh Bahadur taught us that '*bhaiy kahu kodet nahi, nahi bhaiy maanat aan*,' which means neither should we frighten anybody nor live in fear. This fearlessness makes society and the country strong. Today India follows this principle. We want peace but we do not compromise on our security. Operation Sindoor is the biggest example of this. The entire world saw that the new India neither fears, nor stops, nor bows before terrorism," Modi said.

He was addressing an event in Kurukshetra to commemorate the 350th martyrdom anniversary of Guru Tegh Bahadur.

Modi, who reached Kuruk- ...

... ebrations, in Kurukshetra he has received the "blessings of the Sikh Sangat".

In Kurukshetra, Lord Krishna gave the message that protecting truth and justice is the greatest dharma, Modi said, adding that Guru Tegh Bahadur too considered the protection of truth, justice and faith his dharma. "The Mughals were forcibly converting Kashmiri ...

... dedicated their lives at the feet of the guru. By following this path shown by the guru, if society, family and youths together fight a decisive battle against drugs, then this menace can be wiped out," he added.

The Prime Minister also released a special coin and a commemorative stamp marking the 350th martyrdom anniversary of the ninth Sikh guru.

## Nation must break free from British-era legacy of 'slave mentality': PM

ARCHIS MOHAN
New Delhi, 25 November



Prime Minister Narendra Modi during the *Dhwajarohan* ceremony at the Ram Temple in Ayodhya, Uttar Pradesh, on Tuesday

Prime Minister Narendra Modi on Tuesday hoisted the saffron Dharma *Dhwaj* atop the Ram temple, which marked the formal completion of the edifice, and urged people to reverse in the next 10 years the seeds that British historian Thomas Babington Macaulay sowed 190 years ago of separating Indians from their roots.

Addressing the gathering in Ayodhya, the PM alluded to 'Macaulay's Minute', and said that 2035 will mark its 200 years. "We gained Independence but not freedom from inferiority," the PM said, adding that the country must break free from the British-era legacy of "slave mentality".

Modi, who had conducted the consecration of the idol at the Ram temple on January 22, 2024, months before the 2024 Lok Sabha polls, said the "wounds and pain" of centuries are healing as a 500-year-old resolve is finally being fulfilled with the formal completion of the Ram temple. According to an official statement, the saffron flag measuring 22 feet x 11 feet is made of parachute-grade cloth with a thick nylon hoisting rope, and is mounted atop a 161-foot spire.

To underscore the unity of Hindus across castes, the PM highlighted that seven temples have been built here, including the temple of Mata Shabari, ...

## Centuries-old wounds healing, pain finding closure: Modi at Ram temple

### Hoists Flag To Mark Completion Of Shrine Work

Arvind Chauhan, Neha Lalchandani & Shalabh | TNN



PM Modi during the flag-hoisting ceremony at Ram temple in Ayodhya

"Ram is not a person but a value, a discipline and a direction. India must break free from the mentality of slavery and take pride in its civilisational identity... Macaulay sowed the seeds of separating India from its roots 190 years ago. We gained independence but not freedom from inferiority... Next 10 years should be dedicated to reversing this mindset — PM Modi

Ayodhya: Hoisting a 'dharm dhwaj' (religious flag) atop the Ram temple to declare the completion of the shrine construction, PM Modi said on Tuesday that "centuries-old ...

### Following brotherhood principle of Guru: PM

PM Modi paid glowing tribute to Guru Tegh Bahadur on his 350th martyrdom anniversary in Kurukshetra on Tuesday, saying the ninth Sikh Guru considered the protection of truth, justice and faith his dharma and sacrificed his life to defend it. "India has followed Guruji's principle of offering brotherhood to the world but not compromising with its ...

**సుపరిపాలన దినోత్సవం**

## సుపరిపాలన ఆలోచన ప్రచారం

# సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్

*సుపరిపాలన అంటే ప్రజా సంక్షేమం, సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపరిచే సంస్కృతిని ప్రోత్సహించడం. సులభతర జీవనం కోసం చేసే వ్యవస్థలు, వనరులను నిర్మించడం ఇందులో ఉంటుంది. పాలన అధికార కేంద్రంగా లేదా అధికార సంస్థ కేంద్రంగా ఉండకూడదు. కానీ విశ్వసనీయ సేవలపై ఆధారపడాలి. స్పష్టమైన ఉద్దేశ్యాలు, సున్నితత్వ విధానాలను రూపొందించాలి. అర్హత ఉన్న ప్రతి వ్యక్తి ఎటువంటి వివక్షత లేకుండా వారి పూర్తి హక్కులను పొందాలి. ఈ సుపరిపాలన సూత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యొక్క ముఖ్య లక్షణంగా మారింది. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి, ప్రజలలో అవగాహన పెంచడానికి 2014లో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి (డిసెంబర్ 25)న సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. ఈ రోజు దేశ ప్రజల విశ్వాసానికి చిహ్నంగా మారింది...*





**మన ప్రభుత్వానికి సుపరాలన అంటే**

- ప్రతి ఒక్కరి మాట వినబడాలి.
- ప్రతి పౌరుడికి అవసరమైన సౌకర్యాలు అందించాలి.
- ప్రతి భారతీయుడికి అవకాశాలపై హక్కు ఉండాలి.
- ప్రతి పౌరుడు భద్రతను కలిగి ఉండాలి.
- ప్రతి వ్యవస్థ అందరికీ అందుబాటులో ఉండాలి.

**మా దృష్టిలో సుపరిపాలనకు ఒకే ఒక మంత్రం, అది సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్**

-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి


న్యూ ఇండియా **సమాచార్** పక్ష పత్రిక

**RNI No. : DELTEL/2020/78829** December **16-31, 2025**

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 13-17 advance Fortnightly (Publishing Date December 03, 2025, Pages -64)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED & PRINTED BY:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

**Printed at**
Kaveri Print Process Pvt. Ltd.
Plot No. 78-79, Ecotech-III, Toy City, Udyog Kendra, Greater Noida-201306 (U.P.)

Telugu
Vol-6 Issue-12